PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 38 | విజయవాడ, శనివారం 7 సెప్టెంబర్ 2024 | 8 + 8 పేజీలు : 5.50
Vol No | Vijayawada, Saturday 7 September 2024 | Rs

ఆ రోజు క్లౌడ్ బరస్ట్!
- ఆగస్టు 30 అర్ధరాత్రి నుంచి 31 సాయంత్రం మధ్య అసాధారణ వర్షం
- కొన్ని గంటల్లోనే 17 రోజుల వాన
- పరివాహక ప్రాంతంలో కురిసిందంతా బుడమేరులోకే
- అదంతా బెజవాడపైకి

2

వినాయక చవితి సందర్భంగా పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు
ప్రజాశక్తి శుభాకాంక్షలు
నేడు సెలవు
శనివారం మా కార్యాలయానికి సెలవు, కావున ఆదివారం పత్రిక వెలువడదు, పునర్దర్శనం సోమవారం
- చీఫ్ జనరల్ మేనేజర్

మళ్లీ పెరిగిన బుడమేరు వరద

• ఇళ్లకు చేరిన బాధితులు.. ఇంతలోనే తిరిగి సహాయక శిబిరాలకు

ప్రజాశక్తి- యంత్రాంగం
వరద వచ్చి వారం రోజులైనా విజయవాడ ప్రజలకు కష్టాలు తీరలేదు. బుడమేరు వరద తగ్గినట్టే తగ్గి శుక్రవారం మళ్లీ పెరిగింది. దీంతో, దాని పరీవాహక ప్రాంత ప్రజలతోపాటు విజయవాడలో ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గురువారం కొద్దిగా వరద తగ్గడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలోనూ, వరద సహాయక శిబిరాల్లోనూ తలదాచుకున్న వేలాది మంది బాధితులు తమ ఇళ్లకు చేరుకున్నారు. మరికొందరు ఇళ్లకు వస్తున్నారు. ఈ తరుణంలో గురువారం కంటే శుక్రవారం మరో అడుగుకుపైగా మళ్లీ వరద పెరగడంతో ఆయా ప్రాంతాలను వీడుతున్నారు. ఇళ్లకు చేరిన కొందరు వృద్ధులు, రోగులు, గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తీసుకురావడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. అజిత్‌సింగ్ నగర్ పైపుల రోడ్డు, ఉడా కాలనీ, కండ్రిక, వాంబే కాలనీ, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్, ప్రజాశక్తి నగర్, ఎల్‌బిఎస్ నగర్, సితార రోడ్డు, విద్యాధరపురం, జక్కంపూడి కాలనీ, రాయనపాడు, గొల్లపూడి తదితర ప్రాంతాల్లోకి మళ్లీ వరద నీరు చేరింది. నగర శివారు రాయనపాడులో ఇళ్లు మళ్లీ నీట మునిగాయి. అక్కడి రైల్వేస్టేషన్లో ట్రాకులపైకి వరద నీరు చేరడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. దీంతో, ఆయా ప్రాంతాల్లో ఇళ్లకు వెళ్లిన వారు తిరిగి సురక్షిత ప్రాంతాలకు పరుగులు పెట్టారు. కొందరు పునరావాస కేంద్రాలకు వెళ్లగా, మరికొందరు బంధువులు, స్నేహితుల ఇళ్లకు చేరుకున్నారు. నడవలేని వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చాల్సిందిగా విజయవాడ కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు వందలాది మంది ఫోన్లు చేశారు. విజయవాడ రామకృష్ణాపురం, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో, రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బుడమేరు, కృష్ణా వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లోని పంటలు ఇంకా ముంపులోనే ఉన్నాయి.

కొండపల్లి శాంతినగర్ - కవులూరు వద్ద బుడమేరుకు పడిన మూడో గండిని పూడుస్తున్న అధికారులు (ఇన్‌సెట్ చంద్రబాబు ఏరియల్ సర్వే)

గండ్లు పూడ్చడమే ప్రస్తుత లక్ష్యం

కేంద్ర నిధులపై సమాచారం లేదు
వరదల వల్ల 28 మంది మృతి • సిఎం చంద్రబాబు వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
బుడమేరుకు పడిన గండ్లను పూడ్చడమే ప్రస్తుత లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ బుడమేరు గండ్లు పూడ్చితేనే విజయవాడ ప్రజానీకానికి ఊరట లభిస్తుందని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గండ్లను వేగంగా పూడ్చాలని ఆదేశించినట్లు చెప్పారు. ఇప్పటికే రెండు గండ్లు పూడ్చారని, మూడో గండి పూడ్చేందుకు సైన్యాన్ని తీసుకువచ్చామని చెప్పారు. వరద ప్రాంతాల్లో సేవలందించే ఏజెన్సీలకు రేటింగ్‌లు ఇవ్వనున్నట్లు సిఎం వెల్లడించారు. వీరితో పాటు సర్వీస్ ప్రొవైడర్లకు రేటింగ్ కూడా ఉంటుందన్నారు. సంక్షోభాన్ని కూడా అవకాశంగా తీసుకుని నైపుణ్యమైన పనివారిని అందుబాటులో ఉంచడం, సరైన శిక్షణ ఇవ్వడం, ఉపాధిని సృష్టించే దాని గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం డిజిటల్ సాధికారికతను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని చెప్పారు. కేంద్రం మిగతా 7లో

ఆర్మీ సహకారం
బుడమేరు గండ్లు పూడ్చివేత పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్-కవులూరు వద్ద బుడమేరుకు పడిన మూడో గండిని అధికారులు యుద్ధప్రాతిపదికన పూడుస్తున్నారు. ఇందుకోసం ఆర్మీ సిబ్బందిని రంగంలోకి దించారు. మూడో గండి ప్రదేశానికి ఆరో మద్రాస్ రెజిమెంట్ నుంచి 120 మంది ఆర్మీ సిబ్బంది చేరుకున్నారు. తాత్కాలికంగా ఇనుప రాడ్డులతో వంతెనల్లాగా నిర్మించి దాంట్లో రాళ్లు వేసి పూడుస్తామని ఆర్మీ సిబ్బంది చెబుతున్నారు. గండిపడిన ప్రాంతానికి సామగ్రి చేరుస్తున్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గండి పూడ్చివేత పనులను పర్యవేక్షిస్తు న్నారు. ఈ గండి ద్వారానే 30 వేల నుంచి 40 వేల క్యూసెక్కుల వరద నీరు విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. పూడ్చివేత పనులను సిఎం చంద్రబాబు సమీక్షిస్తున్నారు. దీనిని పూడిస్తే విజయవాడ నగరంలోకి వరద నీరు రాకుండా అడ్డుకట్ట పడుతుంది. గురువారం రాత్రికే ఇరిగేషన్ అధికారులు రెండు గండ్లను పూడ్చారు.

ఏలూరు-కైకలూరు రహదారిపై చిన ఎడ్లగాడి, పెద్ద ఎడ్లగాడి మధ్య ప్రవహిస్తున్న వరద నీరు

కొల్లేరు ఉగ్రరూపం
- జలదిగ్బంధంలో లంక గ్రామాలు

5

అవినీతి సంస్థతో సెబీ చీఫ్ చెట్టపట్టాల్..!
- వకార్డ్ సంస్థతో మాధబి అద్దె ఒప్పందం
- కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు

6

స్థిత ప్రజ్ఞుడు ఆర్ఎస్

- సంతాప సభలో తమ్మినేని వీరభద్రం
- అశ్రునయనాల నడుమ అంతిమయాత్ర
- తరలొచ్చిన ఉభయగోదావరి జిల్లాల ప్రజానీకం, రాష్ట్ర నేతలు
- ఆర్ఎస్ స్ఫూర్తితో ఉద్యమాల విస్తరణ : పి.మధు

ఆర్ఎస్ భౌతికకాయం వద్ద ఆర్ఎస్ ఆయన కుమార్తెలు, సిపిఎం అగ్రనేతలు తమ్మినేని వీరభద్రం, పి.మధు తదితరులు

ప్రజాశక్తి- భీమవరం
మరణం అందరికీ వస్తుందని, ఉద్యమాలే ఊపిరిగా జీవిస్తూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టాల్లో, సుఖాల్లో సైతం ఒకే విధంగా జీవించడం సామాన్య విషయం కాదని, అన్నింటినీ ఒకేలా స్వీకరించిన సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) స్థితప్రజ్ఞుడని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం కన్నుమూసిన ఆర్ఎస్ అంత్యక్రియలు అశ్రునయనాల నడుమ ఆయన స్వగ్రామం యలమంచిలి మండలం చించినాడలో ప్రభుత్వ లాంఛనాలతో శుక్రవారం జరిగాయి. ఉభయగోదావరి జిల్లాల ప్రజలు, సిపిఎం రాష్ట్ర నేతలు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తరలొచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.
ఆర్ఎస్ భౌతికకాయాన్ని తమ్మినేని వీరభద్రం, ఆంధ్రప్రదేశ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, మంతెన సీతారాం, వి.ఉమామహేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, బి.తులసీదాస్ తదితరులు శుక్రవారం సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించిన నివాళులర్పించిన వారిలో మిగతా 2లో

వరద బాధితులకు
ఉదారంగా ఆర్థిక తోడ్పాటు

- బ్యాంకులకు సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
రాష్ట్రంలో వరదముంపులో నష్టపోయిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల కన్సంప్షన్ రుణాలు ఇవ్వాలని బ్యాంకులకు సిపిఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఎస్ఎల్‌బిసి ఛైర్మన్‌కు శుక్రవారం లేఖ రాశారు. బుడమేరు వరద తాడికికి అనూహ్య రీతిలో విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయని, ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఎక్కువమంది రోజువారీ కష్టంమీద, అసంఘటితరంగంలోనూ, ఆటోలు నడుపుకుంటూ, చేతివృత్తుల మీద ఆధార పడి జీవనం సాగిస్తున్నవారే ఉన్నారని తెలిపారు. జీవితకాలం కష్టపడి సమకూర్చుకున్న ఇంటి సామాన్లు, వస్తువులు, నిత్యావసర సరుకులు సర్వం కోల్పోయి అత్యంత దయనీయస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వరద వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల కన్సంప్షన్ రుణాలు ఇవ్వాలని కోరారు. డ్వాక్రా తదితర రుణాల నెలవారీ వాయిదాల చెల్లింపులకు కనీసంగా ఏడాదిపాటు మినహాయింపు ఇచ్చి తదనుగుణంగా రుణాలు రీషెడ్యూలు చేయాలని కోరారు. పంటనష్టం జరిగిన రైతుల రుణాలు రీషెడ్యూలు చేయడంతోపాటు కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అన్ని బ్యాంకులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు కరెంటు బిల్లు మాఫీ చేయండి : ప్రభుత్వానికి విజ్ఞప్తి

అదే విధంగా వరద బాధిత ప్రాంతాల్లో ఆగస్టు నెల కరెంటు బిల్లును మాఫీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు విడుదల చేసిన ప్రకటనలో ఆగస్టు నెల విద్యుత్ బిల్లు చెల్లింపులను వాయిదా వేస్తున్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటన సమంజసంగా లేదని పేర్కొన్నారు. వరదల కారణంగా వేలాది కుటుంబాలు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితుల్లో వాయిదా కాకుండా కరెంటు బిల్లును మాఫీ చేయాలని కోరారు. వరద నష్టాల నుండి తేరుకోక ముందే వివిధ ప్రాంతాల్లో కరెంటు బిల్లులు అందచేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, తీవ్ర నష్టానికి గురైన కుటుంబాలు ఈ బిల్లులను చూసి ఆందోళన చెందుతున్నాయని ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో బిల్లులను మాఫీ చేసి, దానికి అనుగుణంగా విద్యుత్ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌లోకి వినేష్, బజరంగ్

6

ఆ రోజు క్లౌడ్ బరస్ట్!

- ఆగస్టు 30 అర్థరాత్రి నుంచి 31 సాయంత్రం మధ్య అసాధారణ వర్షం
- కొన్ని గంటల్లోనే 17 రోజుల వాన
- 30 సెంమీ అని అంచనా
- చెరువులకు గండ్లు, ఓవర్ ఫ్లో
- పరివాహక ప్రాంతంలో కురిసిందంతా బుడమేరులోకే
- అదంతా బెజవాడపైకి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

లక్షల క్యూసెక్కుల వరదొచ్చే కృష్ణా నది కలిగించే నష్టం కంటే కేవలం కొన్ని వేల క్యూసెక్కుల వరదొచ్చే బుడమేరు విజయవాడను తరచు ఎందుకు అంతగా ముంచి ఉసురు తీస్తోంది? అనాదిగా బెజవాడ దుఃఖదాయనిగా బుడమేరు ఎందుకు స్థిరపడింది? ఎన్నడూ లేని విధంగా విజయవాడ నగర ప్రజలను కడగండ్లపాల్జేసిన ఆగస్టు 30 అర్ధరాత్రి నుంచి 31 మధ్యాహ్నం వరకు ఆ ఒక్క రోజు ఏం జరిగింది? నీటి రంగ నిపుణుల, ప్రభుత్వ అంతర్గత సమాచారం ప్రకారం... బంగాళాఖాతంలో పడ్డ వాయుగుండం శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం నుంచి ఒరిస్సాలోని గోపాలపూర్ మధ్య తీరం దాటుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఆ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని సాధారణ పద్ధతుల్లో హెచ్చరికలు జారీ చేసింది. కాగా ఆగస్టు 30 అర్ధరాత్రి (శుక్రవారం) నుంచి ఆగస్టు 31 మధ్యాహ్నం మధ్య బుడమేరు పరివాహక ప్రాంతంలో మామూలుగా ఏడాదిలో 17 రోజుల్లో కురవాల్సిన వర్షం అసాధారణంగా ఒకే రోజు పడింది. దాదాపు 30 సెంటీమీటర్ల వర్షం కురిసింది. విజయవాడకు ఉత్తరానున్న బుడమేరు పరివాహక ప్రాంతం చాలా వరకు ఎత్తయిన పర్వత మెట్ట ప్రాంతం. తూర్పుకనుమల మూడు వరసల మధ్య నున్న ప్రదేశం. స్లోపు (ఏటవాలు) ఎక్కువగా ఉంటుంది. కొండల్లో కురిసే వానంతా వాగులు, వంకలు ఏకమై చివరికి బుడమేరులో కలుస్తుంది. అదంతా ఒక్కసారిగా పల్లాన ఉన్న బెజవాడ మీద పడింది. బుడమేరులో దాదాపు 30 వరకు చిన్న వాగులు వంకలు కలుస్తాయి. ఇదే సమయంలో పరివాహక ప్రాంతంలో ఉన్న పలు చెరువులు తెగాయి. చంద్రాల, కుంటముక్కల, పొందుగల, మైలవరం చిన్న చెరువు తెగి బుడమేరులో పడ్డాయి. ఇంకా పలు చెరువులు నిండిపోయి బుడమేరులోకి ప్రవహించాయి. చుట్టుపక్కనున్న పొలాలు నిండి బుడమేరులోకి జారాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో బుడమేరు పరీవాహక ప్రాంతంలో కురిసిన ప్రతి చినుకూ బుడమేరులోనే కలిసేది. ఈ ప్రవాహం వెలగలేరు వద్ద రెగ్యులేటర్‌కు చేరింది. అప్పుడు సుమారు 40 వేల

ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్ - కవులూరు వద్ద బుడమేరుకు పడిన మూడో గండిని పూడుస్తున్న అధికారులు

క్యూసెక్కుల ప్రవాహం ఉంటుందని అధికారులు చెబుతున్నాయి. కృష్ణాకు ప్రవాహాన్ని పంపే డైవర్షన్ చానల్ సామర్థ్యం 15,000 క్యూసెక్కులే కావడం, కాల్వకు అక్కడక్కడ గండ్లు, నీటి ప్రవాహాన్ని ఆక్రమణలు నిరోధించడం వలన ఉన్న సామర్ధ్యం మేరకు కూడా కృష్ణకు నీరు వెళ్లలేదు.

రెగ్యులేటర్‌పై ఒత్తిడి

వెలగలేరు రెగ్యులేటర్ నిర్వహణ ఎప్పుడూ ఒత్తిడితో కూడుకుంటుంది. గేట్లు ఎత్తే విషయంలో గ్రామాల మధ్య తగాదాలు, రాజకీయ ప్రభావాలు ఉంటాయి. షట్టర్లు ఎత్తకపోతే తమ గ్రామాలు మునుగుతాయని ఎగువ గ్రామాల వాసులు, ఎత్తితే తమ గ్రామాలు మునుగుతాయని దిగువ గ్రామాల వాళ్లు ఆందోళన చెందుతుంటారు. ఇప్పుడు కూడా అదే పని జరిగిందని సమాచారం. హఠాత్తుగా ఆగస్టు 31 రాత్రి రెగ్యులేటర్ గేట్లు ఎత్తేశారు. మామూలుగా గేట్లు ఎత్తే సమయంలో జిల్లా కలెక్టర్‌కు, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులకు తెలిపి, అనుమతి తీసుకున్నాకనే గేట్లు ఎత్తుతారు. నిపుణుల అంచనాల ప్రకారం రెగ్యులేటర్ గేట్లు ఎత్తాక అక్కడి నుంచి నీరు విజయవాడ సింగ్‌నగర్‌కు చేరడానికి కనీసం పది గంటలు పడుతుంది. ఆ లోపు అధికార యంత్రాంగం బెజవాడ ప్రజలను అప్రమత్తం చేసే సమయం ఉంటుంది. కానీ నీరు వచ్చి పడే వరకు చర్యలు చేపట్టలేదు.

తాత్కాలిక చర్యలు

బుడమేరు ఎడమ వైపు కరకట్టలకు మూడు చోట్ల గండ్లు పడ్డాయి. ఈ గండ్ల నుంచే బెజవాడ వైపు ఒరవడిగా వరద నీరు చేరి ముంచెత్తింది. ఆ గండ్ల పూడ్చివేత పనులు సాగుతున్నాయి. కుడి వైపు ఏడు గండ్లు పడ్డాయి. వాటిని కూడా పూడ్చుతామంటోంది సర్కారు. బుడమేరులో కలిసే పులివాగుకు ఒక కిలోమీటరు పరిధిలో ఐదు గండ్లు పడ్డాయని రైతులు చెబుతున్నారు. మూడేనని సర్కారు తెలుపుతోంది. వాటిని పూడ్చాల్సి ఉంది.

నిర్వహణలోపం

బుడమేరు, దాని ఉప వాగుల కరకట్టల ఎత్తు పెంపు, క్రమానుగత తనిఖీలు, నిర్వహణ విషయంలో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నిర్లక్ష్యమే. చెరువుల నిర్వహణ కూడా అంతే. నిరంతర పర్యవేక్షణ, నిర్వహణ ఉండి ఉంటే చెరువులు తెగేవి కాదు. బుడమేరు కట్టలకు గండ్లు పడేవి కాదు. అవసరమైన చోట రక్షణ గోడలు నిర్మించాలన్న డిమాండ్ అలాగే ఉంది. 2014-2019 మధ్య టిడిపి హయాంలో బుడమేరులో పూడిక తీత, విశాలం చేసే పనులు రూ. పది కోట్లతో చేపట్టారు. ఇసుక తీయడం, ముళ్ల పొదలు తొలగించడం, కొంత వరకు కట్టలు వేయడం తప్ప ఆక్రమణల జోలికి పోలేదు. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద సిబ్బంది ఎప్పుడూ ఉండరు. బుడమేరు చరిత్ర రీత్యా దాని పరివాహక ప్రాంతంలోని ప్రధాన వాగుల వద్ద వర్షం, వరద అంచనాల కోసం గేజ్‌లు ఏర్పాటు చేయాలన్న సూచన అలాగే ఉంది. బుడమేరు 47 కిలోమీటర్లు దక్షిణ దిశగా ప్రయాణించి బెజవాడ వద్ద ఒకేసారి తూర్పునకు తిరగడం అనేది ప్రత్యేక విషయం. బుడమేరు ప్రవాహాన్ని అలాగే కొనసాగించి బ్రిటీష్ వారి సమయంలో 1886లో ఎనికేపాడు, కేసరపల్లి మధ్య ఏలూరు, రైవస్ కాల్వలు నిర్మించారు. అక్కడ అండర్ టన్నెల్స్ ద్వారా బుడమేరు డెల్టాలోకి ప్రవేశిస్తుంది. కొండలు, ఎత్తయిన ప్రాంతం నుంచి వచ్చిన ఏరుకు ఒరవడి ఉంటుంది. అక్కడి నుంచి మైదాన ప్రాంతం కావడంతో ప్రవాహం పైకి ఎగతన్నుతుంది. విజయవాడ నుంచి నీరు పోవడానికి ఇబ్బంది అవుతుంది. అది కూడా విజయవాడలో ఎక్కువ రోజులు నీరు ఉండటానికి కారణం. బుడమేరు కలిసే కొల్లేరులో కూడా ఆటు పోటు ఉంటుంది. ఆ ప్రభావం డెల్టాలో పొలాలు మునగడానికి కారణమవుతుంది. చేపల చెరువులు, చెరుకు తోటలు, హద్దు మీరిన దురాక్రమణలు, నిర్మాణాలు సైతం బుడమేరు ముంపునకు హేతువులే.

సమావేశం లో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రభుత్వ నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వమే కారణం

- బుడమేరు ముంపునకు శాశ్వత పరిష్కారం చేపట్టండి
- వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడను ముంచెత్తిన వరదలకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వమే కారణమని ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం అన్ని ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల సమన్వయ సమావేశం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా బాధితులను ఆదుకోవాలని కోరారు. బుడమేరు ముంపునకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. బాధితులకు నిత్యావసర వస్తువులు, తాగునీరు అందించాలని, తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం అందించాలన్నారు. వరద ముంచుకొస్తున్న విషయాన్ని స్థానికులకు తెలియజేయడంలో అధికారులు, ప్రభుత్వం విఫలమైందన్నారు. నిజమైన బాధితులను గుర్తించి వారు పూర్తిగా కోలుకునే వరకు చేయూతనివ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగం పంటలతో పాటు పశువులును కోల్పోయారని పేర్కొన్నారు. నష్టపరిహారంతో పాటు ఉపాధి అవకాశాలు, రుణాలు కల్పించాలన్నారు.

విశాఖ ఉక్కుకోసం 10న రాస్తారోకోలు

ఈనెల 10న విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించనున్నట్లు వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. విజయవాడ అలంకార్‌సెంటర్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ఒక వైపు ప్రైవేటీకరించే విధంగా వ్యవహరిస్తోందని, మరొక వైపు క్యాప్టింగ్ మైన్స్ కేటాయించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరిని నిరసించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసిఅధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రవీంద్రనాథ్, గుజ్జుల ఓబులేషు, రైతు సంఘాల నాయకులు వై.కేశవరావు, ఎం.కృష్ణయ్య, సింహాద్రి, ఝాన్సీ, చుండూరు రంగారావు, డాక్టర్ కొల్లా రాజమోహన్‌చ డి.హరినాథ్, ఎల్లమందారావు, ఎం వెంకటరెడ్డి, మరీదు ప్రసాద్‌బాబు, చిట్టపాటి వెంకటేశ్వర్లుచ గోగినేని ధన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం, డిప్యూటీ సిఎం వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. చవితి పందిళ్లతో కళకళలాడాల్సిన సమయంలో వచ్చిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు విజయవాడ ప్రజలను తీవ్ర కష్టాలు పాలు చేశాయని చంద్రబాబు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. చవితి పందిళ్లన సంప్రదాయబద్ధంగా పరిమితం చేసి మిగిలిన నిధులను బాధితులను ఆదుకోవడానికి వినియోగించాలని ప్రజలను పవన్ కళ్యాణ్ మరో ప్రకటనలో కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా మరో ప్రకటనలో వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

వరద బాధితుల సిఎంఆర్ఎఫ్‌కు భారీగా విరాళాలు

- రు.10కోట్లు ఇచ్చిన కాటూరి సుబ్బారావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద బాధితుల సహాయార్ధం భారీ విరాళాలు అందుతున్నాయి. పలు వ్యాపార సంస్థల అధినేతలు, ఉద్యోగులు, రాజకీయ పార్టీల నేతలు, కార్మిక సంఘాల నాయకులు, ప్రముఖులు సిఎంఆర్ఎఫ్‌కు విరాళాలు అందిస్తున్నారు. కాటూరి సుబ్బారావు రూ.10కోట్లు, జాస్తి సుధా అండ్ వెంకట్ ఫ్యామిలీ రూ.5కోట్లు, కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్ సిఎండి కెవిరావు, ఏఎమ్ గ్రీన్-గ్రీన్‌కో సంస్థ రూ.5కోట్లకు చెందిన చెక్కులను ముఖ్యమంత్రికి శుక్రవారం అందించారు. శ్రీ చైతన్య, శ్రీ కళ్యాణ్ చక్రవర్తి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ రూ.2కోట్లు, విట్ ఛాన్సలర్ విశ్వనాథమ్ రూ.1,57,50,000లు, ఎపి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అసోసియేషన్ రూ.1.50కోట్లు, ఆర్‌విఆర్ ప్రాజెక్ట్సు ప్రైవేట్ లిమిటేడ్, మాజీ ఎంపి గోకరాజు గంగరాజు, సుజలాన్ అండ్ యాక్సిస్ ఎనర్జీ, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ కుమారులు రాజేష్, రిత్విక్ కలిపి రూ.కోటి చొప్పున అందించారు. మోహిత్ మినరల్స్ సంస్థ రూ.51లక్షలు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు రూ.50లక్షలు, విజయవాడ క్లబ్ తరపున క్లబ్ రూ.50లక్షలు అందించారు. శ్రీకాకుళం జిల్లా పొదుపు సంఘాల మహిళలు, కళ్యాణ్ ఆక్వారీస్ అండ్ మెరైన్ ఎక్స్‌పోర్ట్ ఇండియా లిమిటేడ్ అధినేత ఓపర్తి రాజేంద్రబాబు, కోటపాటి జనార్థన్ రావు రూ.10లక్షలు చొప్పున అందించారు. పిఐవిఓఎక్స్ ల్యాబ్స్ రూ.7,0,3999లు, టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోటం సంధ్య, సిశ్వాన్‌ఇన్ ఫ్రా, మధూర్ భార్గవ్ నాయుడు, ఆల్ఫా ఎడ్యుకేషన్ సొసైటీ, కమల కుమారి, చెన్నుపాటి గాంధీ, ఆర్ లక్ష్మీకుమారిలు ఒకొక్కరు రూ.5లక్షలు చొప్పున చెక్కును అందించారు. శంకరరావు రూ.3లక్షలు, సూరెడ్డి నరేంద్రబాబు, వై జానకి,ముక్కమల పార్ధసారథి రూ.2లక్షలు చొప్పున అందించారు. స్వాతంత్ర సమరయోధులు, సర్వోదయ ట్రస్ట్ తరపున మోహన్ కృష్ణ రూ.1.50లక్షలు, శ్రీనివాసం రూ.1,22000లు, యాదాటి రమేష్‌బాబు, దుర్గారాణిలు, విలువల్లీ ఛాలెంజడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టిజివిఎస్ ఎంప్లాయిస్ కల్చర్ అసోసియేషన్, వై చలపతిరావు, సిహెచ్ దీపిక, బొప్ప అనురాధ రూ.లక్ష చొప్పున విరాళం ప్రకటించారు. ఏ శోభారాణి రూ.50వేలు, ఎమ్ సాయిశ్రీ రూ.25వేలు, ఎస్ విజయలక్ష్మీ, ఎస్ వెంకటేశ్వరరావు,పి అజయ్ కుమార్, సంధ్యారాణి ఒకొక్కరు రూ.10వేలు చొప్పున నగదు రూపంలో అందించారు. తెనాలికి చెందిన బొమ్మినేని హాస్పిటల్ అధినేత బొమ్మినేని దుర్గారాణి రూ.15లక్షలు,కాటూరి మెడికల్ కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విజయవాడకు చెందిన ఎన్ఆర్ఐ డాక్టర్ శోభ ఆర్ పొదిల రూ.10లక్షలు మంత్రి లోకేష్‌కు అందచేశారు. పాతూరి శ్రీనివాస్ రూ.5లక్షలు యలమంచిలి అరుణ రూ.2,02,000లు, ఎం మాధురీలత రూ.1.5లక్షలు, పాతూరి మధుసూదన్‌రావు రూ.లక్ష, కోట వెంకటభాస్కరరావు రూ.50వేలు, సాయి ఫేస్ స్కాన్ సెంటర్ యజమాని అన్నపూర్ణ రూ.25వేలు, ప్రభుకుమారి రూ.20వేలు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ రూ.7.70కోట్ల విరాళం ప్రకటించింది. త్వరలోనే సిఎంను కలిసి అంగీకార పత్రాన్ని త్వరలో అందిస్తామని వెల్లడించింది.

ఒక రోజు వేతనం ప్రకటించిన విద్యుత్ ఉద్యోగులు

విద్యుత్ సంస్థల ఉద్యోగులు నెల వేతనంలో ఒక రోజు బేసిక్ పేను విరాళంగా ఇచ్చారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అంగీకారం పత్రం అందించారు. ఒక రోజు బేసిక్ పే విరాళంగా ప్రకటికస్తున్నట్లు ఎపి రాష్ట్ర విద్యుత్ బోర్డు ఇంజనీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఈ మేరకు విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌కు శుక్రవారం ఇరు సంఘాల ప్రధాన కార్యదర్శులు కె నాగప్రసాద్, ఎస్ ప్రతాప్ లేఖ రాశారు.

వైసిపి ప్రజాప్రతినిధుల ఒక నెల వేతనం విరాళం

రాష్ట్రంలో వరద బాదితుల సహాయార్థం వైసిపి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వరద బాధితులకు ఇప్పటికే పార్టీ తరుపున రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించి బాదితులను ఆదుకునేందుకు సహాయక చర్యలను చేపట్టారని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్ అందజేస్తున్న శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు శ్రీధర్, నాగేంద్ర

శ్రీచైతన్య రూ.2 కోట్లు విరాళం

ప్రజాశక్తి - విజయవాడ

రాష్ట్రంలో తీవ్ర వరదల వల్ల ఇబ్బందులకు గురైతున్న ప్రజలకు మద్దతును ఇచ్చేందుకు శ్రీచైతన్య విద్యా సంస్థలు ముందుకు వచ్చాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా ఉంటామంటూ సిఎం సహాయ నిధికి రూ.రెండు కోట్లు విరాళంగా ఇచ్చింది. ఈ మొత్తం విలువ చేసే చెక్కును సిఎం చంద్రబాబు నాయుడుకు శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు శ్రీధర్, నాగేంద్ర అందజేశారు. ఇప్పటికే శ్రీచైతన్య బృందం సహాయక చర్యల్లో పాల్గొంటూ వరద బాధితులకు అహారం పంపిణీ చేస్తుందని ఆ సంస్థ తెలిపింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

నెలాఖరులోగా ఎన్‌టిటిపిఎస్ మరమ్మత్తులు

- జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్(ఎన్‌టిటిపిఎస్) మరమ్మత్తుల పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జెన్‌కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. వరదలతో దెబ్బతిన్న ఎన్‌టిటిపిఎస్ ప్లాంట్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. కోల్ ప్లాంట్, నాల్గవ యూనిట్, ఐదో యూనిట్లలో జరుగుతున్న పునరుద్ధరణ పనులపై సమీక్ష నిర్వహించారు. అన్ని యూనిట్లకు అంతరాయం లేకుండా బొగ్గు అందేలా కోల్‌ప్లాంట్‌ను పునరుద్ధరించాలని ఇంజనీర్ల బృందాన్ని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో థర్మల్ డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, సివిల్ ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిఎం ఏరియల్ సర్వే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో సిఎం చంద్రబాబునాయుడు శుక్రవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ముందుగా బుడమేరు డ్రైన్‌కు గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించారు. భారీ వరద, గండ్లు కారణంగా ఏయే ప్రాంతాలు నీటమునిగాయన్నది చూశారు. బుడమేరు ఆక్రమణ తీరుపై ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రకాశం బ్యారేజ్ దిగువ ప్రాంతాల్లో చంద్రబాబు హెలికాప్టర్ పర్యటన సాగింది. బ్యారేజ్ దిగువున కృష్ణా నది లంకగ్రామాలను పరిశీలించారు. కృష్ణానది సముద్రంలో కలిసే హంసలదీవి ప్రాంతాన్ని పరిశీలించారు. తర్వాత కొల్లేరు పరిసర ప్రాంతాల్లో వరద తాకిడిని పరిశీలించారు. ఏయే ప్రాంతాల్లో ఎంత మేర పంటలు నీట మునిగాయనే అంశాలను పరిశీలించారు.

వేగంగా సహాయ, పునరుద్ధరణ పనులు

- పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరద ముంపు బారిన పడిన గ్రామాల్లోని ప్రజలకు వేగంగా సహాయక, పునరుద్దరణ పనులు చేపడుతున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని ఆయన నివాసంలో శుక్రవారం వరద ముంపు భారిన పడిన గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పనులపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 760 బృందాలుగా 3,702 మంది కార్మికులు గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పంపించిన బృందాల్లో ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్ కూడా ఉన్నారని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రం చేయడం, క్లోరినేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడటంతో పాటు, మురుగునీరు పారే మార్గాలను కూడా మరమ్మతులు చేయాలని చెప్పారు. ప్రజారోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద ప్రభావిత జిల్లాల్లో చేపట్టిన పనుల పర్యవేక్షణకు ఉన్నతాధికారులను నియమించినట్లు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషన్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

ఆధార్, రేషన్‌కార్డు లేకున్నా నిత్యావసరాల పంపిణీ

- నాదెండ్ల మనోహర్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరద బాధితులకు ఆధార్, రేషన్‌కార్డు లేకపోయినా వివరాలు నమోదు చేసుకొని నిత్యావసరాల సరకులను పంపిణీ చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బాధితులందరికీ నిత్యావసరాలు చేరవేసేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. 1100 రేషన్ వాహనాల ద్వారా అనేక జిల్లాల నుంచి యంత్రాంగం ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) పాల్గొన్నారు.

సింగ్ నగర్‌లో సరుకుల పంపిణీలో పాల్గొన్న సిఎం

సింగ్‌నగర్, మధురా నగర్ ప్రాంతల్లో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న కార్యక్రమంలోసిఎం చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో ఆయన మాట్లాడారు. సరుకుల నాణ్యత గురించి వరద బాధితులను అడిగి సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వచ్చిన సిఎం పారిశుద్ధ్య కార్యక్రమం, సరుకుల పంపిణీపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఆర్ఎస్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

గౌరవసూచకంగా గాల్లోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు

స్థితప్రజ్ఞుడు ఆర్ఎస్

(మొదటిపేజి తరువాయి)

శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, జిల్లా జడ్జి అమర్, నరసాపురం మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు, మాజీ ఎంఎల్‌సిలు అంగర రామ్మోహన్‌రావు, మేకా శేషుబాబు, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరు రామరాజు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి, డి.రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ప్రముఖ వైద్యులు వర్మ, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తదితరులు ఉన్నారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సిపిఎం మాజీ ఎంఎల్ఎ పాటూరు రామయ్య ఫోన్ ద్వారా సందేశాన్ని పంపి సంతాపం తెలియజేశారు.

నీతికి, నిజాయితీకి ఆర్ఎస్ నిలువుటద్దం

పుట్టడం, మరణించడం సహజమని, ఈ రెండింటి మధ్య గడిపిన జీవితం ఎవరి కోసం జీవించమో ఆలోచించాలని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. ఆర్ఎస్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ తన కోసం పుట్టి, తన కుటుంబం కోసం పనిచేయడం గొప్ప కాదని, ఆర్ఎస్‌లాగా అంతా జీవించాలని అన్నారు. సమాజహితం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పాటుపడుతూ ఉంటారని, నిబద్ధత, నిజాయితీకి నిదర్శనం కమ్యూనిస్టులేనని తెలిపారు. సమాజంలో దోపిడీని అవగాహన చేసుకుని భూస్వాములకు వ్యతిరేకంగా జీవితాంతం ఎర్ర జెండా నీడలోనే ఆర్ఎస్ నిలిచారని వివరించారు. ఆర్ఎస్ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. పి.మధు మాట్లాడుతూ ఆర్ఎస్ గొప్ప త్యాగాలకు బాటలు వేశారని, ఆయన మరణం తీరనిలోటని పేర్కొన్నారు. ఉద్దరాజు రామం, అల్లూరి సత్యనారాయణ వంటి ఎంతోమంది నాయకులు జిల్లాలో ప్రజాపునాది వేశారని గుర్తు చేశారు.

వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ ఆలోచనలు యువతకు కూడా అందనంత ఎత్తులో ఉండేవని పేర్కొన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత తరానికీ, నేటి తరానికీ, భవిష్యత్ తరానికి ఆర్ఎస్ రోల్ మోడల్ అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళిత, పేదల పక్షాన ఆర్ఎస్ జీవితాంతం పోరాడారని వివరించారు. ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ మాట్లాడుతూ మానవ సంబంధాలు ఎలా ఉండాలనేది ఆర్ఎస్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ ఆర్ఎస్ అద్భుతమైన మానవుడని పేర్కొన్నారు. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ నమ్మిన సిద్ధాంత సాధనకు ప్రతిఒక్కరు కలిసి ముందుకు సాగాలని కోరారు. ఆర్ఎస్ సోదరుని కుమారుడు సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఆర్ఎస్ చనిపోలేదని, అందరి గుండెల్లో ఉన్నారని అన్నారు. ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కోనసీమ జిల్లా కార్యదర్శి కారం వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడారు. సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షతన జరిగిన ఈ నివాళి కార్యక్రమంలో తొలుత ఒక నిమిషం మౌనం పాటించి సంతాపం తెలిపారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ఆర్ఎస్ భౌతికకాయం వద్ద నరసాపురం డిఎస్‌పి ఎన్‌బిఎం.మురళీకృష్ణ, పాలకొల్లు రూరల్ సిఐ జి.శ్రీనివాస్, ఎస్ఐ కె.గుర్రయ్య ఆధ్వర్యంలో పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అక్కడ నుంచి ఆర్ఎస్ అంతిమయాత్ర హైవే రోడ్డు మీదుగా పంచాయతీ సెంటర్, పెద్ద వీధి, చిన్న వీధి, పంచాయతీ రోడ్డు మీదుగా గోదావరి రేపు వద్ద ఉన్న స్మశాన వాటిక వరకూ సాగింది. ఆర్ఎస్ అంతిమయాత్రలో గ్రామ ప్రజానీకంతో పాటు చుట్టుపక్కల ప్రజానీకం, ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు, నేతలు, కార్యకర్తలు కన్నీరుమున్నీరుగా విలపించారు. అనంతరం పోలీసులు గౌరవసూచకంగా మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు. ప్రభుత్వ లాంఛనాలతో ఆర్ఎస్ అంత్యక్రియలు నిర్వహించారు.

ఎపిఎస్ ఆర్‌టిసికి అవార్డు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసి జాతీయ స్థాయిలో అవార్డు దక్కించుకుంది. ప్రతి ఏటా ప్రకటించే ప్రవాస్ 4.0 రెడ్ బస్ పీపుల్స్ చాయిస్ 2024 అవార్డును సాధించింది. ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఎపిఎస్ ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ అవార్డు సాధనకు కృషి చేసిన ఆర్‌టిసి అధికారులను ఎమ్‌డి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కెఎస్ బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్, వి సుధాకర్, చీఫ్ ఇంజనీర్ నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-బొమ్మనహాల్ (అనంతపురం)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన రైతు చల్లప్ప గారి రాజప్ప (30) తన రెండెకరాల సొంతపొలంతో పాటు మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని వేరుశనగ, వరి పంటలను సాగు చేసేవారు. రెండు సంవత్సరాలుగా పంటలు చేతికందకపోవడంతో సుమారు రూ. ఐదు లక్షల మేర అప్పుల భారం పెరిగింది. దీనికి తోడు వడ్డీల భారం, రుణదాతల ఒత్తిడి తాళలేక పొలంలో క్రిమిసంహార మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేట నిషేధ పరిహారంపై అంతులేని నిర్లక్ష్యం!

- నిషేధం ఎత్తేసి మూడు నెలలు కావొస్తున్నా.. అందని డబ్బులు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న మత్స్యకారులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

చేపల వేట నిషేధం పరిహారం చెల్లింపుల విషయంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎడతెగని జాప్యం చోటు చేసుకుంటోంది. నిషేధం ఎత్తేసి సుమారు మూడు నెలలు కావొస్తున్నా వారి ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ప్రభుత్వం ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకూ 61 రోజుల పాటు చేపల వేటపై ప్రభుత్వం నిషేధం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ 61 రోజుల కాలానికి రూ.10 వేలు చొప్పున ప్రభుత్వం ఏటా క్రమం తప్పకుండా పరిహారం అందిస్తోంది. ఆ సొమ్ముకే మరో రూ.10 వేలు కలిపి రూ.20 వేలు ఇవ్వాలని టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించినా... ఈ ఏడాదికి సంబంధించి ఇప్పటివరకు పరిహారం సొమ్మును వారి ఖాతాల్లో జమ చేయలేదు. దీంతో మత్స్యకారులు మత్స్యశాఖ కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరుగుతూ తమకు పరిహారం డబ్బులు ఎప్పుడు ఇస్తారంటూ అడుగుతున్నారు.

వేట నిషేధ పరిహారం చెల్లింపులకు ఈ సంవత్సరం ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఏప్రిల్‌లో చేపట్టాల్సిన



సర్వేను మేలో చేశారు. జూన్ మొదటి వారంలో అన్ని జిల్లాల నుంచి అర్హుల జాబితాలను ప్రభుత్వానికి పంపారు. కూటమి ప్రభుత్వం కొత్తగా అధికారం చేపట్టడంతో పరిహారం చెల్లింపుల జోలికి వెళ్లలేదు. ఆ తర్వాత మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ ఏడాది జులై పదో తేదీన అమరావతిలో మత్స్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి రీసర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు లబ్ధిదారుల వివరాలు, ఆధార్, బ్యాంకు ఖాతాలను పరిశీలించి మరోసారి జాబితాను ప్రభుత్వానికి నివేదించారు. ఆ జాబితాను పక్కన పెట్టి కొత్తగా సర్వే చేయాలని, అందుకు సంబంధించి మార్గదర్శకాలు వెలువరిస్తామని ఉన్నతాధికారులు సమాచారమిచ్చారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌నూ పంపిస్తామని ఆగస్టు ఎనిమిదో తేదీన చెప్పారు. నెల రోజులు గడచినా నేటికీ యాప్‌నూ పంపించలేదు. మార్గదర్శకాలనూ వెలువరించలేదు.

మార్గదర్శకాల కోసం ఎదురుచూపులు

మే మూడు, నాలుగు తేదీల్లో డేటా వెరిఫికేషన్, ఎంట్రీ చేశారు. మే ఆరు నుంచి పదో తేదీ వరకు లబ్ధిదారుల వివరాలను నవశకం పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. మే 14న సచివాలయాల్లో జాబితాలను ప్రదర్శించారు. తర్వాత మే 15 నుంచి 17 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. మే 18, 19 అభ్యంతరాలను పరిష్కరించారు. మే 22న లబ్ధిదారుల వడపోత, జాబితా తయారీ చేపట్టారు. జూన్ నెల మొదటి వారం నాటికి జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ జాబితా ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 1,30, 128 మంది మత్స్యకారులను సర్వే చేశారు. వీరిలో ప్రాథమికంగా 1,05,387 మందిని అర్హులుగా గుర్తించారు. మత్స్యకార భరోసాకు గత ప్రభుత్వం విధించిన రకరకాల కారణాలతో 24,741 మందిని అనర్హులుగా పెండింగ్‌లో ఉంచారు. వీటిలో డీజిల్ వాడకం నిబంధనతో 18 వేల మందిని పెండింగ్ జాబితాలో చేర్చారు. దీంతో పాటు మత్స్యకార భరోసాకు గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలతో సుమారు ఆరు వేల మంది వరకు అనర్హులుగా అధికారులు పేర్కొన్నారు. వీటిపై టిడిపి కూటమి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని అంతా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చిన తర్వాత వీటిపై ఒక స్పష్టత వస్తుందని అధికారులు చెప్తున్నారు.



అదానీ గంగవరం పోర్టు గేటు వద్ద ధర్నా చేస్తున్న నాయకులు, ఉక్కు కార్మికులు

స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు విడుదల చేయాలి

- గంగవరం పోర్టు వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం, గాజువాక (విశాఖపట్నం)

విశాఖలోని స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు తరలించకుండా ఆటంకాలు సృష్టిస్తున్న అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం తీరును, ప్రభుత్వ వైఖరిని విశాఖ ఉక్కు ఉద్యోగుల సంఘం (సిఐటియు) తీవ్రంగా ఖండించింది. తక్షణమే స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు విడుదల చేయాలని గంగవరం పోర్టు గేటు వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ.. విదేశాల నుంచి కొనుగోలు చేసిన కోల్ గంగవరం పోర్టుకు చేరుకోగా అది స్టీల్‌ప్లాంట్ వరకూ చేరకుండా అదానీ యాజమాన్యం, కొంతమంది కాంట్రాక్టర్లు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వారికి రావాల్సిన కొద్దిపాటి ఆర్థిక మొత్తాల కోసం రూ.వేల కోట్లతో కొన్న కోల్‌ను అడ్డుకోవడం, కోర్టులను ఆశ్రయించి స్టేలు తెచ్చుకుని ఆటంకాలు కల్పించడం దారుణమన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ.. బొగ్గు కొరతతో ఉత్పత్తిపై తీవ్రప్రభావం పడుతుందన్నారు. యూనియన్ అధ్యక్షులు వైటి.దాస్ మాట్లాడుతూ.. ఇటీవల కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్లాంట్ సందర్శనలో చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదన్నారు. పూర్తిస్థాయి ఉత్పత్తికి అవసరమైన సహాయ సహకారాలు అందడం లేదని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ... ఉక్కు పరిరక్షణ కోసం ఈ నెల 10న జరిగే రాష్ట్ర వ్యాప్త రాస్తారోకోలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరాజు, కె.గంగాధర్, పుల్లారావు, నీలకంఠం, వి.ప్రసాద్, మురళి, శ్రీనివాస్ రెడ్డి, స్టీల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాస్, నమ్మి రమణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలంపై కేసు నమోదు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై తిరుపతి ఈస్టు పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. డిఎస్‌పి వెంకట నారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. లైంగిక వేధింపులు, అత్యాచారంపై 164, 351 (2) బిఎన్‌ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధితురాలు గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి తిరుపతి ఈస్టు పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆదిమూలంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన జరిగిన హోటల్లో సిసి ఫుటేజీని సేకరించి దర్యాప్తును ముమ్మరం చేశారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తనను బెదిరించి లైంగికంగా వేధిస్తున్నారని తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ మహిళ నాయకురాలు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదిమూలం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారనే ప్రచారం జరిగింది. ఇదంతా మార్ఫింగ్ వీడియో అని, తనపై కుట్ర పన్నారని ఆదిమూలం వాదించినా ఫలితం లేకపోయింది. ప్రాథమిక ఆధారాలతో ఆదిమూలంను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు ప్రకటించారు. ఇదిలావుండగా శుక్రవారం ఆదిమూలం చెన్నైలోని అపోలో హాస్పిటల్‌లో చేరినట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. గుండెపోటుతో ఆయన చేరారని, ఆయనకు స్టంట్లు కూడా వేశారని పేర్కొన్నారు.

టిడిపి ఆఫీసుపై దాడి కేసులో సూత్రధారులను అరెస్టు చేయాలి

- వర్ల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడిలో అసలు సూత్రధారులెవరో తేల్చి వారిని అరెస్టు చేయాలని ఆ పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కేసులో మాజీ ఎంపి నందిగం సురేష్ పాత్రదారి మాత్రమేనని, అసలు సూత్రధారులు వేరే ఉన్నారని ఆయన తెలిపారు. నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, అప్పటి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి తెలియకుండా ఈ దాడి జరిగిందా? అని ప్రశ్నించారు. ఈ దాడికి కుట్ర పన్నిన సూత్రధారులెవ్వరో నిగ్గు తేల్చి అరెస్టు చేయాలని పోలీసులను ఆయన కోరారు.

రైల్‌నీర్‌ప్లాంట్ నుంచి విజయవాడకు నీళ్ల బాటిళ్లు ఇవ్వండి

- రైల్వేశాఖమంత్రి అశ్విని వైష్ణవ్‌కు షర్మిల లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరదలతో విజయవాడ నగరం అతలాకుతలమైన నేపథ్యంలో విశాఖపట్టణంలోని రైల్ నీర్ ప్లాంట్ నుంచి విజయవాడకు నీళ్ల బాటిళ్ల అందించాలని పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. రైల్వే శాఖకు విజయవాడ డివిజన్ నుంచి రూ.6 వేలకోట్ల ఆదాయం వస్తోందని, ఆదాయం ఆర్జించడమే కాదని, ఆపదసమయంలో ప్రజలను ఆదుకునే బాధ్యత కూడా ఉండాలని లేఖలో ఆమె ప్రస్తావించారు. విజయవాడ నగరంలో వరదల ప్రభావంతో తాగునీటి సరఫరా పైప్‌లైన్లు భారీగా సిల్ట్‌తో నిండిపోయాయని ఆమె పేర్కొన్నారు. సిల్ట్‌ను తొలగించి మళ్ళీ నీటిని సురక్షితంగా మార్చే ప్రక్రియ చాలా సమయం పడుతుందన్నారు. అప్పటి వరకు నగర ప్రజలకు తాగునీటికి ప్రత్యామ్నాయమార్గాలు ఉండాలని ఆమె పేర్కొన్నారు. రూ.6వేలకోట్ల ఆదాయం తీసుకొచ్చే విజయవాడ డివిజన్‌కు విపత్తు సమయంలో వారికి సహాయం చేయడం భారతీయ రైల్వేయొక్క విధి అని షర్మిల పేర్కొన్నారు.

సైనేడ్‌తో మట్టుబెట్టారు

- మహిళలను హత్య చేస్తున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నిందితులు

జల్సాలకు అలవాటు పడి సునాయసంగా డబ్బు సంపాదించాలన్న లక్ష్యంతో సైనేడ్ ప్రయోగంతో వేర్వేరు ఘటనలతో నలుగురిని హతమార్చిన ముగ్గురు మహిళలను గుంటూరు జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మీడియా సమావేశంలో జిల్లా ఎస్‌పి సత్.సతీష్‌కుమార్ ఈ వివరాలు వెల్లడించారు. తెనాలికి చెందిన మునగప్ప రజనీ, మడియాల వెంకటేశ్వరి, గొంతు రమణమ్మలకు ఎసి మెకానిక్ కృష్ణతో పరిచయం ఏర్పడడంతో అతని ద్వారా తెనాలిలో బంగారు వ్యాపారుల వద్ద సైనేడ్ కొనుగోలు చేసేవారు. వెంకటేశ్వరి గతంలో వలంటీరుగా పనిచేశారు. జూన్ 5న తెనాలికి చెందిన షేక్ నాగూర్‌బి అనే మహిళను వడ్లమూడి వద్ద వైన్‌లో సైనేడ్ కలిపి తాగించి చంపారు. వెంకటేశ్వరి తన అత్త సుబ్బలక్ష్మికి కూడా మద్యంలో సైనేడ్ కలిపి హతమార్చింది. తరువాత ఆస్తి, బంగారు ఆభరాలను కాజేశారు. 2023 ఆగస్టులో తెనాలికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలిని థమ్సప్‌లో సైనేడ్ కలిపి హత్య చేశారు. ఈ ఘటనలో వెంకటేశ్వరి, ఆమె తల్లి రమణమ్మ కూడా పాల్గొన్నారు. 2024లో తెనాలిలో మోషే అనే వ్యక్తి భార్య భూదేవితో ఘర్షణ పడుతుండగా ఆమెను సంప్రదించిన నిందితులు అతన్ని చంపి ఆస్తి అంతా పంచుకుందామని ఒప్పందం చేసుకుని అతన్ని హతమార్చారు. తెనాలికి చెందిన అన్నపూర్ణపై కూడా సైనేడ్ ప్రయోగం చేయగా వికటించి ఆమె బతికిందని ఎస్‌పి తెలిపారు.

వైసిపి రాష్ట్ర ఆర్‌టిఐ విభాగం అధ్యక్షులుగా కల్పలతా రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మరో మూడు అనుబంద సంఘాలకు అధ్యక్షులను ప్రకటించింది. వైసిపి ఆర్‌టిఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డిని నియమించారు. అలాగే వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా కుప్పం ప్రసాద్, మైనార్టీ సెల్ విభాగానికి బి జాన్‌వెస్లీని నియమించారు. ఈ మేరకు వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వైసిపి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

అక్టోబర్‌లో విశాఖ - విజయవాడ మధ్య విమాన సర్వీసు

- మంత్రి రామ్మోహన్‌నాయుడు
- విశాఖలో 'డిజి యాత్ర' సేవలు ప్రారంభం

డిజి యాత్ర సేవలను ప్రారంభిస్తున్న మంత్రి రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ - విజయవాడ మధ్య అక్టోబర్ 27 నుంచి కొత్తగా విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు సహా దేశంలోని తొమ్మిది ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికుల 'డిజి యాత్ర' సేవలను ఆయన విశాఖలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిర్ పోర్టు టెర్మినల్‌లోకి ప్రయాణికులు ప్రవేశించగానే పలు రకాల చెకింగ్‌లు, అంతరాయాలతో నిమిషాల పాటు సమయం పట్టేదని, డిజి యాత్ర సేవల ద్వారా సెక్యూరిటీ క్లియరెన్స్‌లు ఐదు సెకన్లలో జరిగిపోతాయని తెలిపారు. ప్యాసింజర్లు సులువుగా ప్రయాణించేందుకు వీలుగా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ (డిజి యాత్ర)ని ప్రారంభిస్తున్నామన్నారు. ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికులు ఆగకుండా ముందుకు సాగేందుకు డిజి సేవలు దోహదపడతాయని తెలిపారు. విశాఖ ఎయిర్ పోర్టు నుంచే ఆన్‌లైన్ ద్వారా రాంచీ, భువనేశ్వర్, ఇండోర్, రాయ్‌పూర్, పాట్నా, గోవా, కోయంబత్తూరుల్లో డిజి యాత్ర సేవలను మంత్రి ప్రారంభించారు.

తాజా వాటితో కలిపి మొత్తంగా దేశంలో 24 విమానాశ్రయాల్లో డిజి యాత్ర సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇంతవరకూ మూడు కోట్ల మంది ప్రయాణికులు డిజి యాత్ర సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. డిజి యాత్ర సేవలకు సంబంధించిన యాప్‌ను దేశంలో 54 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వాడుతున్నారన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు విశాఖ నుంచి కనెక్టివిటీ, బ్రిడ్జిల నిర్మాణం వంటి వాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విశాఖ ఎంపి ఎం.శ్రీభరత్, ఎయిర్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) చైర్మన్ సురేష్, విశాఖ ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి, ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు.

రొయ్యల పెంపకంపై దృష్టి పెట్టండి

- మత్స్య ఎగుమతుల ప్రోత్సాహక సదస్సులో కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్

సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, చిత్రంలో సహాయ మంత్రి జార్జి కురియన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రొయ్యల పెంపకం బలోపేతంపై దృష్టి సారించాలని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. విశాఖలోని నోవటెల్ హోటల్‌లో శుక్రవారం మత్స్య ఎగుమతుల ప్రోత్సాహంపై వాటాదారుల సంప్రదింపుల కోసం ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థలో మత్స్య రంగం కీలకపాత్ర పోషిస్తోందన్నారు. స్మార్ట్, ఇంటిగ్రేటెడ్ హార్బర్ల అభివృద్ధి ద్వారా గుర్తించదగిన, స్థిరమైన చేపల ఎగుమతులకు కేంద్రం సహకరిస్తుందని వివరించారు. ఎఐ, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాలను చేర్చి ఈ రంగాన్ని మరింత మెరుగుపరచనుందని తెలిపారు. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యశాఖకు ఆర్థిక కేటాయింపులను పెంచిందన్నారు. ఫీడ్ ఇన్‌పుట్స్, పదార్థాలపై సుంకాలను తగ్గించినట్లు తెలిపారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద చేపల ఉత్పత్తిదారుగా భారత్ నిలిచిందని, 2022-23లో 17.5 మిలియన్ టన్నుల చారిత్రాత్మక ఉత్పత్తి మైలురాయిని చేరుకుందని వెల్లడించారు. నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యాన జరిగిన ఈ సమావేశంలో మత్స్య శాఖ కార్యదర్శి డాక్టర్ అభిలాక్ష్ లిఖీ, ఆల్ ఇండియా రొయ్యల, హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాలను చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీంతో బిఎస్‌ఇ సెన్సెక్స్ 1,017 పాయింట్లు పతనమై 81,183కు దిగజారింది. ఇదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 292 పాయింట్లు కోల్పోయి 24,852 వద్ద ముగిసింది. కాగా.. ఒక్క పూటలోనే మదుపర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరయ్యింది. సెన్సెక్స్-30లో ఎస్‌బిఐ, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంక్, ఎన్‌టిపిసి,

రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

షావోమికి కత్రిన కైఫ్ ప్రచారం

న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల బ్రాండ్ షావోమి తన బ్రాండ్ అంబాసీడర్‌గా ప్రముఖ నటీ కత్రిన కైఫ్‌ను నియమించుకుంది. వినియోగదారులకు మరింత చేరవ కావడానికి కత్రినతో ప్రచారం దోహదం చేయనుందని షావోమి ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనూజ్ శర్మ పేర్కొన్నారు. భారత్‌లో తమ సంస్థ దశాబ్ద కాలంగా వినూత్న ఉత్పత్తులను అందిస్తుందన్నారు. కత్రినతో ప్రచారం తమ సంస్థను మరో స్థాయికి చేర్చనుందన్నారు.

హెచ్చరికలను పట్టించుకోనందువల్లే

- వైసిపి విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ముందుగానే చేసిన హెచ్చరికలను పట్టించుకోనందువల్లే విజయవాడకు విపత్తు వచ్చిందని వైసిపి మాజీ ఎంఎల్‌ఏ టిజెఆర్ సుధాకర్ బాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విపత్తు మీద స్పందించాల్సిన సమయంలో వైసిపి రాజ్యసభ సభ్యుల కొనుగోలు, ముంబై నటి వ్యవహారంలో బిజీగా గడిపారని విమర్శించారు. బుడమేరు ఆధునికీకరణ పనులను చేపడితే టిడిపి నేతల భూములు పోతాయని చంద్రబాబు ప్రభుత్వం 2014-19 దాకా పట్టించుకోలేదన్నారు. బుడమేరు ముంపునుండి ఎలా తప్పించుకోవాలో కార్యాచరణను ప్రభుత్వం తక్షణం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

బైక్‌ను ఢీకొన్న లారీ

- ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు దుర్మరణం

ప్రజాశక్తి - రాజానగరం (తూర్పు గోదావరి జిల్లా)

ప్రవీణ్‌కుమార్ (ఫైల్)

కార్తీక్ (ఫైల్)

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువు వద్ద 216 నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పెద ఉదయపురం గ్రామానికి చెందిన రోనంకి ప్రవీణ్ కుమార్ (20), పల్నాడు జిల్లా పుత్తూరు మండలం సవల్యాపురం గ్రామానికి చెందిన చింతా కార్తీక్ (19) తూర్పు గోదావరి జిల్లా రాజానగరం సమీపంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. వీరిద్దరూ గురువారం రాత్రి ఒంటిగంట సమయంలో కళాశాల నుంచి ద్విచక్ర వాహనంపై దివాన్ చెరువుకు బయలుదేరారు. బొగ్గు లారీ వేగంగా వచ్చి దివాన్‌చెరువు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్రవాహనాన్ని కొద్దిదూరం లారీ ఈడ్చుకుపోవడంతో శరీర భాగాలు రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఘటనా స్థలాన్ని బొమ్మూరు పోలీస్‌స్టేషన్ పోలీసులు పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అందరికీ శ్రీవారి లడ్డూ ప్రసాదాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాలు, సమాచార కేంద్రాలలో లడ్డూ ప్రసాదాలను శాశ్వతంగా విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఇఒ కార్యక్రమం జరిగింది. అనంతరం మీడియాతో ఇఒ మాట్లాడుతూ... తిరుమలలో లడ్డూ దళారులను కట్టడి చేయడం ద్వారా బయట ప్రాంతాలకు ప్రసాదాలు పంపుతున్నట్లు వివరించారు. ఆగస్టు నెలలో 22.42 లక్షల మంది శ్రీవారిని దర్శించుకున్నారని, 125.76 కోట్లు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ నాలుగు నుంచి 12వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

త్వరలో దివ్య దర్శనం టోకెన్లు జారీ

తిరుమలకు కాలినడకన వచ్చే యాత్రికులకు త్వరలో అలిపిరి పాదాల మండపం వద్ద దివ్యదర్శనం టోకెన్ల జారీని పునఃప్రారంభించనున్నట్లు ఇఒ చెప్పారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, అన్న ప్రసాదాల నాణ్యత పెంచేందుకు టిటిడి చేపట్టిన చర్యలను పలువురు యాత్రికులు ఫోన్‌లో ప్రశంసించారు.

సామ్‌సంగ్ నుంచి క్రిస్టల్ 4కె డైనమిక్ టివి

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఇండియా కొత్తగా క్రిస్టల్ 4కె డైనమిక్ టివిని ఆవిష్కరించినట్లు తెలిపింది. దీని ప్రారంభ ధరను రూ.41,990గా నిర్ణయించింది. ఇది డైనమిక్ క్రిస్టల్ కలర్, ఎయిర్ స్లిమ్ డిజైన్, మల్టీ వాయిస్ అసిస్టెంట్, క్రిస్టల్ ప్రాసెసర్ 4కె, నాక్స్ సెక్యూరిటీ తదితర ఫీచర్లను కలిగి ఉందని ఆ సంస్థ వెల్లడించింది.

బజాజ్ ఫ్లెక్సి కాప్ ఫండ్ ఎయుఎం రూ.3500 కోట్లు

న్యూఢిల్లీ: తమ బజాజ్ ఫిన్‌సర్వ్ ఫ్లెక్సి క్యాప్ ఫండ్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చి ఏడాది పూర్తి చేసుకున్నట్లు బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి తెలిపింది. ఏడాదిలో తమ ఈ ఫండ్ ఖాతాదారులకు 41.30 శాతం రిటర్న్‌లు అందించినట్లు పేర్కొంది. ఈ ఫండ్ రూ.3,500 కోట్ల ఎయుఎం మార్క్‌కు చేరిందని బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి సిఇఒ గణేష్ మోహన్ తెలిపారు.

అడవుల విధ్వంసానికి పాల్పడితే చర్యలు

- అటవీశాఖ దళాధిపతి చిరంజీవ్ చౌదరి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అడవుల విధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవ్ చౌదరి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రంపచోడవరం డివిజన్ అటవీప్రాంతంలో టేకు, వివిధ రకాల చెట్ల నరికివేతలపై చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రూ.61లక్షల విలువైన 413 చెట్లను దుండగులు నరికివేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. అడవుల విధ్వంసాన్ని గుర్తించడంలో విఫలమైనందుకు రంపచోడవరం రేంజ్ అధికారిని సస్పెండ్ చేసి క్రమశిక్షణా చర్యల నిమిత్తం ఏటసి జారీ చేశామన్నారు. 2022-23, 2023-24 మధ్యకాలంలో జరిగిన సిబిఈటి పనుల్లో అవకతవకల ఆరోపణలపై విచారణకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని తెలిపారు.

యధావిధిగా మద్యం దుకాణాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎపి బేవరేజ్ కార్పోరేషన్ సేల్స్‌మెన్స్ అండ్ సూపర్‌వైజర్స్ అసోషియేషన్ చేపట్టిన మద్యం దుకాణాల బంద్‌ను నిరవధికంగా వాయిదా వేసుకున్నందున యధావిధిగానే మద్య దుకాణాలు పని చేస్తాయని రాష్ట్ర ఎక్సయిజ్ కమిషనర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సేల్స్‌మెన్స్, సూపర్‌వైజర్స్ సమస్యలను పరిష్కరించేందుకు హామీ ఇచ్చినందున వారు బంద్‌ను ఉపసంహరించుకున్నారని తెలిపారు.

సంపాదకీయం

ఆదిలోనే..!

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపి 67 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితా ప్రకటించిన నిముషాల వ్యవధిలోనే ఏడుపులు, అలకలు, రాజీనామాలు, తిరుగుబాట్లు చోటుచేసుకోవడం కమలనాథులపై ప్రతికూలతకు సూచిక. 2014 నుండి పదేళ్లపాటు ప్రభుత్వం నిర్వహించిన ఆ పార్టీ ఇప్పుడు గడ్డు స్థితిని ఎదుర్కొంటోంది. హర్యానా తాజా అసంతృప్తులు, తిరుగుబాటుదార్ల జాబితాలో అత్యధికంగా మహిళలు, దళితులు, బలహీనవర్గాలకు చెందినవారుండడం గమనార్హం. ఇద్దరు మంత్రులు కరణ్‌దేవ్ కాంభోజ్, భవానీ ఖేరాతోపాటు ప్రముఖ పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్ కూడా ఈ కోవలో వున్నారు. ఆమె కుమారుడు నవీన్ జిందాల్ బిజెపి సిటింగ్ ఎంపి. మరి పారిశ్రామికవర్గాల్లో దీని ప్రభావం ఎంతలా ఉంటుందో చూడాల్సివుంది. ఇప్పటికే పన్నెండు సీట్లలో తిరుగుబాటు అభ్యర్థులు తమను తాము ప్రకటించుకోగా ఆ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని మీడియా కథనాలు వెలువడుతున్నాయి. అధికారమే పరమావధిగాగల రాజకీయ పార్టీల్లో ఇలాంటివి మామూలే అని ఎవరైనా అనవచ్చు. కానీ క్యాడర్ బేస్డ్ పార్టీగా కొందరు మేధావులు అభివర్ణించే బిజెపికి ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందీ అన్నది ఓ ప్రశ్న. అయితే, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్‌సింగ్ సైనీ స్పందిస్తూ ఇటువంటి స్పందన తప్పనిసరిగా వస్తుందని అంటూనే 'ఒక అసెంబ్లీ సీటుకు ఒకరికే టిక్కెట్ ఇవ్వగలం కదా!' అన్న హాస్యాస్పదమైన తర్కాన్ని వివరించడం దివాలాకోరుతనమే!

బిజెపి హవా నడిచిన రోజుల్లో అంటే 2014 నుండి 2023 చివరివరకు అసంతృప్తులు, అసమ్మతులు వచ్చినా కిమ్మనకుండా ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ సర్దుకునేవారు. చాలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనే కాదు ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లోనూ సీనియర్ నేతలకు సైతం టిక్కెట్ ఇవ్వకపోయినా లోలోపలే అణుచుకున్న స్థితి. కానీ 2024 సాధారణ ఎన్నికల్లో సొంతంగా మెజార్టీ పొందలేక మిత్రులపై ఆధారపడి కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పర్చాక బిజెపి పరిస్థితిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. మోడీ 3.0 అంటూ ఎంత హంగామా చేసినా దాచేయడం సాధ్యం కాదు. మారిన పరిస్థితికి ప్రస్ఫుటమైన ప్రతిబింబమే ఈనాటి హర్యానా పరిణామాలు. అందుకనే ఎలాగైనా హర్యానా సర్కారును చేజిక్కించుకోవాలని ఎన్నికల కమిషన్‌ను ప్రభావితం చేసి పోలింగ్ తేదీ పొడిగింపుతోసహా అనేక తప్పుడు పనులకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోంది. ఉన్న మిత్రులు జారిపోకుండా అన్ని రకాల ప్రలోభాలూ ప్రయోగిస్తోంది. హర్యానాలో కుల రాజకీయాలు, 'ఆయా రాం గయా రాం' తరహా ఫిరాయింపులూ చాలాకాలంగా ఉన్నాయి. అవకాశవాద ఎత్తుగడలు పరివార్ శక్తులకు వెన్నతో పెట్టిన విద్యే కదా! కనుక ఎత్తులు, పై ఎత్తులూ నడుస్తున్నాయి. ఫిరాయింపులూ జోరుగానే ఉన్నాయి.

బిజెపి అలా ఆపసోపాలు పడుతుంటే మరోవైపు ప్రతిపక్షం రోజురోజుకూ పుంజుకుంటోంది. కాంగ్రెస్ ఆప్ మధ్య మైత్రీ చర్చలు సానుకూలంగా సాగుతున్నాయి. ఇటీవలి సాధారణ ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకొని బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ఇండియా వేదిక పార్టీల మధ్య సమన్వయం పెంపునకు కృషి జరుగుతోంది. తాజాగా ప్రముఖ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా చేరికతో హర్యానాలో కాంగ్రెస్ మరింత బలపడుతోంది. ఉపసంహరణల ఘట్టం ముగియకముందే, బిజెపితో ముఖాముఖీ పోటీ జరిగే పరిస్థితి నెలకొంటుందన్న ఆశావహ వాతావరణం రూపుదిద్దుకుంటోంది. అయితే ఇందుకు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ పటిష్ట చర్యలు తీసుకోవాలి. తన గురుతర బాధ్యతను నిర్వర్తించాలి. బిజెపియేతర పార్టీలతో చర్చల్లో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఎంతో అవసరం. మరోవైపున పంజాబ్ హర్యానా రైతులు ఢిల్లీ సరిహద్దున ఉద్యమ పునరుద్ధరణ బిజెపి పట్ల మరింత వ్యతిరేకత పెంచుతుంది. అన్ని వైపులనుండి వ్యతిరేక పవనాలు 'ఇంతింతై వటుడింతై...' అన్న చందంగా తీవ్రమై టోర్నెడోగా మారి కాషాయ కూటమిని ఇంటికి పంపే సూచనలు ప్రస్ఫుటమవుతున్నాయి.

మహనీయుల మాట



ఏం జరుగుతున్నదో బిగ్గరగా చెప్పడమే
ఎవరైనా ఎప్పుడైనా చేయగల
అత్యంత విప్లవాత్మకమైన పని.
- రోజా లగ్జంబర్గ్,
మార్క్సిస్టు సిద్ధాంతకర్త.

అస్సాం ముఖ్యమంత్రిని తొలగించాలి

వ్యాఖ్య

> ముస్లింలపై విద్వేషం పెంచే తన ప్రచారకాండలో హిమంత బిశ్వ శర్మ అన్ని హద్దులూ దాటేశారు. దేశీయకు వ్యతిరేకంగా బయటివారు అనే తన విభజన రాగంలోనూ ఆయన హద్దు మీరారు. మతపరమైన మైనార్టీలను బయటివారు అంటూ ముద్ర వేస్తూ వారిపైన ఏదో ఒక విశృంఖల ఆరోపణ చేయకుండా ఒక్క రోజు కూడా గడవడం లేదు. ఆయన పనిగట్టుకుని చేస్తున్న విభజన రాజకీయ ప్రసంగాల చిచ్చు ప్రజల్లో కొన్ని తరగతుల ప్రజలను రెచ్చగొడుతున్నది. మైనారిటీలకు వ్యతిరేకంగా హింసాత్మక వాతావరణానికి దారితీస్తున్నది. లైంగిక పరమైన దాడులకు సంబంధించిన రెండు కేసులలో వ్యవహరించిన తీరు ఇందుకు నిదర్శనంగా వుంది.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

అస్సాంలో పరిస్థితి ఎప్పటికప్పుడు దిగజారిపోతున్నది. కొన్ని వర్గాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలూ, ప్రజలను మత ప్రాతిపదికన దురభిమాన తరహాలో విభజించేందుకు కొన్ని ధోరణులూ ఇందుకు కారణమవుతున్నాయి. ప్రస్తుత ఈ పరిస్థితులకు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం మాత్రమే పూర్తి బాధ్యత వహించవలసి వుంటుంది. ముస్లింలపై విద్వేషం పెంచే తన తన ప్రచారకాండలో హిమంత బిశ్వ శర్మ అన్ని హద్దులూ దాటేశారు. దేశీయకు వ్యతిరేకంగా బయటివారు అనే తన విభజన రాగంలోనూ ఆయన హద్దు మీరారు. మతపరమైన మైనార్టీలను బయటివారు అంటూ ముద్ర వేస్తూ వారిపైన ఏదో ఒక విశృంఖల ఆరోపణ చేయకుండా ఒక్క రోజు కూడా గడవడం లేదు. ఆయన పనిగట్టుకుని చేస్తున్న విభజన రాజకీయ ప్రసంగాల చిచ్చు ప్రజల్లో కొన్ని తరగతుల ప్రజలను రెచ్చగొడుతున్నది. మైనారిటీలకు వ్యతిరేకంగా హింసాత్మక వాతావరణానికి దారితీస్తున్నది. లైంగిక పరమైన దాడులకు సంబంధించిన రెండు కేసులలో వ్యవహరించిన తీరు ఇందుకు నిదర్శనంగా వుంది.

శివసాగర్ పట్టణంలో మార్వారీ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పదిహేడేళ్ల అమ్మాయిపై చేసిన దాడి ప్రజ్వలనకు దారితీసింది. బయటివారిపై కొన్ని సంస్థలు బెదిరింపులకు పాల్పడ్డాయి. నేరస్తులపై చర్య తీసుకోవాలని కోరడానికి బదులు మొత్తం మార్వారీ వర్గాన్ని ఈ నేరానికి బాధ్యులైనట్టు నిందాప్రచారం సాగింది. ఎగువ అస్సాంలో అస్సామీ యేతర వ్యాపార వర్గం మొత్తానికి వ్యతిరేకంగా పెద్ద నిసనగా మారింది. చివరకు శివనగర్‌లో ఆ వర్గం ప్రతినిధులు రాష్ట్ర కేబినెట్ మంత్రి, పోలీసు సూపరిండెంటు సమక్షంలో మోకాళ్లపై వంగి క్షమాపణలు చెప్పాలని ఒత్తిడి చేసి చెప్పించే పరిస్థితికిది దారి తీసింది. నాగాన్ జిల్లాలో ముగ్గురు ముస్లిం యువకులు పద్నాలుగేళ్ల మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఇంతకన్నా తీవ్రమైన పరిస్థితికి దారితీసింది. దీనిపై నిరసనను తూర్పు బెంగాల్ కు చెందిన ముస్లింలు అందరిపైకి మళ్లించి వారిని మియాలు అంటూ అవమానించారు. ఆరెస్సెస్, బిజెపిలకు చెందిన కొన్ని సంస్థలు మియాలకు బెదిరింపులు జారీ చేస్తూ అస్సాం వదిలి పొమ్మని భయపెడుతున్నాయి. మియా వర్గానికి చెందిన నిర్మాణ కార్మికులను విచక్షణా రహితంగా కొట్టిన ఘటన తర్వాత బెంగాలీ మాట్లాడే ముస్లింలు వేలాదిమంది ఎగువ అస్సాం నుంచి పారిపోయే పరిస్థితి ఏర్పడింది.

ఒకవైపునే ముఖ్యమంత్రి

ఈ విషయంలో తాను ఒక వైపునే వుంటాననీ, మియాలు అస్సాంను స్వాధీనం చేసుకోవడాన్ని అనుమతించబోననీ ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ శాసనసభలో ప్రకటించారు. అన్ని రంగాల్లో విఫలమైన తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం ఆయన పూర్తి స్థాయిలో ముస్లిం వ్యతిరేక ప్రచారానికి దిగారు. మహిళల రక్షణలో ఘోరంగా విఫలమవడంతో ఘోరమైన అత్యాచారాలు, హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయి. ఆరు వెనకబడిన తరతులకు ఎస్.టి ప్రతిపత్తి కల్పించాలనే కోర్కె అపరిష్కృతంగానే వుండిపోయింది. భూమిని కాపాడాలనీ, 1971 నుంచి దశాబ్దాలుగా అస్సాంలో వుంటున్న భూమి లేని ప్రజలకు భూ పంపిణీ చేయాలనే డిమాండు కూడా పూర్తిగా ఉపేక్షించబడింది. వరదలు, భూమి కోత సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిటికెన వేలు కదిల్చింది లేదు. నిరుద్యోగం ఎప్పటికప్పుడు పెరుగుతూ పోతున్నది. శర్మ, ఆయన సర్కారు పచ్చి మతతత్వ ప్రచారం ప్రారంభించడానికి ఇదే నేపథ్యం. సరిగ్గా ఇదే. మహిళలపై అత్యాచారాలతో సహా ఈ నేరాల విజృంభణకు అన్ని మతాల వారు వున్నప్పటికీ ముస్లింలపై మాత్రమే నేరస్తులుగా ముద్ర వేసి నిందించడం జరుగుతున్నది. రాజధాని గౌహతిలో కృత్రిమమైన వరదల సమస్యను కప్పిపుచ్చడం కోసం వరద జిహాద్ నినాదాన్ని కనిపెట్టింది కూడా హిమంత శర్మనే

18 ప్రతిపక్షాల విజ్ఞప్తి

ముఖ్యమంత్రి పదవి నిర్వహించడానికి సంబంధించిన రాజ్యాంగ ప్రమాణాలన్నిటినీ హిమంత శర్మ ఉల్లంఘించారు. "ఎలాంటి భయం, పక్షపాతం, ప్రేమ, వ్యతిరేకత లేకుండా రాజ్యాంగం, చట్ట నిబంధనల మేరకు ప్రజలకు అన్ని విధాల న్యాయం చేస్తాన"ని ముఖ్యమంత్రిగా ఆయన చేసిన ప్రమాణాన్ని బాహాటంగా ఉల్లంఘించారు. శాసన సభ లోపలా వెలుపలా ముఖ్యమంత్రి ఉవాచలు ఈ అధికార ప్రమాణాన్ని వమ్ము చేసేలా వున్నాయి. రాజకీయ రాజ్యాంగ నైతికతను ఆయన అవమానకరమైన రీతిలో తొక్కిపారేశారు.

అందువల్లనే ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను పదవి నుంచి తొలగించవలసిందిగా కోరుతూ 18 ప్రతిపక్ష పార్టీలు ఆగష్టు 29న అస్సాం గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి ఒక మెమోరాండం సమర్పించాయి. మత విద్వేషాన్ని వ్యాపింప చేస్తున్నందుకు, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తున్నందుకు ఆయనను డిస్మిస్ చేయాలని ఆమెను కోరాయి. పదవీ ప్రమాణాన్ని రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఒక ముఖ్యమంత్రిపై చర్య తీసుకోదగిన సందర్భమంటూ ఏదైనా వుందంటే ఇంతకన్నా మరొకటి వుండబోదు.

(సెప్టెంబరు 4 'పీపుల్స్ డెమోక్రసీ' సాంపాదకీయం)

మానసిక ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం

సమస్య

మానసిక ఆరోగ్యం అనేది చాలా కాలంగా పౌర సమాజం విస్మరిస్తున్న నిశ్శబ్ద సంక్షోభం. పని ప్రాంతంలో మెంటల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ కోషెంట్ అనేది ఉండాలి. 2023 నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే ప్రకారం కార్పొరేట్ భారతదేశంలో 42 శాతం నిరాశ లేదా ఆందోళన రుగ్మతలతో బాధ పడుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. డిప్రెషన్‌తో బాధపడుతున్న ముగ్గురిలో ఇద్దరు ఇప్పటికీ పనిలో లేదా కొత్త ఉద్యోగాల కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది మందిలో ఒకరికి మాత్రమే ఎంప్లాయీ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. భారత దేశంలో కేవలం వెయ్యికి పైగా నమోదిత కార్పొరేట్ సంస్థలలో నిర్మాణాత్మక ఎంప్లాయీస్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఈ సర్వే ప్రకారం మన శ్రామిక శక్తిలో దాదాపు సగం మంది మానసిక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో అర్థం చేసుకోవాలి. కార్యాలయంలో మానసిక ఆరోగ్యానికి కారణమయ్యే అంశాలు గుర్తించాలి.

నిమ్ హన్స్ 2022-23 సర్వే ప్రకారం, దాదాపు 18 శాతం భారతీయ పెద్దలు ఏదో ఒక రకమైన మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నారు. దీని ప్రకారం దేశంలో 21 కోట్ల కంటే ఎక్కువ మంది ఈ సమస్యలతో బాధ పడుతున్నారు. కొద్దిమందికి మాత్రమే అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. భారతదేశంలోని 80 శాతం పైగా ప్రభుత్వ ఆసుపత్రులకు మానసిక వైద్యులు లేరు. చాలా మంది భారతీయ మానసిక వైద్యులు మెరుగైన అవకాశాల కోసం విదేశాలకు వెళ్లేందుకు మొగ్గు చూపడం ఇందుకుగల ప్రధాన కారణాలలో ఒకటి. 145 కోట్ల కంటే ఎక్కువ జనాభా ఉన్న దేశంలో కేవలం 9,000 కంటే తక్కువ మంది మానసిక వైద్యులు ఉన్నారు.

మానసిక అనారోగ్యం భారతదేశంలో ఎక్కువగా నిషిద్ధ అంశంగా కొనసాగుతోంది. మానసిక వికలాంగత అంటే బుద్ధి మాంద్యతే కాకుండా ఇతర మానసిక అస్వస్తత కూడా. బుద్ధిమాంద్యం అంటే ఒక వ్యక్తి మానసికంగా అసంపూర్తిగా ఎదగడం లేదా ఎదుగుదల ఆగిపోవడంతో ప్రత్యేకంగా అతి తక్కువ తెలివితేటలు కలిగి ఉండటం. ఒక వ్యక్తి 40 శాతానికి పైన వైకల్యం కలిగి ఉన్నట్లుగా మెడికల్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడం. మెడికల్ బోర్డు ప్రతి నెల నిర్ణీత సమయాల్లో జిల్లా వైద్యశాలలో సమావేశమై సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తుంది. ప్రతి జిల్లాలో ప్రభుత్వ పథకాలను అమలుపరిచే నిమిత్తం సహాయ సంచాలకుల కార్యాలయం పనిచేస్తుంది.

భారతీయులు కొంత వరకు మానసిక రుగ్మతలతో బాధ పడుతున్నారని డబ్ల్యు.హెచ్.ఓ అంచనా వేసింది. ఈ సంవత్సరం చివరి నాటికి భారతదేశంలో సుమారు 20 శాతం మంది మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని అంచనా. ప్రపంచ ఆరోగ్య లెక్కలను చూస్తే 5.6 కోట్ల భారతీయులు నిరాశతో బాధపడుతున్నారు. 3.8 కోట్ల మంది భారతీయులు ఆందోళన రుగ్మతలతో బాధపడుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో ఆరోగ్యం, సామాజిక, మానవ హక్కులు, ఆర్థిక పరిణామాలపై మానసిక రుగ్మతల భారం పెరుగుతూనే ఉంది. పురుషుల కంటే ఎక్కువ మంది మహిళలు దీని బారిన పడుతున్నారు. నిరాశ, నిస్పృహ, బాధ, ఆనందం కోల్పోవడం, ఆత్మ విశ్వాసం కోల్పోవడం, నిద్ర లేమి, ఆకలి, అలసట, ఏకాగ్రత లేకపోవడం వంటివి ఈ మానసిక రుగ్మతలు కారణాలు.

నిరాశ (డిప్రెషన్), బైపోలార్ డిజార్డర్, మనోవైకల్యం (స్కిజోఫ్రెనియా), సైకోసెస్, చిత్తవైకల్యం, ఆటిజం వంటివి మానసిక రుగ్మతలు. నిరాశ, నిస్పృహ వంటి వాటికి ఆరోగ్య పరంగా, సామాజికంగా బయట పడటానికి ప్రజలకు అవకాశం ఉన్నది. మానసిక ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక 2020-2023 ప్రజలందరికీ ఆరోగ్యాన్ని సాధించడంలో పూర్తిగా విఫలమైంది.

మానసిక రుగ్మతలతో బాధపడుతూ నిరాశ్రయులుగా ఎవరైనా కనపడితే మనోబంధు దృష్టికి తీసుకు రావాలి. స్థానిక అధికారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో వారిని ఆస్పత్రిలో చేర్పించి స్వస్థత చేకూరిన తర్వాత వారి కుటుంబాలకు చేరుస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరాశ్రయులుగా సంచరించే ఒక్క మానసిక రోగి కూడా లేకుండా అందరినీ ఆసుపత్రి లేదా షెల్టర్ హోమ్‌లో చేర్పించే కార్యక్రమంలో పౌర సమాజం భాగస్వామ్యం కావాలి. ఈ యజ్ఞంలో స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛంద సేవకులు, నిర్వాసితుల సంక్షేమ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలి.

- డా॥ ఎం. సురేష్‌బాబు,
సెల్ : 9989988912

కవిత్వం

కన్నీటి సంద్రం

ఒక్కొక్క చినుకు చుక్క
చిటపటల శబ్దం
పటపటమనగానే
నేలకొరిగిన తీరం.
ఆ పట్నం
ఒక కన్నీటి సంద్రం
అశ్రు ధారల వాగులో
కొన్ని వేల జీవితాలు
మునకలేస్తూ
ఊపిరాడక మాయం.
కూలిన గోడలు
అసువులు బాసిన
కొన్ని బతుకు చిత్రాలు
మరపురాని
శిథిల దృశ్యాలు.
కొట్టుకుపోయిన
కొన్ని దేహాలు
ముక్కలైపోయిన
జీవన సౌందర్యాలు
చెట్ల మొదళ్ళు విరిగి
గంగపాలు.
ఇరుక్కుపోయి
హాహాకారాల ఆర్తనాదాలు
అర్థించే చేతులు
కడుపు కాలే
ఆకలి రోదనలు.
ఆ చినుకు చుక్క
ముక్కలు ముక్కలుగా
విడిపోతూ వచ్చి
గుండెకు గుచ్చుకున్నాక
ఒక విలయ తాండవం.
ఆ ఉరుములు
మృత్యు మృదంగాలై
ఏడ్పు రాగానికవి
ఒక శృతిలయ శబ్దాలు
ఒరిగిపోయిన శరీరాలు.
ముంపు ప్రాంతం
ఒక కన్నీటి సంద్రం
జీవన నావలు
తిరగబడిన ప్రదేశం.

- నరెద్దుల రాజారెడ్డి,
సెల్: 9666016636

మీ రచనలను
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

సోషలిజం పట్ల ఆస్ట్రేలియా యువత సానుకూలత!

అంతర్జాతీయం

ఎం.కె.ఆర్

అక్కడేమీ ప్రభావితం చేసే విధంగా కమ్యూనిస్టు పార్టీ లేదు, పురోగామి ఉద్యమాలూ లేవు. వాటి పట్ల వ్యతిరేకత ఉన్న పాలకవర్గం, మీడియాదే ఆధిపత్యం. కమ్యూనిస్టులు కూడా కొన్ని పత్రికలు, వెబ్‌సైట్లు నడుపుతున్నప్పటికీ వాటి ప్రభావం పరిమితమే. అయినా ఆస్ట్రేలియాలో యువత సోషలిజం పట్ల సానుకూలత చూపుతున్నట్లు తాజా సర్వే వెల్లడించింది. అభివృద్ధి చెందినట్లు చెబుతున్న దేశాలన్నింటా జనం ప్రత్యేకించి యువత పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల విముఖత చూపుతున్నారు. 2024 జూన్ 24న 'యుగవ్' అనే సంస్థ ఆస్ట్రేలియాలో జరిపిన సర్వేలో 18-24 ఏళ్ల మధ్య యువతలో 53 శాతం మంది సోషలిజం పట్ల సానుకూలత చూపగా తటస్థంగా 25 శాతం, పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలత వెల్లడించిన వారు 22 శాతం ఉన్నట్లు తేలింది. అదే మొత్తం అన్ని వయసుల వారిలో అలాంటి అభిప్రాయాలు వెల్లడించిన వారు 27-42-31 శాతాల చొప్పున ఉన్నారు. 2019 అక్టోబరులో 'యుగవ్' ప్రశ్నలకు 28 శాతం మంది ఆస్ట్రేలియన్లు తమకు సోషలిజం అంటే ఏమిటో తెలియదని చెప్పగా 13 శాతం మంది ఆ వ్యవస్థ కలుపుగోలుతనంతో ఉంటుందని చెప్పారు. సోషలిజాన్ని నిర్వచించమని అడిగిన ప్రశ్నకు అమెరికా యువత 60 శాతం మంది సరైన సమాధానం చెప్పగా ఆస్ట్రేలియన్లు 30 శాతమే ఉన్నారు. అలాంటి యువత 2024లో 53 శాతం మంది సానుకూలత చూపటాన్ని గమనించాలి. దీని అర్థం వారందరికీ సోషలిజం అంటే పూర్తిగా తెలిసిందని కాదు. సోషలిజం అంటేనే అణచివేత అని భావించిన స్థితి నుంచి బయటపడి "సోషలిజం" తాము జీవిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థ కంటే మెరుగ్గా ఉంటుందనే అభిప్రాయం ఏర్పరుచుకోవటాన్ని ఇక్కడ గమనించాల్సిన, ఆహ్వానించాల్సిన అంశంగా చూడాలి. వీరి శాతం ఏటేటా పెరుగుతున్నది. 'యుగవ్' 2019 అక్టోబరులో "కమ్యూనిజం బాధితులు" పేరుతో ఏర్పడిన ఒక సంస్థ తరఫున అమెరికా, ఆస్ట్రేలియాల్లో సర్వే చేసింది. యువతలో సోషలిజం అంటే సమ్మతి లేదా ఆదరణ పెరుగుతున్నదని ఆ సర్వేలో తేలినట్లు ప్రకటించింది. ఇదంతా ఎప్పుడు? సోషలిజంలో అణచివేస్తారు, భావ ప్రకటన స్వేచ్ఛ ఉండదు, భవిష్యత్ లేదు, అది విఫలమైంది అని ప్రచారం పెద్ద ఎత్తున జరుపుతున్న తరుణంలోనే అన్నది గమనించాలి. ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో కమ్యూనిస్టు వ్యతిరేకతను పెద్ద ఎత్తున రెచ్చగొట్టిన పరిణామాలను చూసిన పాత తరం వారిలో ఉన్న వ్యతిరేక భావం యువతరంలో లేదని ఆ సర్వేలో తేలింది. ఇప్పుడు కమ్యూనిజానికి వ్యతిరేకంగా తక్కువ ప్రచారం జరుగుతోందా? కానే కాదు, ఏ మాత్రం తగ్గలేదు.

> 'యుగవ్' అనే సంస్థ ఆస్ట్రేలియాలో జరిపిన సర్వేలో 18-24 ఏళ్ల మధ్య యువతలో 53 శాతం మంది సోషలిజం పట్ల సానుకూలత చూపగా తటస్థంగా 25 శాతం, పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలత వెల్లడించిన వారు 22 శాతం ఉన్నట్లు తేలింది. అదే మొత్తం అన్ని వయసుల వారిలో అలాంటి అభిప్రాయాలు వెల్లడించిన వారు 27-42-31 శాతాల చొప్పున ఉన్నారు.

తాజా సర్వే జరిగిన నేపథ్యాన్ని చూస్తే అనేక దేశాల్లో యువత సోషలిజం గురించి అధ్యయనం చేయటంతో పాటు నయా ఫాసిస్టు, మితవాద శక్తులు తమ సమస్యలకు పరిష్కారం చూపగలవేమో అన్న భ్రమలతో అటువైపు కూడా మొగ్గుతున్నారు. ఫ్రాన్సులో, తాజాగా జర్మనీలోని తూర్పు ప్రాంతంలో జరిగిన ఒక రాష్ట్ర ఎన్నికల్లో పచ్చి మితవాదులు పెద్ద పార్టీగా అవతరించారు. జీవన ఖర్చు పెరగటం, గృహ సంక్షోభం ఆస్ట్రేలియన్ యువతను సోషలిజం గురించి ఆలోచింప చేస్తున్నదని తేలింది. జనాభాలో 18-34 ఏళ్ల వయస్సు వారిలో 41 శాతం మంది సోషలిజాన్ని సమర్థించగా, 35కు పైబడిన వారిలో 21 శాతం మంది ఉన్నారు. అదే వయసులో ఉన్నవారు పెట్టుబడిదారీ విధానాన్ని 34 శాతమే సమర్థించినట్లు విశ్లేషణలో తేలింది. యువత సోషలిజం వైపు ఎందుకు మొగ్గుతున్నారన్న ప్రశ్నకు యుగవ్ డైరెక్టర్ పాల్ స్మిత్ మాట్లాడుతూ యువతరం ఎంతో భిన్నమైన ఆర్థిక పరిస్థితిని చవిచూస్తున్నారని, 2008 ద్రవ్య సంక్షోభం తరువాత శ్రామికశక్తిలో చేరిన యువత అసంతృప్తికి లోనై సోషలిజం వైపు మొగ్గుతున్నట్లు చెప్పాడు. పెద్ద తరాలు మంచివేతనాలతో కూడిన జీవితాలను గడపగా యువతకు అలాంటి హామీ లేదని, విద్య, గృహాలకు ఎక్కువగా చెల్లిస్తున్నారని అన్నాడు. ఒక స్థిరమైన ఉపాధి లేకపోవటం, తాత్కాలిక పనివారిని తీసుకొనే వాతావరణం ఎక్కువగా ఉండటంతో వారసత్వంగా వచ్చినవి ఉంటే తప్ప అద్దె ఇళ్లలో నివసించలేని స్థితి ఏర్పడింది. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. గాజా వంటి చోట్ల జరుగుతున్న దారుణాలను సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నవారు పెట్టుబడిదారీ విధానం యుద్ధాలను ప్రోత్సహించటం ఎందుకని ప్రశ్నలు సంధించటం పెరిగింది. ఆస్ట్రేలియాలో పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు 64 శాతం మంది సోషలిజాన్ని అభిమానించగా, లేబర్ పార్టీ 31, సంకీర్ణ కూటమి మద్దతుదార్లలో కేవలం 12 శాతమే ఉన్నారు. కార్పొరేట్ల లాభాల కంటే జనం ప్రయోజనాలు, భూగోళాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు పెరుగుతున్నారు.

యువతలో ఎందుకీ మార్పు? కమ్యూనిజం విఫలమైందని ప్రచారం జరిగిన చోటే పెట్టుబడిదారీ విఫలమైందని ఆ విధాన గట్టి సమర్థకుడైన థామస్ పికెట్టి వంటి వారు సాధికారికంగా స్పష్టం చేసిన తరువాత యువత ఆలోచించకుండా ఎలా ఉంటుంది? సోషలిస్టు చైనా, వియత్నాం నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులనే నిత్యం వాడుతున్నపుడు ఆ వస్తువులను మన దేశంలో ఎందుకు తయారు చేసుకోలేకపోతున్నాం అని ఎక్కడికక్కడ యువత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు లేరు. 1995-2010 మధ్య జన్మించిన వారిని జడ్ తరం అని పిలుస్తున్నారు. వీరిని సోషలిజం (ఆకర్షిస్తున్నదని) కవ్విస్తున్నదని కొందరు వర్ణించారు. ముఖ్యంగా అమెరికాలో ఈ ధోరణి కనిపిస్తోంది. అనేక మంది మేం సోషలిస్టులం అంటూ గర్వంగా చెప్పుకుంటున్నారు. ఒకవైపు అమెరికాలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం ఇప్పటికీ పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉంది. అయితే అక్కడ దిగజారుతున్న ఆర్థిక పరిస్థితులు యువతను ఆలోచింపచేస్తున్నాయి. కమ్యూనిజం, సోషలిజం గురించి వక్రీకరణలు కొనసాగుతున్నప్పటికీ టీచర్లు బోధిస్తున్న అంశాలలో డెన్మార్క్, నార్వే వంటి చోట్ల స్కాండినేవియన్ సోషలిజం గురించి చెబుతున్న అంశాలు వారిని ఆకర్షిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. అమెరికా కంటే అక్కడి పరిస్థితి మెరుగ్గా ఉన్నందున అలాంటి సోషలిజాన్ని ఎందుకు అమలు చేయకూడదనే ప్రశ్నకు సరైన సమాధానం వారికి దొరకటం లేదు. అయితే ఆ దేశాల్లో ఉన్న జనాభా మొత్తం కూడా అమెరికాలో ఒక రాష్ట్రంలో ఉన్నవారికి సమానమని. 30 కోట్ల మందికి సోషలిజాన్ని అమలు చేయటం, దీర్ఘకాలం కొనసాగించటం సాధ్యం కాదని మాత్రమే చెప్పటం వారికి సంతృప్తిని కలిగించటం లేదు. ఆయా దేశాల జిడిపితో పోలిస్తే అమెరికా జిడిపి ఎక్కువగా ఉన్నపుడు ఎందుకు సాధ్యం కాదు?

మొత్తం మీద చెప్పాలంటే సోషలిజం గురించి ఆసక్తి కనపరుస్తున్న యువతను దారి మళ్లించేందుకు అక్కడి కమ్యూనిస్టు వ్యతిరేకులు నానా పాట్లు పడుతున్నారు. వారి జీవితానుభవం నుంచే అలాంటి ఆసక్తి కలుగుతున్నదని సామాజిక మాధ్యమం, మీడియా తప్పుదారి పట్టిస్తున్నదని, వ్యక్తిగత స్వార్థం యువతలో పెరిగిందని, దేశం ఏమైనా ఫర్వాలేదన్నట్లుగా తయారవుతున్నారని పెడబొబ్బలు పెడుతున్నారు. దీనికి తమను తామే నిందించుకోవాలంటున్నారు. అందరికీ ఆరోగ్య రక్షణ కావాలన్న డిమాండ్‌కు యువత మద్దతు ఇవ్వటానికి మేధావుల సైద్ధాంతిక బోధన కారణం కాదని, పెరుగుతున్న ఖర్చు, బీమా సౌకర్యం లేకపోవటమే అంటున్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లుగానే వాస్తవాలు, జీవిత అనుభవాల నుంచి పక్కదారి పట్టించాలంటే కుదరదు.

అనేక దేశాల్లో ఇప్పుడు సోషలిజాన్ని యువత కోరుకోవటానికి పెట్టుబడిదారీ వ్యవస్థలలో వారి కలలు కల్లలు కావటమే కారణం. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారంతో జనాల బుర్రలు నిండటం తప్ప కడుపు నిండదని తేలిపోయింది.

కొల్లేరు ఉగ్రరూపం

ఏలూరు-కైకలూరు రహదారిపై చిన ఎడ్లగాడి, పెద్ద ఎడ్లగాడి మధ్య ప్రవహిస్తున్న వరద నీరు

జలదిగ్బంధంలో లంక గ్రామాలు
ఏలూరు-కైకలూరు రోడ్డుపైకి పోటెత్తిన వరద
చేపల చెరువులకు భారీ నష్టం

ప్రజాశక్తి- యంత్రాంగం

వరుస తుపాన్ల ప్రభావం, ఎగువ నుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో కొల్లేరు ఉగ్రరూపం దాల్చింది. ఏలూరు జిల్లాలో చిన్నఎడ్లగాడి, పెదఎడ్లగాడి పరిసర ప్రాంతాలతోపాటు ఏలూరు-కైకలూరు రహదారిపైకి వరద నీరు చేరింది. లంక గ్రామాలను వరద చుట్టేసింది. వరద మరింత పెరిగితే ఊళ్లపై విరుచుకుపడే ప్రమాదం ఉండడంతో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఏలూరు-కైకలూరు రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పెనుమాక, ఇంగిలిపాక, నందిగామ లంక, కొవ్వాడ లంక, నుచ్చుమిల్లి, మానూరు, కలకుర్రు, మణుగూలూరు గ్రామాలకు వరద పోటెత్తింది. దీంతో, కొల్లేరువాసులు బిక్కుబిక్కుమంటున్నారు. సాధారణ రోజుల్లో కొల్లేరులో సగటున రెండు మీటర్ల నీటిమట్టం ఉంటుంది. శుక్రవారం ఉదయానికి ఇది 3.30 మీటర్లకు చేరింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2020 అక్టోబరులో కొల్లేరు ఉగ్రరూపం దాల్చి సమీప గ్రామాలను ముంచెత్తింది. అప్పట్లో గరిష్ఠ నీటిమట్టం 3.50 మీటర్లుగా నమోదైంది. అంటే, నీటిమట్టం ఇంకో 20 సెంటీమీటర్లు పెరిగితే తీర గ్రామాలు ముంపులో చిక్కుకున్నట్లే. మరోపక్క కొల్లేరులోకి నీరు వేగంగా లాగకపోవడంతో దానిలో కలిసే మురుగు కాలువలన్నీ బిగదన్నుతున్నాయి. ప్రస్తుతం చినకాపవరం, ఆలకోడు, తుమ్మకోడు తదితర కాలువల్లో వరద నీరు పలుచోట్ల గట్లను తాకుతూ ప్రవహిస్తోంది.

గోదావరి, శబరి స్వల్పంగా తగ్గుముఖం

గురువారం వరకూ ఉప్పొంగి ప్రవహించిన గోదావరి, శబరి, ఇతర కొండవాగులు శుక్రవారం ఉదయం నుంచి తగ్గుముఖం పట్టారు. అయినా, అల్లూరి జిల్లాలోని ముంపు మండలాల ప్రజలను మాత్రం భయం వెంటాడుతూనే ఉంది. వారం రోజులపాటు గోదావరి ప్రవాహం తగ్గుతూ.. పెరుగుతూ ఉండొచ్చని సిడబ్ల్యుసి అధికారులు చెబుతుండడంతో విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక మండలాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. చింతూరు వద్ద శబరి 26 అడుగులుగా నమోదైంది. విఆర్.పురం మండలంలోని రహదారులు పలుచోట్ల ఇంకా ముంపు నుంచి బయటపడలేదు. చింతూరు మండలంలో మల్లెతోట గ్రామాన్ని చుట్టుముట్టిన వరద క్రమేపీ తగ్గుతోంది. సోకులేరు వాగు ఉధృతి పూర్తి స్థాయిలో తగ్గకపోవడంతో విఆర్.పురం, చింతూరు రహదారి జలదిగ్బంధంలోనే ఉంది. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కివ్వాకలో మిర్చి నాట్లు నీట మునిగాయి. వేలేరుపాడు మండలంలో వరద ప్రభావం కొనసాగుతోంది. 20 గ్రామాలకు రాకపోకలు నిల్చిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కాటన్ బ్యారేజీ వద్ద కొనసాగున్న 1వ ప్రమాద హెచ్చరిక

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం రాత్రి తొమ్మిది గంటలకు 41.50 అడుగులకు తగ్గింది. దీంతో, అక్కడ మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహం నిలకడగా ఉంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. 12.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. బ్యారేజీ 175 గేట్లను పైకిలేపి 10,36,440 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాలువలకు సాగు, తాగు నీటి అవసరాల నిమిత్తం 2,300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. వరద నేపథ్యంలో రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన రెండు పునరావాస కేంద్రాలు కొనసాగుతున్నాయి. రాజమహేంద్రవరంలోని గోదావరి నది మధ్యలో ఉన్న బ్రిడ్జిలంకకు చెందిన 108 మందిని, కేతావారి లంకకు చెందిన 120 మందిని అధికారులు ఈ పునరావాస కేంద్రాలకు తరలించారు.

కొనసాగుతున్న సహాయక చర్యలు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, విజయవాడ, ఇబ్రహీంపట్నం

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లను అందిస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా విజయవాడ నగరపాలక సంస్థతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది సిబ్బంది పారిశుధ్య చర్యలను వేగవంతం చేశారు. వైద్య, ఆయుష్ విభాగం వారు మందులు పంపిణీ చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంచార రైతు బజార్లను ఏర్పాటు చేసి కూరగాయలు అందజేస్తున్నారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యాన బియ్యం పంపిణీ సాగుతోంది. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. బాధితులకు పాలు, పండ్లు, ఇతర నిత్యావసరాలను అధికార యంత్రాంగం అందజేస్తోంది.

సహాయం కోసం వరద బాధితుల ఆందోళన

బాధితులకు ఆహారం, నీరు సరిగా అందని పరిస్థితి నెలకొంది. విజయవాడలోని పలు ముంపు ప్రాంతాల్లో ఆకలి కేకలతో బాధితులు రోడ్డెక్కుతున్నారు. 'మా ఆకలి తీర్చండి... న్యాయం చేయండి' అంటూ ఆందోళనలకు దిగుతున్నారు.

వరద బాధితులకు సాయం అందించడానికి దాతలు పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, మంచినీటి బాటిళ్లు భారీ వాహనాల్లో తీసుకొస్తున్నా వాటి పంపిణీలో సమన్వయలేమి స్పష్టంగా కనిపిస్తోంది. సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్ వద్ద దాతలు తీసుకొచ్చిన ఆహారం, నీటి ప్యాకెట్లు, బాటిళ్లు ఎక్కువ మొత్తం పంపిణీ అయిపోతోంది. శివారు ప్రాంతాల్లోని ప్రజలకు అందడం లేదు. పెద్ద మొత్తంలో ఆహార పదార్థాలు తీసుకొస్తున్న దాతల వాహనాల్లోని సహాయాన్ని క్రమపద్ధతిలో ప్రాంతాల వారీగా పంపిణీ చేయడంలో వైఫల్యం కనిపిస్తోంది. ఈ క్రమంలోనే పలు ప్రాంతాల్లో దాతలు ఇచ్చిన ఆహార ప్యాకెట్లు వృథాగా పారవేసిన దృశ్యాలు దర్శనమిస్తున్నాయి.

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదవబడింది. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, బ్యాంక్ అధీకృత అధికారి స్వాభావిక స్వాధీనం చేసుకొని బకాయి వసూలు చేసుకొనుటకు క్రింద ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు "ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదిన అమ్ముటకు నిర్ణయించడమైనది.

1	**రుణగ్రహీతల వివరాలు: 1) ప్రధాన రుణగ్రహీత: బొర్రా రామ్మోహన రెడ్డి** తండ్రి : బి. రామమూర్తి రెడ్డి. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023 బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.46,14,948/- మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: 01-2213-009159లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి వివరణ: డోర్ నెం.43-129-7, ప్లాట్ నెం.3261, అజిత్ సింగ్ నగర్, కె.ఎల్.రావు రోడ్, విజయవాడ. అసెస్‌మెంట్ నెం.1073059606 (పాత అసిస్ట్ నెం.139498) మరియు బ్లాక్ నెం.129 మరియు విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద. (G+1) సర్వే నెం.17Pలో 133.5 చ.గజాల విస్తీర్ణంలో భవనం. **హద్దులు:** తూర్పు:- ప్లాట్ నెం.3262, దక్షిణం:- MPL రోడ్, వెస్ట్:- MPL రోడ్, ఉత్తరం:- ప్లాట్ నెం.3260. **రిజర్వు ధర : రూ. 45,00,000/- (అక్షరాల నలభై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.4,50,000/- (అక్షరాల నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.08-10-2024, ఉ॥11:00గం॥లకు.
2	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: గూడూరు గురవరెడ్డి,** తండ్రి : జి. సుబ్బారెడ్డి. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023 బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.41,35,658/- మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: 01-2213-009599లో. **ఆస్తి వివరణ:-** D.No.48-18-5/3A, ఫ్లాట్ No.302, నాగార్జున టవర్స్. ఆయుష్ హాస్పిటల్ రోడ్, నాగార్జున నగర్, కరెన్సీ నగర్, Vjw. గుణదల సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నెం.1073200307 (పాత అసెస్‌మెంట్ నెం.627791). గుణదలలోని సర్వే నెం.325/1లో 701.81 చదరపు గజాలలో 65 చదరపు గజాల UDSతో ఫ్లాట్. 3-BHK ఫ్లాట్ 2వ అంతస్తులో ప్లింట్ ఏరియా 1400 SFT, కామన్ ఏరియా 200 SFT మరియు పార్కింగ్ ఏరియా 120 SFT. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు:- ఇతరుల ఆస్తి, దక్షిణం:- మున్సిపల్ రోడ్, వెస్ట్:- 100-0 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం:- చనుమోలు అప్పారావు **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు:- ఓపెన్ టు స్కై, దక్షిణం:- కారిడార్ & మెట్లు, పశ్చిమం:- ఓపెన్ టు స్కై, ఉత్తరం:- ఓపెన్ టు స్కై. **రిజర్వు ధర : రూ. 4,00,000/- (అక్షరాల నాలుగు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.40,000/- (అక్షరాల నలభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.07-10-2024, ఉ॥11:00గం॥లకు
3	**రుణగ్రహీతల వివరాలు: 1) మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: గుండాల కనకరాజు అలియాస్ యర్రమల కనకరాజు, 1) కొడుకు: యర్రమల పాల్ 2) కూతురు : యర్రమల సాయి కీర్తన. డిమాండ్ నోటీసు తేదీ:** 01/10/2023 బకాయి మొత్తం ది.30.09.2023 నాటికి రూ.71,47,829/- మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: 01-2213-004612లో. **ఆస్తి వివరణ:** డోర్ నెం.20-6/7-226, 7వ లైన్, రామలింగేశ్వర పేట, విజయవాడ-3. అసెస్‌మెంట్ నెం. 144336. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద. Doc No.1305/1967 MODT నెం.6273/2010. సర్వే నెం.104/2లో 202 చదరపు గజాలలో (ఉన్నవి) 86 చదరపు గజాల UDSతో (G+2) గ్రూప్ హౌస్‌లో 3-పోర్షన్‌తో గ్రౌండ్ ఫ్లోర్. **హద్దులు:** తూర్పు:- మరుపిళ్ల చిట్టి, దక్షిణం:- గుండాల పాండు రంగారావు, పశ్చిమం:- బొడ్డపాటి వెంకటప్పయ్య, ఉత్తరం:- ఓఎస్ నెం.108 భూమి. **రిజర్వు ధర : రూ. 22,00,000/- (అక్షరాల ఇరవై రెండు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.2,20,000/- (అక్షరాల రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.09-10-2024, ఉ॥11:00గం॥లకు.
4	**రుణగ్రహీతల వివరాలు: 1) మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: మద్దిపట్ల శాంతి,** భర్త : ఎమ్.ఆదినారాయణ. **డిమాండ్ నోటీసు తేదీ:** 20/11/2023 బకాయి మొత్తం ది.31.10.2023 నాటికి రూ.8,67,051/- మరియు తదుపరి వడ్డీతో సహా. **అజిత్ సింగ్‌నగర్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: 04-2213-002467లో. **ఆస్తి వివరణ:** డోర్ నెం.77-145/3-20 (పాత డోర్ నం.77-145/3-19), ప్లాట్ నెం.3786(భాగం) మరియు 3785(భాగం), 3వ రోడ్డు, చర్చి దగ్గర, సుందరయ్య నగర్, పాయకాపురం, విజయవాడ-15. అసెస్‌మెంట్ నెం.165676 మరియు విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.6538/2006. సర్వే నెం.42P, 43P మరియు 47Pలలోని 67.00 చదరపు గజాల ఆస్తి RCC భవనాన్ని కలిగి ఉంది. **ప్లాట్ నెం.:** 3786(భాగం) మరియు 3785(భాగం) తూర్పు:- ప్లాట్ నెం-3786, దక్షిణం:- రోడ్, వెస్ట్:- ప్లాట్ నెం-3785, ఉత్తరం:- ప్లాట్ నెం-3773. **రిజర్వు ధర: రూ.8,00,000/- (అక్షరాల ఎనిమిది లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.80,000/- (అక్షరాల ఎనభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్‌లో ది.07-10-2024, ఉ॥11:00గం॥లకు.
5	**రుణగ్రహీతల వివరాలు: 1) ప్రధాన రుణగ్రహీత: నల్లక విజయరాజు,** తండ్రి : మురహరిరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 01/06/2023 బకాయి మొత్తం ది.31.05.2023 నాటికి రూ.8,35,965/- మరియు తదుపరి వడ్డీతో సహా. **గుంటూరు బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: 122213000013లో. **ఆస్తి వివరణ:** డోర్ నెం.4-96/2, అసెస్‌మెంట్ నం.142763, రామ్ మందిరం ఎదురుగా, నల్లక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు. సర్వే నెం.118/1, గుంటూరు(R.O) సబ్ రిజిస్ట్రీలో. ఆస్తి యొక్క 181 చదరపు గజాల పరిధిలో భవనం. **హద్దులు:** తూర్పు:- వాగు, దక్షిణం:- నల్లక వెంకటరావు, పశ్చిమం:- ఆములోతు సాంబశివరావు, ఉత్తరం:- 7 అడుగుల వెడల్పు గల్లీ రోడ్డు. **రిజర్వు ధర : రూ.8,00,000/- (అక్షరాల ఎనిమిది లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.80,000/- (అక్షరాల ఎనభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** గుంటూరు బ్రాంచ్‌లో ది.08-10-2024, ఉ॥11:00గం॥లకు.
6	**రుణగ్రహీతల వివరాలు: 1) ప్రధాన రుణగ్రహీత: మోత్రపు విజయ్ కుమార్** తండ్రి: వెంకటేశ్వరరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023 బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.5,83,121/- మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: 022213004864లో. **ఆస్తి వివరణ:-** డోర్ నెం.10-85, అంబేద్కర్ కాలనీ, పాత హరిజనవాడ, పెనమలూరు -521139, కృష్ణా జిల్లా. కంకిపాడు సబ్ రిజిస్ట్రీ పరిధిలో అసెస్‌మెంట్ నెం.2784. సర్వే నెం.238లో 78 చదరపు గజాల విస్తీర్ణంలో RCC భవనం. **హద్దులు:** తూర్పు:- మోత్రపు సరస్వతీరావు, దక్షిణం:- వెలిసెల ఆంథోనీ & ఇతరుల ఆస్తి, పడమర:- మోత్రపు అమ్మయ్య ఉత్తరం:- పంచాయతీ రోడ్డు. **రిజర్వు ధర : రూ. 6,00,000/- (అక్షరాల ఆరు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.60,000/- (అక్షరాల అరవై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.27-09-2024, ఉ॥11:00గం॥లకు.
7	**రుణగ్రహీతల వివరాలు: 1) ప్రధాన రుణగ్రహీత: బూరుగ ఇస్మాయిల్** తండ్రి: లాజర్. **డిమాండ్ నోటీసు తేదీ:** 01/09/2023 బకాయి మొత్తం ది.31.08.2023 నాటికి రూ.15,99,723/- మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: 01-2213-006640లో. **ఆస్తి వివరణ:-** డోర్ నెం. 18-10/1-2, 8వ లైన్, గుంటూరు వారి వీధి, కేదారేశ్వరపేట, విజయవాడ-520003. NTS నెం.15లో 43-51 చదరపు గజాల పరిధిలో టాచ్డ్ హౌస్ (ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలం). మరియు 3*25 అడుగులు మరియు 1-6*30-4 అడుగులు మరియు 3*36 అడుగుల ఉమ్మడి మార్గంలో 25-38 చదరపు గజాల 1/5 UDS. అసెస్‌మెంట్ నెం.425544. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం. 285/2010. సైట్ **హద్దులు:** తూర్పు:- M.కొండ బాబు (11-9 అడుగులు), దక్షిణం:- మీసాల వేద నాయకం (33-4 అడుగులు), పశ్చిమం:- యర్రా కట్ట (11-9 అడుగులు) ఉత్తరం:- బూరుగ జాన్ సునాదర్ మరియు ఉమ్మడి మార్గం (33-4 అడుగులు). **రిజర్వు ధర : రూ. 3,00,000/- (అక్షరాల మూడు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.30,000/- (అక్షరాల ముప్పై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.27-09-2024, ఉ॥11:00గం॥లకు.

అమ్మకానికి సంబంధించిన సమాచారము కొరకు బ్యాంక్ **www.gandhicub.com** నందు లేదా బ్యాంక్ అధీకృత అధికారిని సంప్రదించగలరు.

ది.06-09-2024 **సం/- అధీకృత అధికారి**

మనోహర్‌రెడ్డికి అస్వస్థత

- ఫోన్‌లో పరామర్శించిన జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ మనోహర్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం గుండెకు సంబంధించిన సమస్య తీవ్రం అవడంతో తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్‌లో ఆయన్ను చికిత్స నిమిత్తం చేర్చారు. మాజీ సిఎం జగన్ బెంగుళూరు నుండి ఫోన్‌లో మనోహర్‌రెడ్డిని పరామర్శించారు. ఆందోళన చెందవద్దని పార్టీ యంత్రాంగం అండగా వుంటుందని ధైర్యం చెప్పారు.

భోజనం వడ్డిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

సిపిఎం ఆధ్వర్యాన ఆహార పంపిణీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ, ఇబ్రహీంపట్నం

బుడమేరు వరద ముంపునకు గురైన కాలనీల వద్ద విజయవాడ సింగ్‌నగర్ పైపులరోడ్ జంక్షన్లో సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం నిరంతర ఆహార పంపిణీ కేంద్రం ప్రారంభమైంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడే వంట చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు అల్పాహారం, ఉదయం, రాత్రి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు వందలాది మందికి అక్కడికక్కడే భోజనాలు వండి పంపిణీ చేశారు. వరద ముంపు తగ్గేవరకు ఈ కేంద్రం కొనసాగుతుందని సిపిఎం నేతలు ప్రకటించారు.

ఇతర జిల్లాల నుండి కూడా వచ్చిన సిపిఎం కార్యకర్తలు, విద్యార్థి, యువజన, కార్మిక, మహిళా సంఘాల నేతలు వలంటీర్లుగా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వందలాది మందికి భోజనం అందిస్తున్నారు. వరద బాధిత ప్రాంతాల మధ్యలోనే నిరంతరం భోజనం పంపిణీ కేంద్రం ఏర్పాటు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాయకాపురం, శాంతినగర్, దేవినేని గాంధీపురం తదితర ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తల సహకారంతో ఉపాధ్యాయ, విద్యార్థి యువజన సంఘాల కార్యకర్తలు ఇంటింటికి తిరిగి బిస్కెట్లు, దోమల కడ్డీలు, అగ్గిపెట్టెలు, ఇతర ఆహార పదార్థాలు పంపిణీ చేశారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన రైతు సంఘాల నేతలు

బుడమేరు ముంపు ప్రాంతాలను ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నేతలు శుక్రవారం పరిశీలించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పివి.ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు తదితరులు జి.కొండూరు మండలం వెలగలేరులోని బుడమేరు హెడ్ రెగ్యులేటర్‌ను, ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలకు ముందుచూపులేకనే ముంపు సంభవించి లక్షలాది మంది ప్రజలు, వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలి పారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బుడమేరు గండ్లను పూడ్చాలని డిమాండ్ చేశారు. బుడమేరు సమస్యను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

ముందస్తు బెయిల్ కోసం ఎంపి మిథున్‌రెడ్డి పిటిషన్

ప్రజాశక్తి, అమరావతి

చిత్తూరు జిల్లా, పుంగనూరు పట్టణ పోలీసులు నమోదు చేసిన రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ ఆర్ కృపాసాగర్ శుక్రవారం విచారణ జరిపారు. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించారు. కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలన్నారు. విచారణను ఈ నెల 11కి వాయిదా వేశారు. వైసీపీ కార్యకర్తలను కలిసేందుకు మిధున్‌రెడ్డి జులై 18న పుంగనూరు మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో ఇరువర్గాల మధ్య గొడవలు జరిగాయి. పోలీసులు మిధున్‌రెడ్డి, రెడ్డప్పతో సహా 71 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడంతో హైకోర్టును ఆశ్రయించారు.

పసిఫిక్ సముద్రం నుంచే తల్లి రొయ్యలు

- మంత్రి లోకేష్ ఆదేశాలతో ఫిషరీస్ కమిషనర్ చర్చలు
- సరఫరా సంస్థ అంగీకారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఆక్వా రైతులకు పసిఫిక్ మహాసముద్రం నుంచి నేరుగా తల్లిరొయ్యలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫిషరీస్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సీడ్ సరఫరా సంస్థ వైష్ణవి హేచరీస్‌తో ఫిషరీస్ కమిషనర్ చర్చలు జరిపారు. సముద్రం నుంచి తల్లి రొయ్యను తెప్పించి స్థానికంగానే సీడ్ తయారుచేసి రైతులకు ఇచ్చేందుకు వైష్ణవి కంపెనీ అంగీకరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆక్వా రైతులు వనామీ, మోనోడాన్ బ్లాక్ టైగర్ రొయ్యలను పండిస్తున్నారు. వైష్ణవి హేచరీస్ గుజరాత్‌లో బిఎంసిలో పెంచిన తల్లిరొయ్యల నుంచి సీడ్ ఉత్పత్తి చేసి స్థానిక రైతులకు సరఫరా చేయడం వల్ల సరిగా కౌంట్ రాకపోవడంతో తాము నష్టపోతున్నామని రైతులు తెలిపారు. ఈ నేపథ్యంలో మరలా నాణ్యమైన సీడ్ సరఫరా చేసేందుకు కంపెనీ అంగీకారం తెలిపింది. ఈ అంశంపై త్వరలో ఆయా కంపెనీతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని లోకేష్ తెలిపారు.

Before The Chairperson Cum Presiding Officer, Industrial Tribunal Cum Labour Court, Ananthapuramu

E.P.No:5/2017 in M.P.No:2/2010

Between:
S.Nagappa ...Petitioner/D.Hr
And
The Director A.P.Khadee Village Industries Commission, No:56-3-10A, 1st and 2nd Floor, Raminenivari Veedhi, Patamata, Vijayawada, Krishna Dist. ...Respondant/J.Dr

J.Dr కి Order 21 Rule 64 and 66 CPC Notice

డిక్రీ హోల్డరుకు రావలసిన ఇ.పి.మొత్తము వసూలు చేయుటకు గాను ఇ.పి.లోని షెడ్యూలు ఆస్తిని జప్తుచేసి యున్నారు. సదరు ఇ.పి.వేలము షరతులు నిర్ణయించుటకు మీ యొక్క హాజరు నిమిత్తం 09/09/2024వ తేదిన వాయిదా వేసినారు. అందుకు మీకు ఆక్షేపణలున్న యెడల సదరి దినం ఉదయం 10:30 గం॥లకు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు యందు హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షము నందు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వై.రామలింగారెడ్డి,
అడ్వకేటు, అనంతపురం. సెల్:9440095089

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)
31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి.
ఫోన్: 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

R.P. No.186 of 2020 in OA No.950 of 2017

కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ కాంపౌండ్, గుంటూరు జిల్లా (ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ ద్వారా)
వర్సెస్
మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ & ఇతరులు

విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా 26.06.2024 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం **https://www.bankeauctions.com** వెబ్‌సైట్‌లో 17.08.2024వ తేదీన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం బిడ్లు రానందున, సర్టిఫికేట్ హోల్డర్ బ్యాంక్ యొక్క అభ్యర్థన మేరకు, తేది 16.08.2024 నాటి వాయిదా ఉత్తర్వులు ప్రకారం ఇ-వేలం 06.09.2024నకు వాయిదా వేయడమైనది. తదుపరి ఇ-వేలం అమ్మకం **తేది 04.10.2024 నకు వాయిదా వేయడమైనది. ధరావత్తు మరియు బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది 01.10.2024 మరియు బిడ్స్ హార్డ్‌కాపీలను సమర్పించుటకు ఆఖరు తేది 03.10.2024.** తేది 26.06.2024తో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ఇతర నియమనిబంధనలలో ఏ మార్పు లేదు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది. 04.09.2024 న జారీచేయడమైనది)
(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు) రికవరీ ఆఫీసర్

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిసాస్టర్ మేనేజ్‌మెంట్
(హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారతదేశ ప్రభుత్వం)
Resilient India - Disaster Free India

వేకెన్సీ ప్రకటన

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిప్యూటేషన్ (ఐఎస్‌టిసి) ప్రాతిపదికన దాని ఢిల్లీ క్యాంపస్ మరియు సౌథెర్న్ క్యాంపస్, ఆంధ్రప్రదేశ్ కొరకు కింది గ్రూప్ 'ఎ' పోస్టులను భర్తీ చేయడానికి తగిన అధికారుల సేవలు అవసరం:

పోస్ట్ పేరు	పోస్టుల సంఖ్య	చెల్లింపు స్థాయి
అసిస్టెంట్ ప్రొఫెసర్	4	10

పై స్థానాలకు సంబంధించిన వివరాలు మరియు దరఖాస్తు కోసం సూచించిన ఫార్మాట్ https://nidm.gov.in వద్ద అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు చేసుకోడానికి చివరి తేది : ఎంప్లాయిమెంట్ వార్తలో ప్రకటన ప్రచురించిన 45 రోజులు.

CBC : 19107/11/0013/2025
కార్యనిర్వాహక డైరెక్టర్,
ఎన్ఐడిఎమ్

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్
(వినియోగదారుల వ్యవహారాల విభాగం
వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం & ప్రజా పంపిణీ, భారత ప్రభుత్వం)
మనక్ భవన్, 9 బహదూర్ షా జఫర్ మార్గ్, న్యూఢిల్లీ-110002
सत्यमेव जयते

సూచనాత్మక ప్రకటన నెం.01/2024/ESTT

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్), వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం పరిధిలోని చట్టబద్ధమైన సంస్థ. భారతదేశ జాతీయ ప్రమాణాల సంస్థ. ఇది దేశంలో స్టాండర్డైజేషన్, ప్రోడక్ట్ అండ్ సిస్టమ్ సర్టిఫికేషన్, బంగార/వెండి ఆభరణాల హాల్‌మార్కింగ్, లాబొరేటరీ టెస్టింగ్ మొదలైన రంగంలో కార్యకలాపాలను చేపడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణీకరణ మరియు ధృవీకరణకు కూడా బిఐఎస్ బాధ్యత వహిస్తుంది. కింది పోస్టులలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఖాళీలను భర్తీ చేయడానికి అర్హులైన వ్యక్తుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. బిఐఎస్ ప్రధాన కార్యాలయం, న్యూఢిల్లీ మరియు దేశంలోని బిఐఎస్ కార్యాలయాలు, క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం:

1. ఖాళీల వివరాలు

క్రమ సంఖ్య	పోస్ట్ పేరు	పోస్ట్ స్థాయిని చెల్లించండి	గరిష్ట వయో పరిమితి	మొత్తం ఖాళీలు	UR	EWS	SC	ST	OBC	హారిజెంటల్ ఖాళీలు	
										PwD	EXSM
అడ్మినిస్ట్రేషన్& ఫైనాన్స్ పోస్టులు											
గ్రూప్ ఏ పోస్టులు (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలి):											
1	అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్ & ఫైనాన్స్)-ఫర్ (ఫైనాన్స్)	లెవెల్- -10 (56100-177500)	35 సంవత్సరాలు	01	-	01	-	-	-	-	-
2	అసిస్టెంట్ డైరెక్టర్ (మార్కెటింగ్ & వినియోగదారుల వ్యవహారాలు)	లెవెల్- -10 (56100-177500)	35 సంవత్సరాలు	01	-	-	-	-	01	-	-
3.	అసిస్టెంట్ డైరెక్టర్ (హిందీ)	-10 (56100-177500)	35 సంవత్సరాలు	01	01	-	-	-	-	-	-
గ్రూప్ సి పోస్టులు (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలి):											
4	పర్సనల్ అసిస్టెంట్	లెవెల్ -6 (35400-112400)	30 సంవత్సరాలు	27	12	02	04	02	07	02 [01 VI, 01 OH]	-
5	అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్	లెవెల్ -6 (35400-112400)	30 సంవత్సరాలు	43	15	05	06	03	14	01 (HI)	-
6	అసిస్టెంట్ (కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్)	లెవెల్ -6 (35400-112400)	30 సంవత్సరాలు	01	01	-	-	-	-	-	-
గ్రూప్ సి పోస్టులు (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలి):											
7	స్టెనోగ్రాఫర్	లెవెల్ -4 (25500-81100)	27 సంవత్సరాలు	19	10	02	01	02	04	01 [01VI]	01
8	సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్	లెవెల్ -4 (25500-81100)	27 సంవత్సరాలు	128	58	12	19	05	34	05[02 HI, 02VI, 01 IDMI]	12
9.	జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్	లెవెల్ -2(19900-63200)	27 సంవత్సరాలు	78	32	08	10	06	22	02[01 HI, 01 IDMI]	07
లేబొరేటరీ టెక్నీషియలన్ పోస్టులు											
గ్రూప్ బి పోస్టులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయబడతాయి):											
10	టెక్నికల్ అసిస్టెంట్ (లేబొరేటరీ)	లెవెల్ 6 (35400-112400)	30 సంవత్సరాలు	27	16	02	01	04	04	03 [01 VI, 01 HI, 01 IDMI]	-
	రంగాల వారీగా ఖాళీలు										
	మెకానికల్			13	07	01	01	02	02	-	-
	కెమికల్			12	07	01	-	02	02	-	-
	మైక్రోబయాలజీ			02	02	-	-	-	-	-	-
గ్రూప్ సి పోస్టులు (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయబడతాయి):											
11	సీనియర్ టెక్నీషియన్	లెవెల్ 4 (25500-81100)	27 సంవత్సరాలు	18	11	01	01	01	04	01[01 HI]	01
	రంగాల వారీగా ఖాళీలు										
	కార్పెంటర్			07	03	01	01	01	01		
	వెల్డర్			01	01	-	-	-	-		
	ప్లంబర్			02	01	-	-	-	01		
	ఫిట్టర్			05	04	-	-	-	01		
	ఎలక్ట్రీషియన్/వైర్‌మ్యాన్			03	02	-	-	-	01	-	-
12	టెక్నీషియను (ఎలక్ట్రీషియన్/వైర్‌మ్యాన్)	లెవెల్ 2 (19900-63200)	27 సంవత్సరాలు	01	-	-	-	-	01	-	-

ఎలా దరఖాస్తు చేయాలి:
2) అభ్యర్థులు ఆన్‌లైన్ మోడ్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి, ఇతర రకాల అప్లికేషన్‌లు అంగీకరించబడవు.
3) దరఖాస్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్: 09 సెప్టెంబర్, 2024 (00:00 గంటలు) నుండి 30 సెప్టెంబర్, 2024 అర్ధరాత్రి వరకు.
4) అర్హత, అనుభవం, సాధారణ సూచనలు మొదలైన వాటికి సంబంధించిన మరిన్ని వివరాలు/సమాచారం కోసం దయచేసి 'కెరీర్ అవకాశం' శీర్షిక క్రింద బిఐఎస్ వెబ్‌సైట్: www.bis.gov.inని సందర్శించండి.

తేదీ: 07/09/2024

డైరెక్టర్ (ఎస్టాబ్లిష్‌మెంట్)
బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

CBC 08103/12/0013/2425

కాంగ్రెస్‌లోకి వినేష్, బజరంగ్

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ


ఖర్గే, వేణుగోపాల్‌లతో వినేష్, బజరంగ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

స్టార్ రెజ్లర్లు వినేష్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సమక్షంలో చేరారు. ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు వినేష్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు వారు ఇండియన్ రైల్వే ఉద్యోగాలకు రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో చేరిన తరువాత వినేశ్ ఫొగాట్ మీడియాతో మాట్లాడుతూ రెజ్లర్ల నిరసన సమయంలో తమను రోడ్డు మీదకు ఈడ్చేసినప్పుడు బిజెపి మినహా అన్ని పార్టీలు తమకు అండగా నిలిచాయని అన్నారు. ఇప్పుడు తనకు మరో వేదిక దొరికిందని, దేశ సేవకు శక్తివంచన లేకుండా ముందుకు సాగుతానని తెలిపారు. రెజర్ల్ భజరంగ్ పునియా మాట్లాడుతూ, ఈ దేశ పుత్రికల కోసం తమ గళం వినిపించినందుకు మూల్యం చెల్లించుకుంటున్నామని అన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో వినేష్ ఫైనల్‌కు చేరుకున్నాక ఆమెను అనర్హురాలిగా ప్రకటించినప్పుడు అందరూ బాధపడగా, ఒక ఐటి సెల్ మాత్రం సంబరాలు చేసుకుందన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ, వినేశ్ కాంగ్రెస్‌లో చేరడం గర్వకారణమని అన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హతకు గురైనప్పుడు దేశం మొత్తం ఆమెకు అండగా నిలిచిందన్నారు. రెజ్లర్లు రైతులకు అండగా నిలిచారని, అగ్నిపథ్‌కి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5న జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడ నున్నాయి. వినేష్ జులనా లేదా దాద్రీ నియోజక వర్గం నుంచి, పునియా బద్లీ నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి.

అవినీతి సంస్థతో సెబీ చీఫ్ చెట్టపట్టాల్..!

- వకార్డ్ సంస్థతో మాధబి అద్దె ఒప్పందం
- కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు

ముంబయి : సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్ అక్రమాలు, ఆర్థిక ఒప్పందాలు రోజుకు ఒక్కోటిగా బయటపడుతున్నాయి. ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక కేసుల్లో సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న వకార్డ్ లిమిటెడ్‌కు చెందిన సంస్థతో అద్దె ఒప్పందం చేసుకున్నారని తాజాగా వెల్లడయ్యింది. తప్పుడు కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా ముంబయిలోని తన ఓ ప్రాపర్టీ నుంచి అద్దెగా లక్షల రూపాయలు పొందుతున్నారని కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. స్వయంగా సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న వకర్డ్‌కు చెందిన అనుబంధ సంస్థ క్యారల్ ఇన్ఫో సర్వీసెస్‌కు మాధబి తన ప్రాపర్టీని అద్దెకు ఇచ్చారు. దీంతో ఆమె ఆదాయం పొందుతున్నట్లు కాంగ్రెస్ ఆరోపించింది. ఇది అవినీతికి సంబంధించిన వ్యవహారం కాదా అని విమర్శించింది. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.

"సెబీ మెంబర్‌గా ఉన్న బుచ్ తన సొంత ప్రయోజనాల కోసం వ్యవస్థలను ఉపయోగించుకుంటుంది. ఇది అవినీతికి సంబంధించిన కేసు. ముంబయిలోని ఓ ప్రాపర్టీని 2018-19లో క్యారల్ ఇన్ఫో సర్వీసెస్ అనే సంస్థకు అద్దెకు ఇచ్చారు. దీని మాతృసంస్థ వకార్డ్ లిమిటెడ్ ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక అరోపణలు ఎదుర్కొంటుంది. ఆ రెండు కంపెనీల ప్రమోటర్లు కూడా ఒకరే. 2018-19 నుంచి 2023-24 వరకు అద్దె రూపంలో మాధబి మొత్తంగా రూ.2.16 కోట్లు ఆర్జించారు. దీనిపై ప్రధానీ మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు." అని కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా అన్నారు. 2017 నుంచి 2021 వరకు సెబీ సభ్యురాలిగా ఉన్న మాధవి, 2022 మార్చి 2న సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గుర్తు చేశారు. 2017 నుంచి కూడా ఆమె ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి ఆదాయం పొందుతున్నారనే విషయం ప్రధాని మోడీకి తెలియదా అని ప్రశ్నించారు.

చౌకగా రూ.10.3 కోట్ల షేర్లు సొంతం

మాధబి మరో ఆర్థిక మోసం బయటపడింది. ఐసిఐసిఐ బ్యాంక్ ఉద్యోగి స్టాక్ ఆప్షన్‌లను ఉపయోగించడం ద్వారా 2020 - 2022 మధ్య రూ.10.3 కోట్ల విలువైన షేర్‌లను చౌకగా దక్కించుకుంది. ఇదే విషయం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు ఆ బ్యాంక్ ఫైలింగ్స్‌లో తెలిపింది. కంపెనీలు సాధారణంగా తమ ఉద్యోగులకు మాత్రమే ఎంప్లాయిస్ స్టాక్ అప్షన్స్ లేదా ఇఎస్‌ఒపిఎస్ ద్వారా మార్కెట్ ధర కంటే తక్కువ మొత్తంతో షేర్లను కేటాయిస్తాయి. 2008లో ఐసిఐసిఐ బ్యాంక్ హోల్ టైం డైరెక్టర్‌గా చేరినప్పుడు ఆమెకు ఈ ఇఎస్‌ఒపిఎస్ అవకాశం కల్పించారు. 2013లో ఆమె ఆ బ్యాంక్‌ను వదిలేశారు. 2017లో సెబీలో హోల్ టైం మెంబర్‌గా చేరారు. కాగా.. నిబంధనలకు విరుద్ధంగా 2020, 2021 కాలంలోనూ మూడు సార్లు ఇఎస్ఒపి ద్వారా చౌక ధరకు షేర్లను కొట్టేశారు. కేవలం రూ.2.86 కోట్లు చెల్లించి రూ.10.3 కోట్ల విలువ చేసే 1,71,875 షేర్లను పొందారు. సాధారణంగా గ్లోబల్ రెగ్యులేటరీ ప్రమాణాలు కఠినంగా ఉంటాయి. ఉదాహరణకు అమెరికా మార్కెట్ రెగ్యులేటర్ అయినా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమీషన్ ఉద్యోగులు అక్కడి కమీషన్ ద్వారా నేరుగా నియంత్రించబడే సంస్థలతో ఆర్థిక లావాదేవీలు కలిగి ఉండరాదు. సెబీ కూడా ఇదే తరహా నిబంధనలు కలిగి ఉంటుంది. అయినప్పటికీ సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా నిబంధనలు ఉల్లంఘించడం, అదానీ విదేశీ ఫండ్ కంపెనీల్లోనూ పెట్టుబడులను కలిగి ఉండి.. పారిశ్రామిక వర్గాలతో అంటకాగడం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది.

జాతీయ విపత్తుగా ప్రకటించండి

ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాల డిమాండు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తుఫాను ప్రభావంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతో విపరీతమైన వర్షాలు కురిశాయని, వాటివల్ల జరిగిన వరదల నష్టాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండు చేశారు. శుక్రవారం విజయవాడ బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం నాయకులు పి.వి.ఆంజనేయులు, జొన్నా శివశంకర్ మాట్లాడారు. వర్షాలు, వరదల వల్ల కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పంట పొలాలకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. ఒకవైపు కృష్ణానది, రెండోవైపు బుడమేరు ఇళ్లను, పంట పొలాలను ముంచెత్తాయని తెలిపారు. పశువుల, గడ్డివాములు, ట్రాక్టర్లు వరదకు కొట్టుకుపోయాయని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను సరిచేయకపోవడంతోనే నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. భరించలేనంత వర్షం కురవడంతో రైతాంగం అతలాకుతలం అయిందని తెలిపారు. ప్రభుత్వం అంచనాల ప్రకారం 4.50 లక్షల ఎకరాల దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ప్రత్తి, మిరప, మినుము, పెసర, మొక్కజొన్నలాంటి మెట్ట పంటలు నాలుగు రోజులుగా నీటిలో నానుతుండటంతో అధికనష్టం వాటిల్లిందని వివరించారు. వెంటనే రెవెన్యూ విభాగం రైతులు నష్టపోయిన అన్ని పంటలకు ఎన్యుమరేషన్ చేయాలని, లంక గ్రామాల్లో పశువులకు మేత ఉచి తంగా అందించాలని, పొలాలు, చెరువులు, కాలువలు, డ్రైన్లు, గండ్లు వెంటనే యుద్ధప్రాతిపదికన పూడికలు తీయాలని కోరారు. కొత్త పంట వేసుకునేందుకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని డిమాండు చేశారు.

జైలు నుండి విధులు నిర్వర్తించరాదంటూ ఆదేశాలు జారీ అయ్యాయా ?

- ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : జైలు నుండి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ తన విధులను నిర్వర్తించరాదని పేర్కొంటూ ఆదేశాలు ఏమైనా జారీ అయ్యాయా అని సుప్రీంకోర్టు శుక్రవారం ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అర్హులైన ఖైదీల శిక్షలను తగ్గించ డానికి సంబంధించిన ఫైళ్లపై తన సంతకాలు లేక ఆలస్యమవుతున్నదంటూ కేజ్రివాల్ కోర్టుకు తెలియజేశారు. దానిపై కోర్టుపై విధంగా ప్రశ్నించింది. తన శిక్ష తగ్గింపులో జాప్యం జరుగుతోందంటూ ఒక ఖైదీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అభయ్ ఓఖా, అగస్టిన్ జార్జి మాసిహ్‌లతో కూడిన బెంచ్ పై వ్యాఖ్యలు చేసింది. జైలు నుండి ముఖ్యమంత్రి విధులు నిర్వర్తించ కూడదని ఆదేశాలు ఏమైనా వుంటే వాటిని పరిశీలించాలనుకుంటున్నామని, దీనివల్ల వంద లాది కేసులు ప్రభావితమవుతున్నాయని బెంచ్ పేర్కొం ది. ముఖ్యమంత్రికి సంబంధించి కోర్టు అనేక ఆదేశాలు జారీ చేసిందని, ఇటువంటి ముఖ్యమైన ఫైళ్ళపై సంతకాలు చేయకుండా నియంత్రిస్తూ ఆదేశాలేమైనా వున్నాయా? అని బెంచ్ ప్రశ్నిం చింది. దీనిపై తాను తగిన సమాచారంతో కోర్టుకు వస్తానని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భటి చెప్పారు. రెండు మాసాల్లోగా ఖైదీల శిక్ష తగ్గింపు అంశంపై నిర్ణయం తీసుకోవాలని గతంలో ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. ఆ తర్వాత ఆ గడువును జులైలో ఒక మాసం పొడిగించారు. జైల్లో వున్న ముఖ్యమంత్రి అధికారంలో కొనసాగ డంపై రాజ్యాంగంలో లేదా చట్టాల్లో ఎలాంటి ఆంక్షలు లేవని, అయితే జైల్లో నుండి ప్రభుత్వాన్ని నడిపించడమంటే ఆచరణలో సాధ్యం కాదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

యుద్ధ నేరాలకు విచారణ చేపట్టాలి

గాజా: గాజాలో విధ్వంసానికి దిగిన ఇజ్రాయిల్‌పై యుద్ధ నేరాల విచారణ చేపట్టాలని అమ్నెస్టీ నివేదిక హెచ్చరించింది. ఆక్రమిత గాజాలో తూర్పు ప్రాంతంలో బఫర్ జోన్‌ను విస్తరించాలన్న ఇజ్రాయిల్ నిర్ణయంపై దర్యాప్తు చేపట్టాలని కోరింది. ఈ విధ్వంసం చట్టబద్ధమైనదా లేదా మిలటరీ దాడుల రూపంలో సమర్ధనీయమైనదా అనే నిర్ణయించేందుకు ప్రజలను, రైతులను ఇంటర్వ్యూ చేశామని, ఉపగ్రహ చిత్రాలను, ఇజ్రాయిల్ అధికారుల ప్రకటనలను అధ్యయనం చేశామని అమ్నెస్టీ తెలిపింది.

ఆహార విపత్తు!

ఆకలి రక్కసి కోరల్లో పది లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు సెంట్రల్, దక్షిణ గాజాలోని పది లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు 'ఆహార విపత్తు'ను ఎదుర్కొంటున్నారని ఐక్యరాజ్య సమితి తెలిపింది. ఆగస్టు మాసంలో వీరికి రేషన్ సరఫరా పూర్తిగా ఆగిపోవడమే దీనికి కారణమని ఐక్యరాజ్య సమితి ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ తెలిపారు. గాజాలో మానవతా పరిస్థితులు అత్యంత దారుణంగా వున్నాయని వ్యాఖ్యానించారు. గాజా దక్షిణ ప్రాంతంలో పోలియో వ్యాక్సినేషన్ చేపట్టేందుకు ప్రవేశించే వైద్య బృందాలతో సమన్వయం చేసుకునేందుకు ఇజ్రాయిల్ మిలటరీ తిరస్కరిస్తోందని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

టిబికి నూతన చికిత్సా విధానం

కేంద్రం అనుమతి

న్యూఢిల్లీ : టిబికి నూతన చికిత్సా విధానానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా అనుమతించింది. జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టిఇపి) కింద అత్యంత ప్రభావవంతమైన, స్వల్ప చికిత్సా ఎంపిక అయిన బిపిఎఎల్‌ఎంకు కేంద్రం అనుమతించింది. ఈ నూతన చికిత్సలో బెడాక్విలిన్, లైన్‌జోలిడ్ (మోక్సిఫ్లోక్సాసిన్‌తోనూ లేదా లేకుండా)తో పాటు కొత్తగా యాంటీ - టిబి డ్రగ్ ప్రిటోమానిడ్‌ను కూడా చేర్చారు. ప్రిటోమానిడ్‌ను ఇప్పటికే దేశంలో వినియోగం కోసం సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) ఆమోదించింది. బెడాక్విలిన్, ప్రీటోమానిడ్, లైన్‌జోలిడ్, మోక్సిఫ్లోక్సాసిన్ అనే నాలుగు ఔషధాల కలయికతో కూడిన బిపిఎఎల్‌ఎం చికిత్స విధానం ఇప్పటి వరకూ వినియోగిస్తున్న ఎండిఆర్ చికిత్సా విధానం కంటే మరింత సురక్షితం, ప్రభావవంతం, వేగవంతమైన ఎంపికగా నిరూపించబడిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. 'సాంప్రదాయ ఎండిఆర్ చికిత్స విధానం తీవ్రమైన దుష్ప్రభావాలతో 20 నెలల వరకు ఉంటుంది. నూతన చికిత్సా విధానం బిపిఎఎల్‌ఎం కేవలం ఆరు నెలల వ్యవధిలోనే టిబి నయం చేయగలదు' అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

పోప్ సెంచరీ

- ఇంగ్లండ్ 221/3
- శ్రీలంకతో మూడో టెస్టు

పోప్ (103 బ్యాటింగ్)

కెన్నింగ్టన్: శ్రీలంకతో జరుగుతున్న మూడో టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు రాణించారు. కెప్టెన్ ఓలీ పోప్(103నాటౌట్) సెంచరీకి తోడు ఓపెనర్ డకెట్(86) అర్ధసెంచరీతో మెరిసాడు. దీంతో తొలిరోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ జట్టు 3 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అంతకుముందు తొలి సెషన్ మధ్యలో వర్షం అడ్డుగా నిలిచింది. దాంతో, అంపైర్లు మ్యాచ్ నిలిపివేశారు. తొలి సెషన్ మొదలై 15 ఓవర్లు కాగానే లార్డ్స్‌ను వరుణుడు ఆటంకపరిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభాన్నిచ్చారు. బెన్ డకెట్-డానియెల్ లారెన్స్ తొలి వికెట్‌కు 45 పరుగులు జోడించారు. బజ్‌బాల్ ఆటతో ఆడుతున్న ఈ జోడీని లహిరు కుమార విడదీశాడు. లారెన్స్(5)ను ఔట్ చేసి లంకకు తొలి బ్రేక్ అందించాడు.

ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ ఓలీ పోప్(56నాటౌట్) కూడా అర్ధసెంచరీతో మెరిసాడు. వర్షంతో మ్యాచ్ నిలిచే సమయానికి ఇంగ్లండ్ జట్టు వికెట్ నష్టపోయి 96పరుగులు చేసింది. వర్షం నిలిచాక మళ్లీ మ్యాచ్ మొదలైంది. ఇంగ్లండ్ జట్టు 30 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి 168పరుగులు చేసింది. క్రీజ్‌లో పోప్‌కి తోడు బ్రూక్(8) ఉన్నారు. శ్రీలంక బౌలర్లు లాహిరు కుమారకు రెండు, రత్నాయకేకు ఒక వికెట్ దక్కాయి. మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-0 ఆధిక్యతలో ఉంది.

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: డకెట్ (సి)ఛండీమాల్ (బి)రత్నాయకే 86, లారెన్స్ (సి)నిస్సంక (బి)లాహిరు కుమార 5, పోప్ (బ్యాటింగ్) 103, రూట్ (సి)ఫెర్నాండో (బి)లాహిరి కుమార 13, బ్రూక్ (బ్యాటింగ్) 8, అదనం 6. (44.1 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 221 పరుగులు.

వికెట్ల పతనం: 1/45, 2/140, 3/191

బౌలింగ్: ఫెర్నాండో 14-0-58-0, విశ్వా ఫెర్నాండో 7-0-29-0, లాహిరు కుమార 12.1-1-81-2, రత్నాయకే 8-2-34-1, మాథ్యూస్ 3-0-14-0

రెండో టి20లో ఆస్ట్రేలియా గెలుపు

స్కాట్లాండ్‌పై 70 పరుగుల తేడాతో ఘన విజయం

ఇంగ్లిస్ (103 పరుగులు

ఈడెన్‌బర్గ్(స్కాట్లాండ్): స్కాట్లాండ్ తో మూడు టి20ల సిరీస్ ఆడేందుకు వెళ్లిన ఆస్ట్రేలియా జట్టు రెండో మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. తొలి టి20లో 7వికెట్ల తేడాతో నెగ్గిన ఆస్ట్రేలియా.. శుక్రవారం జరిగిన రెండో టి20లో ఏకంగా 70 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 196పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. ఇంగ్లిస్(103; 49బంతుల్లో 7ఫోర్లు, 7సిక్సర్లు) సెంచరీకి తోడు, గ్రీన్(35), స్టొయినీస్(20) బ్యాటింగ్‌లో రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లు బ్రాడీకి మూడు, సోలేకు ఒక వికెట్ దక్కాయి. ఛేదనలో స్కాట్లాండ్ జట్టు 16.4ఓవర్లలో 126పరుగులకే పరిమితమైంది. బ్రాండెన్ ముల్లెన్(59), మున్సే(19) రెండంకెల స్కోర్ చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లు స్టొయినీస్‌కు నాలుగు, గ్రీన్‌కు రెండు, బార్ట్‌లెట్, హార్డీ, అబాట్, జంపాకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇంగ్లిస్‌కు లభించగా.. మూడో, చివరి టి20 శనివారం జరగనుంది. ఈ గెలుపులో ఆస్ట్రేలియా జట్టు మూడు టి20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో చేజిక్కించుకుంది.

రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడ్డ బ్యాటర్లు

- రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా-డి 206/8
- లెఫ్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ 5 వికెట్లు
- అర్ధసెంచరీలో రాణించిన శ్రేయస్ అయ్యర్, పడిక్కల్
- ఫలితం దిశగా దులీప్ ట్రోఫీ సి, డి మ్యాచ్
- తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా-సి 168 పరుగులకు ఆలౌట్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌ఈ ప్రధాన మైదానంలో జరుగుతున్న ఇండియా సీ, డీ మ్యాచ్ హెూరాహెూరీగా శుక్రవారం హెూరా హెూరీగా సాగింది. ఇరు జట్ల బౌలర్లు పోటాపోటీగా రాణిస్తుండడంతో మూడో రోజే ఫలితం వెలువడే అవకాశం కన్పిస్తోంది. శుక్రవారం ఆటముగిసే సమయానికి ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 202 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

రాణించిన ఇంద్రజిత్.. ఇండియా-సి కి స్వల్ప ఆధిక్యం

ఓవర్‌నైట్ స్కోర్ 91/4తో ప్రారంభించిన ఇండియా సీ జట్టు 48.3 ఓవర్లలో 168 టరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండో రోజు కేవలం 77 పరుగులు మాత్రమే చేసి మిగితా ఆరు వికెట్లను ఇండియా సీ జట్టు కోల్పోయింది. జట్టులో బాబా ఇంద్రజిత్ అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 149 బంతులు ఎదుర్కొన్న బాబా ఇంద్రజిత్ 9 బౌండరీ సహాయంతో 72 పరుగులు చేశాడు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 34 పరుగులు మాత్రమే చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 16 పరుగులు వచ్చాయి. ఇండియా డీ బౌలర్లలో పేసర్ హర్షిత్ రాణా 4, అక్షర్ పటేల్ 2, సరాన్ష జైన్ 2, అర్షదీప్ సింగ్, ఆదిత్య థాకరే చెరో వికెట్ తీసుకున్నారు.

ఇండియా-డి తడబాటు

ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడింది. ఇండియా సీ లెఫ్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ 5 వికెట్లు తీసి..ఇండియా డీను కట్టడి చేశాడు. 15 ఓవర్లలో 30 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకున్న సుతార్, పడిక్కల్, శ్రీకర్‌భరత్, సరాన్ష్‌జైన్, అర్షదీప్ సింగ్, రికీ బుయీలను పెవిలియన్‌కు పంపాడు. అతనికితోడుగా పేసర్ వైశాక్ రెండు వికెట్లు తీసి రాణించాడు. దీంతో ఇండియా డీ జట్టు ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. క్రీజ్‌లో అక్షర్ పటేల్ 11, హర్షిత్ రాణా 0 ఉన్నారు. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కిల్ అర్ధ సెంచరీలతో జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ నందించే ప్రయత్నం చేసినా..మిగితా బ్యాట్స్‌మెన్‌లు విఫలం కావడంతో డీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. శ్రేయస్ అయ్యర్ కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 54, పడిక్కల్ 70 బంతుల్లో 8 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశారు. మరో బ్యాట్స్‌మెన్ రికీ బుయీ 44(5 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశాడు. ఇండియా డీ జట్టు 202 పరుగుల ఆధిక్యంలో ఉంది.

ఇండియా-బి 321ఆలౌట్

బెంగళూరు వేదికగా జరుగుతున్న మరో మ్యాచ్‌లో ఇండియా-బి తొలి ఇన్నింగ్స్‌లో 321పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా-ఎ రెండోరోజు ఆట ముగిసే సమయానికి 2వికెట్ల నష్టానికి 134పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 187 పరుగుల వెనుకంజలో ఉంది. కేఎల్ రాహుల్ (23), రియాన్ పరాగ్ (27) క్రీజులో ఉన్నారు. ఓవర్‌నైట్ 7వికెట్ల నష్టానికి 202 పరుగులతో రెండోరోజు ఆటను ప్రారంభించిన ఇండియా-బి మరో 119 పరుగులు జోడించి చివరి మూడు వికెట్లు కోల్పోయింది. ముషీర్ ఖాన్ 181 పరుగులతో రాణించాడు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ. ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ ఫారుక్ ట్రేడర్స్ (ఋణగ్రహీత), ప్రో. శ్రీ షేక్ అబ్దుల్ రజక్, షాప్ నెం. 18, బిఆర్ స్టేడియం కాంప్లెక్స్, పొన్నూర్ రోడ్డు, గాలిబ్ మార్కెట్, గుంటూరు-522001. **2) శ్రీ షేక్ సిద్ధిక్ (హామీదారు),** తండ్రి : సైదా, డి.నెం. 17-23-293/1, జికె నాగర్‌సుదపల్లి డొంక, 2వ లైను, రామలయం గుడి దగ్గర, ఆనందపేట, గుంటూరు-522003.

విషయం : మెస్సర్స్ ఫారుక్ ట్రేడర్స్‌కు చెందిన ఆస్తి, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 21.02.2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 04.04.2023.** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేది నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమెదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ద్వారా ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 21.02.2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేది వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తులు వివరాలు క్రింద వివరించబడ్డాయి:

శ్రీ షేక్ అబ్దుల్ రజక్, తండ్రి: అబ్దుల్ రహీమ్ గారి పేరిట (ఓవర్ హెడ్ ట్యాంక్ దగ్గర మరియు వినాయక గుడి), గుంటూరు జిల్లా, ప్రస్తుతం ఉన్న కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, బుడంపాడు గ్రామ పంచాయితీ ఏరియా, డి.నెం. 173 వద్ద మొత్తం 341.31 చ॥గ॥ల విస్తీర్ణంకి చెందిన భూమి. **హద్దులు : తూర్పు** : వడ్డూరి పార్వతీ గారికి చెందిన భూమి; **పడమర :** 12 అ॥ల రోడ్డు; **ఉత్తరం :** 12 అ॥ల రోడ్డు; **దక్షిణం :** సబీహా బేగం గారికి చెందిన భూమి.

తేది : 03-09-2024 **అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ. ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత (లు): 1) శ్రీమతి గంగం మమత, భర్త: గంగం శ్రీనివాసరెడ్డి, 3-14, బంజరుపల్లి, పండిల్ల, హుస్నాబాద్ మండలం, సిద్దిపేట్ జిల్లా, తెలంగాణ-505467. **2) శ్రీమతి గంగం మమత,** భర్త: గంగం శ్రీనివాసరెడ్డి, డి.నెం. 48-11/8-11, 5వ క్రాస్, మెయిన్ లేన్, కరెన్సీ నగర్, విజయవాడ-520008. **హామీదారు(లు): సహ అబ్లిగెంట్ : 3) శ్రీ కాజా గోపికృష్ణ,** తండ్రి: రామమోహన రావు, డి.నెం. 54-20-11/1, గౌరంగబాబు వీధి, శ్రీనగర్ కాలనీ, విజయవాడ-520008.

విషయం : శ్రీమతి గంగం మమతకు చెందిన ఆస్తి, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05.05.2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 06.09.2021.** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేది నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమెదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ద్వారా ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05.05.2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేది వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తులు వివరాలు క్రింద వివరించబడ్డాయి:

కృష్ణా జిల్లా, విజయవాడ, గుడవల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం. 2-136 వద్ద మొత్తం 1923 చ॥గ॥లు విస్తీర్ణంలో నిర్మించిన "సాయి నివాస్" రెసిడెన్షియల్ ఫ్లాట్ నందు ఫ్లింత్ ఏరియా 1022 చ॥అ॥లు, అవిభక్త వాటా 54.25 చ॥గ॥ల విస్తీర్ణంలో నాల్గవ ఫ్లోర్‌కి చెందిన ఫ్లాట్ నెం. 506. **స్థలము హద్దులు : తూర్పు** : శూన్యాకాశము; **దక్షిణం :** శూన్యాకాశము; **పడమర :** 7'10" కామన్ కారిడార్ మరియు మెట్లు; **ఉత్తరం :** శూన్యాకాశము మరియు లిఫ్ట్.

తేది : 03-09-2024 **అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

equitas Equitas Small Finance Bank

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

(గతంలో ఈక్విటస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)

రిజిస్టర్డు ఆఫీసు : నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టిఎన్-600 002

డిమాండ్ నోటీసు - సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, **ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్‌ఎఫ్‌బి)** / ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇఎఫ్ఎల్)/ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్‌ఎఫ్‌బి) నుండి రుణం పొందియున్నారు. సదరు రుణగ్రహీతలు వారి రుణ ఖాతాలు మరియు లోన్ రిపేమెంట్ షెడ్యూలు ప్రకారం రిపేమెంట్ చేయుటలో విఫలం చెందినందున, ఆర్‌బిఐ చే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినవి. సెక్యూర్డ్ స్థిరాస్తి/లు, రుణం మరియు రుణగ్రహీతలచే చెల్లించు తేది నాటికి బకాయి మొత్తాల వివరాలు దిగువ పేర్కొనబడినవి. రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా తెలియజేయబడునది ఏమనగా, క్రింది సంతకందారు అధీకృత అధికారి, ది సెక్యూర్డ్ క్రెడిటర్ సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద దిగువ రుణగ్రహీతల పై చర్యలు తీసుకొనుట ప్రారంభించారు మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని, మరియు **ఈ నోటీసు యొక్క 60(అరవై) రోజుల్లోగా** వారి పేర్లకు ఎదురుగా సూచించిన బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన, క్రింది సంతకందారు సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన ఏదేని లేదా అన్ని అధికారాలను వినియోగించుకొని, సదరు ఆస్తులను స్వాధీనంచేసుకొను మరియు వాటిని విక్రయించు అధికారాలను కలిగియుంటారు.

క్ర. సం.	రుణగ్రహీత (ల) / హామీదారు(ల) పేరు (బ్రాంచి పేరు)	డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)
1	బ్రాంచ్ : విజయవాడ, ఎల్.నం. ఎస్ఇవిజెఎడబ్ల్యుడి 0342910, రుణగ్రహీత : శ్రీ దొంతమల కళ్యాన్‌రావు, సహ-రుణగ్రహీత : శ్రీమతి దొంతమల రాణి	22-08-2024 & 1104182	**ఐటెం-1 :** కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, చిలుకూరు గ్రామం & గ్రామపంచాయతి వద్దగల ఆర్ఎస్ నం.157/1లో ఆర్‌సిసి రూఫ్డ్ టెర్రెస్ నిర్మాణం 400చ.అ.లు కలిగిన 137.5 చ.గ.లు లేదా 114.967 మీ.ల విస్తీర్ణంతో డోర్ నం.2-104, మరియు పాత అసెస్మెంట్ నం.71, కొత్త అసెస్మెంట్ నం. 167 తో నివాసిత ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: దొంతమల వేంకటేశ్వర్లు ఆస్తి 43.0 అ.లు, దక్షిణం: దొంతమల వెంగల్‌రావు ఆస్తి-44.0అ.లు, తూర్పు: ఈ డీడ్ 28-06 అ.ల కొరకు 2వ పార్టీ ఆస్తి, పడమర: పంచాయత్ రోడ్, 28-06అ.లు, కొలతలు: కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, చిలుకూరు గ్రామం & గ్రామపంచాయతి వద్దగలవి. **ఐటెం-2 :** కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, చిలుకూరు గ్రామం& గ్రామపంచాయతి వద్దగల ఆర్ఎస్ నం.157/1లో 38 చ.గ.లు లేదా 31 మీ.లు విస్తీర్ణంతో డోర్ నం.2-104 దగ్గరలో నివాసిత ఖాళీ సైటు. సరిహద్దులు: ఉత్తరం: బొమ్మల వయాదాయ సాగర్ ఆస్తి 51.04అ.లు, దక్షిణం: దొంతమల కొండలరావు & వెంగలరావు ఆస్తి 31అ.లు, తూర్పు: ఆర్‌సిఎం చర్చి 19.1అ.లు, పడమర: షెడ్యూలు యొక్క 1వ ఐటెం ఆస్తి 19.1అ.లు, కొలతలు: విస్తీర్ణం: కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా& ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోగల 73.9 చ.గ.లు లేదా 61.79మీ.లు, **ఐటెం-3 :** కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, చిలుకూరు గ్రామం & గ్రామపంచాయతి వద్దగల ఆర్.ఎస్.నం157/1లో కొలతలు: 38 చ.గ.లు లేదా 31 మీ.లతో డోర్ నం.2-104కి సమీపాన నివాసిత ఖాళీ సైటు, సరిహద్దులు: ఉత్తరం: బొమ్మల వైదాయ సాగర్ ఆస్తి 17.09 అ.లు, దక్షిణం: దొంతమల వెంగళరావు ఆస్తి 17.09 అ.లు, తూర్పు: షెడ్యూలు యొక్క 2వ ఐటెం ఆస్తి 19.1అ.లు, పడమర: ఈ డీడ్ కొరకు 2వ పార్టీ ఆస్తి 19.1 అ.లు, కొలతలు: విస్తీర్ణం: కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, వద్దగల 38 చ.గ.లు లేదా 31 మీ.లు.

తేది : 07.09.2024, ప్రదేశం : కృష్ణా **అధీకృత అధికారి, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నిలకడగా ఏచూరి ఆరోగ్యం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. సిపిఎం కేంద్ర కార్యాలయం శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సీతారాం ఏచూరి న్యూఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో చికిత్స పొందుతున్నారని, చికిత్సకు సానుకూలంగా స్పందిస్తున్నారని పేర్కొంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆ ప్రకటనలో తెలిపింది. ఏచూరి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో గత నెల 19న ఎయిమ్స్‌లో చేరిన సంగతి తెలిసిందే.

ఎపి, తెలంగాణలకు అన్ని విధాలా సాయం

- కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వరదలతో అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ తెలిపారు. శుక్రవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. వరద సాయం, సహాయ చర్యల కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు అవసరమైన సహాయాన్ని కేంద్రం సకాలంలో అందజేస్తుందని చెప్పారు. రెండు రాష్ట్రాల్లోని ప్రభావిత ప్రాంతాల్లో త్వరలో ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర బృందం పర్యటించి, అక్కడికక్కడే నష్టాన్ని అంచనా వేస్తుందని తెలిపారు. ఇప్పటికే ఒక బృందాన్ని విజయవాడకు పంపామన్నారు. రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్స్ కోసం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్)కు చెందిన 26 బృందాలు, భారత వైమానిక దళానికి చెందిన ఎనిమిది హెలికాప్టర్లు, మూడు హెలికాప్టర్లు, భారత నావికాదళానికి చెందిన ఒక డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు పంపించినట్లు జిందాల్ తెలిపారు.

టిపిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులుడిగా సీనియర్ నేత, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కెసి వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు.

'ఆర్టికల్ 370' ఎప్పటికీ తిరిగిరాదు : అమిత్ షా

- జమ్ముకాశ్మీర్‌లో బిజెపి మ్యానిఫెస్టో విడుదల

జమ్ము : ఆర్టికల్ 370 ఒక చరిత్ర అని, జమ్ముకాశ్మీర్ భూభాగానికి అది ఎప్పటికీ తిరిగిరాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి మ్యానిఫెస్టోను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ - 370 చరిత్రగా మారిందని, ఎప్పటికీ తిరిగి రాదని అన్నారు. ఆర్టికల్ 370 ఇప్పుడు రాజ్యాంగంలో భాగం కాదని చెప్పారు. ఫలితాలు ఎలా వచ్చినా గుజ్జర్లు, బకర్వాల్లు, పహాడీలకు కల్పించిన రిజర్వేషన్లకు ఎలాంటి ముప్పు రాకుండా చూసుకుంటామని తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.

జగన్ లండన్ టూర్ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లండన్ పర్యటన వాయిదా పడింది. జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 3 నుండి 25 తేదీ దాకా కుటుంబసమేతంగా వెళ్లేందుకు లండన్ పర్యటనకు ఎసిబి కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ఎన్నికల్లో అధికారం కోల్పోవడంతో డిప్లొమాటిక్ పాస్‌పోర్టును అధికారులు రద్దు చేశారు. దీంతో సిబిఐ కోర్టు జగన్‌మోహన్‌రెడ్డికి ఐదేళ్లపాటు సాధారణ పాస్‌పోర్టును మంజూరు చేయాలని ఆదేశించింది. అయితే, ప్రజాప్రతినిధుల కోర్టు నుండి ఎన్‌ఒసి కావాలని పాస్‌పోర్టు కార్యాలయ అధికారులు కోరారు. ప్రజాప్రతినిధుల కోర్టు కొన్ని షరతులు విధించడంతో వాటిని సవాల్ చేస్తూ శుక్రవారం హైకోర్టులో జగన్‌మోహన్‌రెడ్డి లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది.

పోక్సో కోర్టు సంచలన తీర్పు

- బాలికపై అత్యాచారం కేసులో యువకుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమాన విధిస్తూ శుక్రవారం ఏలూరు పోక్సో కోర్టు జిల్లా జడ్జి ఎస్.ఉమా సునంద తీర్పు వెలువరించారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసకు చెల్లెలైన బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు చెమటపాము రమేష్‌పై 2014లో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున పిపి డి.వి.రామాంజనేయులు వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో జడ్జి ఎస్.సునంద పైమేరకు తీర్పు చెప్పారు. బాలికకు మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

పెరిగిన వర్షా'కాలం'

- అక్టోబర్‌లోనూ వానలు
- పంటకోతపై తీవ్ర ప్రభావం
- తగ్గుతున్న ఉత్పత్తి, నాణ్యత
- దేశంలో ఆహార భద్రతపైనా ఎఫెక్ట్
- వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తల ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లో అధిక వర్షాలు అనేక రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. భారీ వరదలతో ఇప్పటికే అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ భారీ వర్షాలకు పంటలు నీటమునిగాయి. రైతుకు కన్నీటిని మిగిల్చాయి. ఈ పరిస్థితులు అక్టోబర్ నెలలోనూ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండి) తెలిపింది. సాధారణంగా వర్షాకాలం సెప్టెంబర్‌లో ముగుస్తుంది. ఈసారి అది అక్టోబర్ మాసం వరకూ వెళ్లనున్నదని ఐఎండి అంచనా. ఇదేమీ అసాధారణ విషయం కాదనీ, గత పదేళ్లుగా ఇలాంటి మార్పులు క్రమక్రమంగా వస్తున్నాయని నిపుణులు చెప్తున్నారు.

వర్షాకాల మార్పులు రైతులను కష్టాలు, సందిగ్ధంలోకి నెట్టేశాయని విశ్లేషకులు చెబుతున్నారు. భారీ వర్షాలు, వరదలు, పంట నష్టాలు వంటివి అన్నదాతలకు కష్టాలే మిగులుస్తున్నాయని, నూతన పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా కొత్త వ్యవసాయ పద్ధతుల ఆచరించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు

వాతావరణ శాస్త్రవేత్తల సమాచారం ప్రకారం.. నైరుతి రుతుపవనాల ప్రారంభం, విరామం నెమ్మదిగా ఉన్నది. ఇది భారత్‌లో ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో అంచనా వేసిన దాని కంటే ఎక్కువ భారీ వర్షాలకు కారణమవుతున్నది. గుజరాత్, రాజస్థాన్ వంటి పశ్చిమ రాష్ట్రాలు గత దశాబ్ద కాలానికి పైగా వర్షపాతంలో 30 శాతం పెరుగుదలను చూశాయి. ఈ మార్పుల్లో ప్రత్యేకించి వర్షాకాలం పొడిగింపు అక్టోబర్ నెల వరకూ పెరగటం. ఉత్తరాఖండ్, యుపి, బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలలో రైతులు అక్టోబర్ ప్రారంభంలో పంట కోతలకు సిద్ధమవుతారు. ఇక్కడ కురుస్తున్న అకాల వర్షాలకు అది కాస్తా ఆలస్యమయ్యే పరిస్థితులు ఇక్కడి కనిపిస్తున్నాయి. దీని కారణంగా వరి, జొన్న, తృణ ధాన్యాలు వంటి పంట నాణ్యత తగ్గిపోయే ప్రమాదమున్నదని కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్, వాటర్ (సిఇఇడబ్ల్యు) సీనియర్ ప్రోగ్రామ్ లీడ్ విశ్వాస్ చితలే అన్నారు.

'ఆహార భద్రతకు ప్రమాదం'

వాతావరణ మార్పులు భారత్‌లో రుతుపవనాల నమూనాను మార్చేసిందని పర్యావరణ నిపుణులు అంటున్నారు. అది కాస్తా అస్థిరమైన, విపరీత వర్షాలకు కారణమవుతున్నదని చెప్తున్నారు. వర్షాకాలంలో మార్పుల కారణంగా భారత్‌లో ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడుతున్నదని నిపుణులు చెప్తున్నారు. ఖరీఫ్ పంటపై అకాల వర్షాల ప్రభావం పడటంతో ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని అంటున్నారు.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం.. ఈ ఏడాది భారత్‌లో 408.72 లక్షల హెక్టార్లలో వరిని నాటారు. ఇది గతేడాది విస్తీర్ణం 393.57 లక్షల హెక్టార్ల కంటే అధికం. ఈ భారీ వర్షాలతో పంట నష్టం ప్రమాదమే ఎక్కువగా ఉన్నదని నిపుణులు చెప్తున్నారు. ఫలితంగా మొత్తం ఉత్పత్తి తగ్గి అటు రైతులకు, ఇటు దేశానికి నష్టాన్నే తీసుకొచ్చే ప్రమాదమున్నదని వారు హెచ్చరిస్తున్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో కేరళ, ఆంధ్రప్రదేశ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రిఫార్మ్స్ ర్యాంకింగ్‌లో కేరళ అగ్రస్థానంలో నిలిచింది. ఆ తరువాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రాష్ట్రాలలో వ్యాపారాన్ని సులభతరం చేయడం, ప్రోత్సహించడంలో కేరళ, ఆంధ్రప్రదేశ్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బిఆర్‌ఎపి)-22 తెలిపింది. ఆ తరువాత స్థానాల్లో గుజరాత్, రాజస్థాన్ , త్రిపుర, ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ జాబితాలోని తొమ్మిది సూచీల్లో కేరళ అగ్రస్థానంలో ఉంది. రెండోస్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ ఐదు సూచీల్లోనూ, గుజరాత్ మూడు సూచీల్లోనూ ముందున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, పుదుచ్చేరి ర్యాంకింగ్‌లో బాగా వెనుకబడ్డాయి. న్యూఢిల్లీలో కేంద్ర, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా బిఆర్‌ఎపి-22 అవార్డును కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి.రాజీవ్ గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ దేశ ప్రగతికి ఆరోగ్యకరమైన పోటీ, సహకారం కీలకమని అన్నారు. ప్రతి రాష్ట్రం పరిశ్రమ విధానాలను అధ్యయనం చేయాలని, తమను తాము మెరుగుపరచుకోవడానికి ప్రయత్నించాలని చెప్పారు.

ఎనిమిదేళ్ల ప్రగతికి అద్దం పడుతోంది : పినరయి విజయన్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్‌లో అగ్రగామిగా నిలవడం కేరళ అభివృద్ధికి ఊతమిస్తుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. గత ఎనిమిదేళ్లలో పారిశ్రామిక రంగంలో కేరళ సాధించిన ప్రగతికి ఈ విజయం అద్దం పడుతోందని తెలిపారు. పరిశ్రమలు ప్రారంభించేందుకు అనుకూల వాతావరణం ఉన్న రాష్ట్రాల్లో 95 శాతానికిపైగా పెట్టుబడులతో కేరళ జాబితాలో అగ్రస్థానంలో ఉందన్నారు.

జులానా నుంచి వినేష్

- హర్యానాలో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం 31 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. శుక్రవారమే పార్టీలో చేరిన ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగట్‌ను జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపింది. మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా గార్హి సంప్లా కిలోయి నుంచి పోటీ చేయనున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్‌భాను హోడల్ నుంచి పోటీ చేయనున్నారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ పోటీ చేస్తున్న లాద్వా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మేవా సింగ్ బరిలో దిగుతున్నారు. తొలి జాబితాలో ఎనిమిది రిజర్వ్ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. హర్యానాలో అక్టోబర్ 5న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి.

హత్రాస్‌లో ఘోర ప్రమాదం

- 12 మంది మృతి, 16 మందికి గాయాలు

లక్నో : ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రా-అలీగఢ్ జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళుతున్న వ్యాన్‌ను ఒక బస్సు శుక్రవారం వెనుక నుంచి ఢీకొనడంతో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. వ్యాన్‌ను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో బస్సు వెనుక నుంచి ఢీకొట్టినట్లు అధికారులు తెలిపారు. హత్రాస్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొని తమ స్వగ్రామం సేవాలాకు తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

సామూహిక అత్యాచారం కాదు.. : సిబిఐ

కొల్‌కతా : ఆర్‌జి కర్ ఆసుపత్రిలో అత్యాచారం, హత్యకు గురైన జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం జరగలేదని సిబిఐ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాల ప్రకారం సంజయ్ రాయ్ ఒక్కడే బాధితురాలిపై అత్యాచారం చేసినట్లు వెల్లడవుతోందని సిబిఐ అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు జాతీయ వార్త సంస్థల్లో శుక్రవారం నివేదికలు వచ్చాయి. సిబిఐ దర్యాప్తు తుది దశకు చేరుకుందని, కోర్టులో సిబిఐ త్వరలో అభియోగాలు నమోదు చేస్తుందని ఈ నివేదికలు తెలిపాయి.

ఫ్రాన్స్ ప్రధానిగా మితవాది బార్నియర్

- ఓటర్ల తీర్పును హైజాక్ చేసిన మాక్రాన్
- వామపక్షాల ఆగ్రహం
- నేడు దేశవ్యాపిత నిరసనలు

అధ్యక్షుడు మాక్రాన్‌కు వ్యతిరేకంగా ఫ్రెంచ్ కార్మికుల నిరసన

పారిస్ : కొత్త ప్రధాని నియామకంపై నెలల తరబడి నాన్చి, చివరికి ఫ్రెంచ్ ప్రజల తీర్పుకు విరుద్ధంగా మితవాది బార్నియర్‌ను ఆ స్థానంలో నియమిస్తున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమానియెల్ మాక్రాన్ గురువారం ప్రకటించారు. జులైలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న వామపక్ష ప్రగతిశీల కూటమి అయిన న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌ఎఫ్‌పి)కు ప్రజలు మొదటి స్థానంలో నిలిపారు. మాక్రాన్ మాత్రం నాల్గవ స్థానంలో నిలిచిన పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మైఖేల్ బార్నియర్‌ను ప్రధానిగా నియమించారు. ఈ చర్య ఫ్రాన్స్‌లో వామపక్షాలు, ప్రగతిశీల శక్తులు తీవ్రంగా వ్యతిరేకించాయి. శనివారం దేశ వ్యాపిత నిరసనలకు పిలుపునిచ్చాయి. మాక్రాన్‌పై అభిశంసన తీర్మానం తెచ్చేందుకు అవి సిద్ధమవుతున్నాయి.

బార్నియర్ నేతృత్వంలోని లేస్ రిపబ్లికన్స్ పార్టీకి కేవలం 6శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఫ్రాన్స్‌లో సుస్థిరతను నిర్మించగల సామర్థ్యం ఆయనకు వుందని, పార్టీల మధ్య ఐక్యతకు కృషి చేయగలుగుతారని భావించి ఈ పదవికి నామినేట్ చేసినట్లు మాక్రాన్ చెప్పారు. విద్యార్థి సంఘాలు కూడా ఆందోళనకు పిలుపునిచ్చాయి. దీనిపై దాదాపు రెండు లక్షల మంది సంతకాలు చేశారు. మాక్రాన్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని అన్‌బౌడ్ పార్లమెంటరీ గ్రూపు నాయకుడు మతిల్డె పానట్ విమర్శించారు. ప్రజా తీర్పుకు పూర్తి విరుద్ధంగా ఈ నియామకం చేపట్టారని విమర్శించారు. 1990 నుంచి వివిధ కేబినెట్లలో మంత్రి పదవిని వెలగబెట్టిన బార్నియర్ ఇటీవల కాలంలో బ్రెగ్జిట్ చర్చల్లో ఇయు తరపున సంప్రదింపుదారుగా వ్యవహరించారు. బార్నియర్ ఎవరిపైన తన పోరాటం చేస్తానని శపథం చేశారో ఆ ఫాసిస్టు మెరీన్ లీపెన్ నేతృత్వంలోని నేషనల్ ర్యాలీ, జోర్డాన్ బారెల్లాల మద్దతును ఇప్పుడు తీసుకుంటున్నారు. అధ్యక్షుడు మాక్రాన్ నేతృత్వంలోని రినైజాన్స్ పార్టీ సమ్మర్‌లో జరిగిన ఎన్నికల్లో ఫాసిస్టు వ్యతిరేకిగా పోజుపెట్టింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత వామపక్ష ప్రగతిశీల శక్తులతో కూడిన ఎన్‌పిఎఫ్‌ను అధికారానికి దూరంగా ఉంచాలన్న కుతంత్రంతో అదే ఫాసిస్టులతో చేతులు కలుపుతున్నారు. జూన్‌లో జరిగిన ఇయు పార్లమెంటు ఎన్నికల్లో నేషనల్ ర్యాలీ అతి పెద్ద పార్టీగా అవతరించడంతో మాక్రాన్ ఈ ముందస్తు పార్లమెంటు ఎన్నికలకు వెళ్లాడు. మాక్రాన్ ఇప్పుడు ఆ రాజకీయ ఇంగిత జ్ఞానానికి భిన్నంగా వ్యవహరించారు.

నెతన్యాహునే అడ్డంకి

- కాల్పుల విరమణపై హమాస్

గాజా: ఈజిప్ట్ , గాజా సరిహద్దు నుండి బలగాలను ఉపసంహరించుకునేందుకు తిరస్కరించడం ద్వారా కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు మోకాలడ్డుతున్నారని హమాస్ విమర్శించింది. గాజాపై గత 11 మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో 40,878మంది మరణించగా, 94,454మంది గాయపడ్డారు. గాజాకు ఆహార సరఫరాలు సక్రమంగా జరిగేలా చూసేందుకు చేయాల్సినదంతా చేయాలని అంతర్జాతీయ న్యాయ స్థానం ఇదివరకే కోరింది. ఆహారం అందకపోతే పాలస్తీనియన్లు క్షామ పరిస్థితులను ఎదుర్కొంటారని హెచ్చరించింది. హమాస్ చెరలో వున్న అమెరికా బందీలను విడిపించేందుకు ఏకపక్షంగా ఆ సంస్థతో విడిగా ఒప్పందం కుదుర్చుకోవడం సాధ్యం కాదని వైట్‌హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. గతంలో ఇలాంటి అవకాశాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా చెప్పినట్లు వార్తలొచ్చాయి. గాజాలో సుదీర్ఘకాలంగా యుద్ధాన్ని కొనసాగించాలని నెతన్యాహు చూస్తున్నారని, అందుకే కాల్పుల విరమణ ఒప్పందానికి ఆయన అంగీకరించడం లేదని హమాస్ పేర్కొంది. ఈజిప్ట్‌తో గాజా సరిహద్దుల్లో ఇజ్రాయిల్‌కే నియంత్రణ వుండాలని నెతన్యాహు పట్టుబడుతున్నారు. ఫిలడెల్ఫి కారిడార్ నుండి వైదొలగడానికి నెతన్యాహు తిరస్కరించడం చూస్తుంటే ఒప్పందాన్ని భగ్నం చేయాలన్నదే వారి వైఖరిలా ఉందని హమాస్ పేర్కొంది.

మణిపూర్‌లో రాకెట్ దాడి

- ఒకరి మృతి, ఐదుగురికి గాయాలు

ఇంఫాల్ : మణిపూర్ మొయిరాంగ్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి నివాసంపై శుక్రవారం జరిగిన రాకెట్ బాంబు దాడిలో ఒక వృద్ధుడు మరణించగా, ఒక బాలికతో సహా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. బిష్ణుపూర్ జిల్లాలోని ఈ పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రార్థనలు నిర్వహిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. 70 ఏళ్ల ఆర్‌కె రాబైగా అక్కడికక్కడే మరణించినట్లు స్థానికులు చెప్పారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిం చినట్లు తెలిపారు.మొయిరాంగ్ పట్టణం నడిబొడ్డున, మణిపూర్ తొలి సిఎం మైరెంబమ్ కోయిరెంగ్ సింగ్ నివాసంపై ఈ దాడి జరగడం సంచలనంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి నివాసం వద్ద మతపరమైన కార్యక్రమం కోసం నిర్మించిన వేదికపై ఉన్న వారిపై రాకెట్ శకలాలు పడ్డాయని స్థానికులు చెప్పారు. మరణించిన వ్యక్తి మాజీ సిఎం ఇరుగుపొరుగు వ్యక్తేనని స్థానికులు తెలిపారు. ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఎ) మ్యూజియంకు 100 మీటర్ల దూరంలో ఈ దాడి జరిగింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు అంకితమిస్తూ ఐఎన్ఎ మ్యూజియం ఏర్పాటు చేశారు. మొయిరాంగ్ పట్టణంలో 1944, ఏప్రిల్ 14న తొలిసారి ఐఎన్ఎ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మ్యూజియం లక్ష్యంగానే ఈ రాకెట్ దాడి జరిగినట్లుగా అధికారులు అనుమానిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఇదే జిల్లాలో మరొక రాకెట్ దాడి కూడా జరిగింది. ఆ దాడిలో ఎవరూ గాయపడలేదని, రెండు నిర్మాణాలు నాశనమయ్యాయని పోలీసులు చెప్పారు.

దాడులను నిరసిస్తూ మానవహారం

మణిపూర్‌లో దాడులకు వ్యతిరేకంగా శుక్రవారం ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాలో ప్రజలు మానవహారం ఏర్పాటు చేశారు. 'మాకు శాంతి కావాలి, మణిపూర్‌ను రక్షించండి' అని నినాదాలు చేశారు.

హౌరాలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నేతలు

న్యాయం చేయండి

ప్రజాసంఘాల ఆందోళన

కొల్‌కతా : ఆర్‌జి కర్ ఆసుపత్రిలో అత్యాచారం, హత్యకు గురైన ట్రైనీ డాక్టర్‌కు న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హౌరాలోని సిఎంఒహెచ్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఆర్‌జి కర్ ఆసుపత్రి ఘటనలో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హౌరాలోని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యాన నడుస్తున్న ఆసుపత్రిలో పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్య కార్మికురాలిపై అత్యాచారం

- గుర్తు తెలియని వ్యక్తులు వీడియో చిత్రీకరణతో వెలుగులోకి

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో పారిశుధ్య కార్మికురాలిపై అత్యాచారం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరంలోని అగర్ నక ప్రాంతంలో ఒక వ్యక్తి బలవంతంగా మద్యం తాగించి ఈ దారుణానికి పాల్పడ్డాడు. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ వీడియో వైరల్‌గా మారడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు లోకేశ్‌ను అరెస్టు చేశారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వీడియో తీసిన వ్యక్తుల కోసం గాలిస్తున్నట్లు కోత్వాలి ప్రాంత సిటీ ఎస్‌పి ప్రకాశ్ మిశ్రా తెలిపారు. ముగ్గురు నుంచి నలుగురు వ్యక్తులు ఈ ఘటనను వీడియో తీసి వైరల్ చేసినట్లు అనుమానిస్తున్నామన్నారు. వేర్వేరు ప్రాంతాలకు చెందిన వీరి కోసం గాలింపు నిర్వహిస్తున్నామని చెప్పారు.

సిగ్గుచేటు : సిపిఎం

15 ఏళ్లుగా బిజెపి పాలనలో వున్న మధ్యప్రదేశ్‌లో అత్యాచార సంస్కృతి విజృంభిస్తోందని సిపిఎం విమర్శించింది. ఒక మహిళపై రద్దీగా ఉన్న రహదారిపై అత్యాచారం జరుగుతున్నా అడ్డుకునే పరిస్థితే లేదని, బాధితురాలికి ఎవరూ సహాయం చేయలేదని పేర్కొంది. పైగా కొంతమంది వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని తెలిపింది. ఈ పరిణామాలు సిగ్గుచేటని సిపిఎం పేర్కొంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రి శివ్‌రాజ్ సింగ్ చౌహన్ మౌనంగా ఉండటాన్ని పిసిసి అధ్యక్షులు జితూ పత్వారి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే ఇలా జరగడం దారుణమని, మధ్యప్రదేశ్‌లో ఏ ఒక్కరూ సురక్షితంగా లేరని విమర్శించారు.

సందీప్ ఘోష్ నివాసాల్లో ఇడి దాడులు

- సన్నిహితుడి అరెస్టు

కొల్‌కతా : ఆర్‌జి కర్ ఆసుపత్రిలో ఆర్థిక అక్రమాలకు సంబంధించి, ఆ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ నివాసాల్లో శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు సోదాలు జరిపారు. సందీప్ ఘోష్ సన్నిహితుడు ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 6.15 గంటల నుంచి సిబిఐకి చెందిన వేర్వేరు బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. బెలియాఘాటాలోని ఘోష్ నివాసం, హౌరా, సుభాస్‌గ్రామ్‌లోని రెండు ప్రదేశాలలో దాడులు జరిపారు. ఈ సందర్భంగా సందీప్ ఘోష్ సన్నిహితుడు, నేషనల్ మెడికల్ కాలేజీలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రసూన్ ఛటోపాధ్యాయను ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ప్రసూన్ ఛటోపాధ్యాయ తనకు తానుగా సందీప్‌ఘోష్ పిఎగా ప్రచారం చేసుకుంటారు. సందీప్ ఘోష్‌కు శుక్రవారం సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై అక్రమాస్తులపై సిబిఐ విచారణకు కొల్‌కతా హైకోర్టు ఆదేశించడాన్ని వ్యతిరేకిస్తూ సందీప్ ఘోష్ దాఖలు చేసిన పిటీషన్‌ను స్వీకరించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.

ఆమె కలల్ని దారుణంగా చిదిమేశారు : కలకత్తా ట్రైనీ డాక్టర్ తల్లి ఆవేదన

ఆర్‌జి కర్ ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన ట్రైనీ డాక్టర్ తల్లి టీచర్స్ డే సందర్భంగా రాసిన లేఖ వైరల్ అయ్యింది. ఆమె తన కుమార్తె తరపున ఉపాధ్యాయులకు ఆ లేఖలో కృతజ్ఞతలు తెలిపారు. 'నా కుమార్తె డాక్టర్ కావాలనే కలను సాకారం చేసిన ఉపాధ్యాయులందరికీ నా కుమార్తె తరపున కృతజ్ఞతలు. తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులందరికీ నమస్కరిస్తున్నాను. ఆమె డాక్టర్ కావాలనేది తన చిన్నప్పటి కల. ఆ కల వెనుక చోదక శక్తి మీరే. నా కుమార్తె ఎప్పుడూ చెబుతుండేది. నాకు డబ్బు అవసరం లేదు. నా పేరు పక్కన చాలా డిగ్రీలు కావాలి అని. నేను వీలైనంత ఎక్కువమంది రోగులకు చికిత్స చేసి వారి జబ్బులను నయం చేయాలి అని. మీలాంటి మంచి టీచర్ల వల్లే ఆమె డాక్టర్ కాగలిగింది. తాను కన్న కలల్ని నెరవేర్చుకునే క్రమంలో ఉండగానే... ఆ కలలన్నిటినీ దారుణంగా చిదిమేశారు' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఆదాయానికి మించి ఆస్తులున్న కేసులో మద్రాసు హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : ఆదాయానికి మించి ఆస్తులున్న కేసులో తమిళనాడు రెవిన్యూ మంత్రి రామచంద్రన్, ఆర్థిక మంత్రి తంగమ్ తెనరసులను విడిచిపెట్టాలని ట్రయల్ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పక్కన పెడుతూ విచారణకై మద్రాసు హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై సుప్రీంకోర్టు శుక్రవారం తాత్కాలిక స్టే విధించింది. మంత్రులు చేసిన అప్పీల్‌పై తమిళనాడు ప్రభుత్వానికి ద్విసభ్య ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల తర్వాత తిరిగి విచారణ జరపాలని నిర్ణయించింది. సుమోటో క్రిమినల్ రివిజన్ కేసులో హైకోర్టు అనుసరించిన పద్ధతి సరిగా లేదని మంత్రుల తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి పేర్కొన్నారు. దాంతో సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఆదేశాలపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని తమిళనాడు ప్రభుత్వం యోచిస్తోందని తమిళనాడు అడ్వకేట్ జనరల్ పట్టాభి సుందర్‌రామన్ చెప్పారు. డివిఎసి కనుగొన్న నిర్ధారణల విషయంలో జోక్యం చేసుకునేలా కోర్టు ఆదేశాలు వున్నాయని పేర్కొన్నారు. ఆ ఇద్దరు మంత్రులపై వెంటనే అభియోగాలు నమోదు చేయాలని కోరుతూ ఆగస్టు 7న మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మద్రాసు హైకోర్టు సుమోటోగా స్వీకరించింది.

గండ్లు పూడ్చడమే ప్రస్తుత లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.3300 కోట్లు విడుదల చేసిందని వార్తలు వచ్చిన నేపథ్యంలో అటువంటి సమాచారం ఏదీ తమకు తెలియదని ఒక ప్రశ్నకు జవాబుగా ఆయన చెప్పారు. వరద నష్టాలపై తాము ఇంకా ప్రాథమిక నివేదికను సమర్పించలేదని తెలిపారు. శనివారం ఆ నివేదికను కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు. రాజధాని ప్రాంతంలో ఎలాంటి విపత్తు వచ్చినా ఎలాంటి నష్టం రాకుండా చూసుకునే బాధ్యత అందరిపైనా ఉందని, అందుకోసం ఒక మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసి అమలు చేస్తామని చెప్పారు. బుడమేరు పరిసర ప్రాంతాల్లో ఆక్రమణలు పెరిగాయన్నారు. తాను సందర్శించిన బుడమేరు వంతెన, మధురానగర్‌లో ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయో మొత్తం తొలగించమని స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. వరదల వల్ల రాష్ట్రంలో 28 మంది మృతి చెందినట్లు చెప్పారు.

బాధితులు నిలదొక్కుకునే అంశంపై ఆలోచిస్తున్నా: సిఎం

వరద బాధితులందరూ నిలదొక్కుకోవాలంటే ఏమి చేయాలి? వ్యాపారస్తులు మళ్ళీ నిలదొక్కుకోవాలంటే ఏమి చేయాలి? అనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సిఎం తెలిపారు. ఇందుకు బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.కొర్రీలు పెట్టకుండా అవసరమైతే ప్రభుత్వం నుంచి ఎటువంటి క్లియరెన్స్‌లు , సర్టిఫికెట్లు కావాలన్నా యుద్ధ ప్రాతిపదికన ఇస్తామన్నారు.

వినాయక చవితి

వినాయక చవితి వచ్చింది
మట్టి గణేశుని చేయండి
మంచి రంగులు పూయండి
పర్యావరణం కాపాడండి

మట్టి విగ్రహం పూజించండి
గణేశుడు మొక్కినట్లుగా
అమ్మ,నాన్నకు మొక్కండి
పెద్దలపట్ల భక్తి చూపండి

ఏనుగు ముఖము చిహ్నంగా
జంతువులను ప్రేమించండి
అన్న దానం చేయండి
నిరుపేదలకు పంచండి

రంగులు అమ్మే రహీం
డప్పులు కొట్టె దానయ్య
అందరు ఒకటని చాటండి
కలిసి మెలిసి జీవించండి

రంగుల వసంతమాడండి
ఆనందంలో తేలండి
అందరు జాగ్రత్తగుండండి
గణేశ్ మహరాజ్ కీ జై కొట్టండి

- ఆవుల చక్రపాణి యాదవ్,
99633 50973.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.



నేను గీసిన బొమ్మ

జి. వెంకట చంద్ర కిరణ్
6వ తరగతి,
రెయిన్‌బో స్కూల్,
నెల్లూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆపద వేళ అందిద్దాం, ఆసరా!

సుదర్శన్‌కి రాత్రంతా నిద్ర పట్టలేదు. వినాయక చవితికి ఒక్క రోజే ఉంది. నిర్వహణ బాధ్యత అంతా తన మీదే ఉంది. పండక్కి పది రోజుల ముందు నుండే చందాలు వసూలు చేసిన గజానన బృందం ఆ వీధిలో అందరికంటే పెద్ద గణపతిని తీసుకురావాలని సమాయత్తమవుతోంది. పండగ తొమ్మిది రోజులూ ఏయే కార్యక్రమాలు చేయాలి, ఏయే పిండి వంటలు చేయించాలి. అన్న సంతర్పణకి ఎంత ఖర్చు చేయాలి, లడ్డు వేలం పాట రోజు ఎవరెవరిని పిలవాలి? వీటి మీద కూడా సమావేశాలు జరిపి, నిర్ణయాలు చేశారు.

అయితే పండక్కి రెండు రోజుల ముందు పెద్ద గాలివాన. గాలివానకి చెట్లు విరిగిపడ్డాయి. కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. పట్టపగలే చిమ్మచీకట్లు ఆవరించాయి. ఏకధాటిగా ఒకటే వాన కురవడంతో పక్కనే పల్లంలో ఉన్న కాలనీల్లోకి పీకల్లోతు వర్షపునీరు చేరింది. పిల్లాపాపలతో వందల కుటుంబాలు రోడ్డు మీదకి వచ్చాయి. కట్టుబట్టలతో మిగిలామని బోరున విలపిస్తున్నారు కాలనీవాసులు. వాన వెలిసినా నీళ్లు పోలేదు. ఇంట్లో వస్తువులన్నీ బురదలో నానిపోయాయి. వేలాదిమంది జీవనాధారం కోల్పోయారు. సుదర్శన్ మదిలో ఇవన్నీ మెదిలాయి.

వాన వెలిసిన రోజు కాలనీవాసులకు సాయంగా కొంతమంది ఆహార ప్యాకెట్లు, పాలు, నీళ్ల సమకూర్చిపెట్టారు. అయితే అవి అందరికీ అందడం లేదు. పాల కోసం పిల్లలు ఏడుస్తున్నారు. నీళ్ల లేక పెద్దలు అగచాట్లు పడుతున్నారు. సకాలంలో భోజనం అందక పిల్లాపాపలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇవన్నీ సుదర్శన్ చూశాడు. ఈ విపత్కర పరిస్థితుల్లో కాలనీకి ఆనుకుని ఉన్న అపార్ట్‌మెంట్లలో అంగరంగ వైభవంగా చవితి ఉత్సవాలు చేయడమా? అని అతడి మనసు పరిపరి విధాలుగా ఆలోచిస్తోంది.

తెల్లవారే వినాయకుని బొమ్మని తీసుకురావాలి. అందరికంటే విభిన్నంగా, ఆకర్షణీయంగా, పెద్దగా ఉండాలని బృంద సభ్యులతో చర్చలు జరిపి, రేపు ఉదయం బొమ్మల తయారీదారుల దగ్గరకి వెళ్దామని చెప్పి ఇంటికి బయల్దేరాడు సుదర్శన్. అప్పటికే రాత్రి బాగా పొద్దుపోయింది. అపార్ట్‌మెంట్ వీధిలోకి నెమ్మదిగా నడుచుకుంటూ వెళుతున్న సుదర్శన్ ఒకచోట ఆగిపోయాడు. వీధికి ఓ మూల కాలనీవాసుల కోసం ప్రభుత్వం తాత్కాలిక పునరావాసం కల్పించింది. డేరాలు కట్టిన ఆ ప్రదేశంలో చలికి తట్టుకునే వీలులేక పిల్లలు, పెద్దలు మునగదీసుకుని పడుకున్నారు. ఇంకో నాలుగడుగులు వేసిన సుదర్శనానికి క్రీనీడలో చెరువులా మారిపోయిన కాలనీ కనిపించింది. ఆ నీళ్లల్లో కొట్టుకొచ్చిన చెత్త ఇళ్ల ముందుకు చేరింది. కాస్తంతా గాలి వేస్తే, ఆ దుర్గంధం కూడా నాసికపుటాలకి చేరుతోంది.

ఇదంతా చూసి, సుదర్శన్ ఆలోచనల్లో పడ్డాడు. 'ఈ బస్తీ వాసులంతా ఏ రోజుకారోజు పని చేసుకుని పొట్ట నింపుకునేవాళ్లే. ఈ వరదల వల్ల సర్వస్వం కోల్పోయారు. కొద్దో గొప్పో దాచుకున్న పప్పు, ఉప్పు, బియ్యం బురదలో కలిసిపోయాయి. పసి పిల్లలకు పాలు లేవు, నీళ్ల లేవు. చదువుకునే పిల్లల పుస్తకాలన్నీ నీళ్లల్లో నానిపోయాయి. ఒకపక్క వీరు ఇంత కష్టంలో ఉంటే సాటి మనుషులుగా మేము మాత్రం ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలా?' అనుకుంటూ ఇల్లు చేరాడు. ఆ రాత్రంతా అతనికి సరిగ్గా నిద్ర పట్టలేదు. బాగా ఆలోచించాడు.

'పండక్కి వసూలు చేసిన డబ్బు తన దగ్గరే ఉంది. దాంతో, పది రోజుల వరకు బస్తీ వాసులకు అన్నం పెట్టొచ్చు. విగ్రహానికని ఉంచిన డబ్బుతో కొన్ని కుటుంబాలకు నిత్యావసరాలు ఇవ్వొచ్చు. పిల్లలకు పుస్తకాలు కొనిపెట్టొచ్చు. తోపుడు బండ్లు, రిక్షా బండ్లు పాడైపోయిన వాళ్లకి మరమ్మతు ఖర్చులు ఇవ్వొచ్చు. వరద తర్వాత ప్రబలే వ్యాధుల నివారణకై పారిశుధ్య పనులు చేయించొచ్చు. మానవసేవే కదా మాధవసేవ' అనుకున్నాడు. ఎలాగైనా తమ బృంద సభ్యులని ఒప్పించి వసూలైన మొత్తాన్ని బస్తీ వాసులకు సహాయపడేలా ఉపయోగించాలి అనుకున్నాడు. ఆ తరువాతే అతడికి నిద్ర పట్టింది.

సరిగ్గా సుదర్శన్ లాగానే ఆలోచిస్తున్న వాళ్లు మనలో చాలామంది ఉన్నారు. ఇప్పుడు బెజవాడ వరద ముప్పుతో కకావికలమైపోయింది. బుడమేరు వంతెన నుంచి నున్న వరకు ప్రతి ఒక్కరూ తీరని వేదనలో ఉన్నారు. బురద మేటలో సర్వస్వం కోల్పోయారు. అన్నీ కోల్పోయి జీవచ్ఛవాల్లా ఎంతోమంది కాలం వెల్లదీయాలి. నీళ్ల పోయినా వాళ్ల కన్నీళ్ల మాత్రం ఇంకవు. వాళ్లకి తిండి, బట్ట, డబ్బు కంటే ముందు, మేమున్నామని ధైర్యమిచ్చే బలగం కావాలి. రూ.లక్షలు, రూ.కోట్లు విరాళాలు ఇస్తున్న చేతులకు తోడు, మన వంతుగా కాసింత సాయమైనా చేయాలి. పండగ ఖర్చులో కొంతైనా తగ్గించుకుని, ఆపదలో ఉన్న వాళ్లకి అండగా నిలబడాలి.

ఇప్పటికే చాలామంది సామాజిక మాధ్యమాల్లో ఈ విధంగా తమ అభిప్రాయాలను వెల్లడించి, కలిసి వచ్చేవారితో కలిసి కార్యాచరణ చేపడుతున్నారు. "ఆ ఏడాది మా అపార్టుమెంటులో చవితి ఉత్సవం ఒకరోజే సాధారణంగా జరుపుకొని, విరాళాలను వరద బాధితుల కోసం పంపిస్తున్నాం." అని కెఎస్ నారాయణ అనే రిటైర్డు టీచరు తన ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు పెట్టారు.

"ఈసారికి మన విరాళాలను వరద బాధితులను ఆదుకునే సంస్థలకు అందజేద్దాం. ఆ విధంగా పండగ పరమార్థాన్ని నెరవేర్చుదాం." అని వివిఎస్ అడ్డూరి పోస్టు పెట్టారు. దానికి అనుకూలంగా చాలామంది స్పందిస్తున్నారు.

కొత్త వంతెన సీతారామపురంలో ప్రతి ఏడాది ఘనంగా వినాయక ఉత్సవం చేసే ఓ మిత్రబృందం ఈ ఏడాది ఖర్చు తగ్గించుకుని, వరద బాధితులకు అన్నసంతర్పణ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సంగతి వాంబే కాలనీ నివాసితుడు ప్రసన్నకుమార్ చెప్పారు. 'మేమంతా వరదలో చిక్కుకుపోయాం. ఇంకా బయటికి రాలేదు. అందుకే మా స్నేహితులు ఈ నిర్ణయం తీసుకున్నారు' అన్నారు.

పండగంటే పదిమందీ సంతోషంగా ఉండడం. ఈ పండగ వేళ ఆ సంతోషం అందరికీ పంచుదాం. ప్రకృతి విపత్తులను మనం పూర్తిగా నివారించలేకపోవొచ్చు. కానీ, ఆ విపత్తు కారణంగా నష్టపోయిన కుటుంబాలను తిరిగి నిలబెట్టవొచ్చు. ఆర్థికంగా, హార్థికంగా సహాయపడ్డం ద్వారా తగిన బలాన్ని అందివ్వవొచ్చు.

బడి పిల్లలకు సాయంగా ...

మహానాడు, తాడేపల్లిలో ఓ ఇంటి ముందు స్కూలు పిల్లల పుస్తకాలు ఇలా ఆరబెట్టి ఉన్నాయి. బురద కొట్టుకుపోయిన పుస్తకాలను పాపం ఆ అమాయకపు పిల్లలు నీళ్లతో కడిగినట్లున్నారు. అక్కడక్కడా కాగితాలు చిరిగిపోయి ఉన్నాయి. పిల్లలకు ఎంత కష్టం వచ్చింది. రెండురోజుల్లో స్కూళ్లు తెరుస్తారు. పుస్తకాలేమో పనికిరాకుండా పోయాయి. ఇప్పుడెలా? అన్న బాధ వాళ్లని మానసికంగా ఎంత కుంగదీస్తుంది. ఈ పిల్లలకు సాయంగా మనమేమీ లక్షల రూపాయలు ఖర్చు పెట్టక్కర్లేదు. వందలు, వేల రూపాయల్లోనే ఆ పిల్లలకు సాయం చేయొచ్చు. వాళ్ల ముఖాల్లో సంతోషం నింపొచ్చు.



నందమూరి మోక్షజ్ఞ తెరంగ్రేటం

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం ఖరారైంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. శుక్రవారం మోక్షజ్ఞ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి భారీ స్థాయిలో నిర్మించనున్నారు. బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని నందమూరి ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించనున్నారు. రెండు రోజుల క్రితం ఓ సింహం తన పిల్లను ఎత్తుకొని చూపుతోన్న ఫొటోను ప్రశాంత్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'సింబా ఈజ్ కమింగ్' అనే హ్యాష్‌ట్యాగ్ పెట్టి 'నా యూనివర్స్ నుంచి త్వరలోనే ఓ కొత్త తేజస్సు రానుంది' అని కూడా రాశారు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో, వినోదాత్మక కథనంతో పురాణాల ఆధారంగా ఈ చిత్రం రూపొందించబడుతోంది. ఇప్పటికే మోక్షజ్ఞ తన అరంగేట్రం కోసం శిక్షణ పొందాడు.

నేనూ బాధితనే : సిమ్రాన్

'ఇప్పుడు నటీ నటుల వ్యవహారం పెద్ద చర్చకే దారితీస్తోంది. నేనూ అలాంటి బాధితురాలినే. ఒక యువతిపై లైంగిక వేధింపులు జరిగినప్పుడే ఎందుకు చెప్పలేదని ప్రశ్నించడం దారుణం. ఆ సంఘటన గురించి వెంటనే ఎలా చెప్పగలరు? మన చుట్టూ ఏమి జరుగుతుందో తెలుసుకోవటానికి చాలా సమయం పడుతుంది. సహనం పాటించి ఆలోచించి ఆ తర్వాతే రియాక్ట్ అవ్వగలం. అందుకు చాలా సమయం పడుతుంది. చిన్నతనంలో నేను ఇలాంటి సమస్యలను చాలా ఎదుర్కొన్నా. అయితే వాటి గురించి ఇప్పుడు చెప్పలేను' అంటూ హీరోయిన్ సిమ్రాన్ వెల్లడించారు. జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ నేపథ్యంలో పలువురు నటీమణులు స్పందిస్తున్నారు. అదే తరహా కమిటీని తమ పరిశ్రమలో ఏర్పాటు చేయాలని ఇప్పటికే తమిళ, కన్నడ, తెలుగు సినీ నటీనటులు కోరుతున్నారు.

సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ మృతి



టాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీ గేయరచయిత వడ్డేపల్లి కృష్ణ హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సి.నారాయణరెడ్డి మెచ్చిన రచయితల్లో ఆయన ఒకరు. 10 వేల లలిత గీతాలను పరిశీలించి పీహెచ్‌డీ పూర్తి చేశారు. పిల్ల జమీందార్, పెద్దరికం, భైరవద్వీపం, సోగ్గాడే చిన్ని నాయనా లాంటి హిట్ సినిమాలకు గీత రచయితగా పనిచేశారు. 'లావణ్య విత్ లవ్ బాయ్స్', 'ఎక్కడికి వెళ్తుందో మనసు' చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. గతేడాది సూపర్ హిట్‌గా నిలిచిన 'బలగం' సినిమాలో నటించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత 'జయ జయహే తెలంగాణ' పాటతో ఆయనపేరు మార్మోగిపోయింది. సి.నారాయణరెడ్డి రచనలు ఆయనకు ఎంతో ఇష్టం. ఆయన స్ఫూర్తితోనే సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టానని వడ్డేపల్లి కృష్ణ గతంలో వెల్లడించారు. భానుమతి దర్శకత్వం వహించిన 'రచయిత్రి' సినిమా కోసం ఆయన మొదటి పాట రాశారు. కానీ ఆ సినిమా ఆలస్యంగా విడుదల కావటంతో 'పిల్ల జమీందార్' విడుదలైంది. దాదాపు ఇప్పటివరకు మొత్తం 200కుపైగా పాటలు రాశారు. 1992లో బాలలపై రాసిన 'చిరుగజ్జెలు' పుస్తకానికి గాను బాలసాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ గేయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం పూణేలోని బాలభారతి స్కూల్లో నాలుగో తరగతిలో ఓ పాఠ్యాంగంగా చేర్చారు. వివేకానంద విజయం, విశ్వ కళ్యాణం నృత్య రూపకాలు కూడా మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆయన రచించిన 'విశ్వకళ్యాణం' బెంగాళీ భాషలోకి కూడా అనువాదమైంది. ఆటా, తానా సభలకు స్వాగత సంగీత నృత్యరూపకాలను ఆయన అందించారు.

'మైత్రీ మూవీ మేకర్స్' విరాళం

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు నష్టపోయిన బాధితుల కోసం మైత్రీ మూవీస్ మేకర్స్ అధినేతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ రూ.25 లక్షలు చొప్పున రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ విషయాన్ని తమ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సహాయ నిధికి ఈ మొత్తాన్ని పంపుతామని పేర్కొన్నారు.

'మంగంపేట' ఫస్ట్‌లుక్, గ్లింప్స్ విడుదల

చంద్రహాస్ కె, అంకిత సాహా జంటగా భాస్కర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై గుంటక శ్రీనివాసరెడ్డి నిర్మించిన చిత్రం 'మంగంపేట'. గౌతంరెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి శ్రీహరి చెన్నం, రాజేంద్ర పోరంకి సహ నిర్మాతలుగా మానస్ చెరుకూరి, ప్రముఖ్ కొలుపోటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. తాజాగాఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ని విజువల్ ట్రీట్ గ్లింప్స్‌తో వదిలారు.

'ఈశ్వర్... 20 ఏళ్లు అయిందిరా.. ఊరిని చూడాలనిపిస్తుందరి. చూపిస్తావా?', 'కొన్ని రోజులు ఆగమ్మా... ఊరినిండా రాక్షసులే ఉన్నారు. వాళ్లను చంపి.. ఊరిని చూపిస్తాననమ్మా...', 'చంపాల్సింది రాక్షసుల్ని కాదు.. రావణుడ్ని...' ఇలాంటి సంభాషణలతో చూపించిన విజువల్స్, చంద్రహాస్ యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకున్నాయి.

హైజంప్‌లో ప్రవీణ్‌కు పసిడి

- భారత్ ఖాతాలో 26వ పతకం
- ముగింపు వేడుకల ఫ్లాగ్ బేరర్లుగా హర్వీందర్, ప్రీతి పాల్

పారిస్: పారాఒలింపిక్స్ భారత్‌కు మరో స్వర్ణ పతకం లభించింది. హైజంప్ విభాగంలో ప్రవీణ్ కుమార్ పసిడి పండించాడు. దీంతో 2024 పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 26కు పెరిగింది. ఇక ముగింపు వేడుకల్లో భారత పతకధారులుగా హర్వీందర్ సింగ్(ఆర్చరీ), ప్రీతి పాల్(రన్నింగ్) ఎంపికయ్యారు. ఈ విషయాన్ని 'చెఫ్ ది మిషన్' అధ్యక్షులు సత్య ప్రకాశ్ సాంగ్వాన్ శుక్రవారం వెల్లడించాడు. పారా ఒలింపిక్స్ హర్వీందర్ ఆర్చరీలో స్వర్ణంతో చరిత్ర సృష్టించగా.. అథ్లెటిక్స్‌లో ప్రీతి రెండు కాంస్యాలతో మెరిసింది. పారా ఒలింపిక్స్‌లో ప్రీతి పాల్ అథ్లెటిక్స్‌లో దేశానికి తొలి పతకం అందించింది. తొలుత 100మీ. పరుగులో తొలి కాంస్య పతకం సాధించగా.. ఆ తర్వాత 200మీ, పరుగులోనూ మరో కాంస్యం కొల్లగొట్టింది. దీంతో, ఒకే పారా ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా ప్రీతి చరిత్ర సృష్టించింది. ఇక హర్వీందర్... ఆర్చరీలో భారత్‌కు తొలి బంగారు పతకాన్ని అందించాడు. టోక్యోలో కాంస్యంతో సరిపెట్టుకున్న హర్వీందర్ చెక్కు చెదరని గురితో పసిడి వెలుగులు విరజిమ్మాడు.

హైజంప్‌లో ప్రవీణ్‌కు పసిడి..

పురుషుల హైజంప్‌లో ప్రవీణ్ కుమార్ స్వర్ణంతో మెరిశాడు. శుక్రవారం జరిగిన టి64 హైజంప్ ఫైనల్లో ప్రవీణ్ కుమార్ 2.08మీటర్ల ఎత్తు జంప్ చేసి పసిడి పతకం నెగ్గాడు. ఈ సీజన్‌లో ఇదే అత్యుత్తమ హైజంప్ రికార్డు కావడం విశేషం. ఇక పారా ఒలింపిక్స్‌లో ప్రవీణ్‌కు ఇది వరుసగా రెండో పతకం. 2021 టోక్యో పారా ఒలింపిక్స్‌లో ప్రవీణ్ రజతంతో మెరిసాడు. పారా ఒలింపిక్స్ చరిత్రలో హైజంప్ విభాగంలో భారత్‌కు స్వర్ణం అందించిన రెండో అథ్లెట్ ప్రవీణ్ మాత్రమే. అంతకుముందు మరియప్పన్ తంగవేలు పసిడి నెగ్గాడు. ఈ పారా ఒలింపిక్స్ హైజంప్ టి-63 విభాగంలో శరద్ కుమార్ రజతం (1.88 మీటర్లు), తంగవేలు మరియప్పన్ కాంస్యం (1.85 మీటర్లు) సాధించారు. దీంతో భారత పతకాల సంఖ్య 26కు చేరింది. ఇందులో 6 స్వర్ణాలు, 9 రజతాలు, 11 కాంస్య పతకాలున్నాయి.

పతకాల పట్టిక

దేశం	స్వ	ర	కా	మొ
1. చైనా	80	63	41	184
2. బ్రిటన్	42	32	24	98
3. అమెరికా	31	35	18	84
4. నెదర్లాండ్స్	24	14	10	48
5. ఇటలీ	20	13	29	62
6. ఫ్రాన్స్	17	24	24	65
7. బ్రెజిల్	17	20	31	68
7. ఉక్రెయిన్	16	23	28	67
9. ఆస్ట్రేలియా	15	13	23	51
10. జపాన్	12	10	15	37
15. ఇండియా	6	9	11	26

నోట్: స్వ:స్వర్ణం, ర:రజతం; కా:కాంస్యం; మొ:మొత్తం

ఫైనల్‌కు జెస్సికా, సబలెంక

యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్
ఇటలీ జంటకు మిక్స్‌డ్ టైటిల్

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి అమెరికా టెన్నిస్ స్టార్ జెస్సికా పెగులా, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంక ప్రవేశించారు. శుక్రవారం జరిగిన తొలి సెమీస్‌లో జెస్సికా.. 1-6 6-4 6-2 తేడాతో కరోలినా ముచోవ్‌పై విజయం సాధించింది. ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్లోకి జెస్సికా చేరడం ఇదే తొలిసారి. ఫెవరేట్‌గా బరిలోకి దిగిన జెస్సికా.. సెమీస్‌లో తీవ్రంగా పోరాడాల్సి వచ్చింది. తొలి సెట్‌ను కోల్పోయిన జెస్సికా.. ఆ తర్వాత తన పవర్ గేమ్‌తో ఆకట్టుకుంది. ఫైనల్లో రెండో సీడ్ ప్లేయర్ సబలెంకాతో జెస్సికా తలపడనున్నది. మరో వైపు సబలెంకాకు మాత్రం యూఎస్ ఓపెన్ ఫైనల్లోకి వరుసగా రెండోసారి ప్రవేశించింది. సెమీస్‌లో అమెరికా ప్లేయర్ ఎమ్మా నవరోపై 6-3, 7-6 తేడాతో 2వ సీడ్ సబలెంకా విజయం నమోదు చేసింది. సెరీనా విలియమ్స్ తర్వాత వరుసగా రెండుసారి యుఎస్ ఓపెన్ ఫైనల్లోకి ప్రవేశించిన మరో క్రీడాకారిణి సబలెంక మాత్రమే. ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్ టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్-డ్రాపర్(బ్రిటన్) 12వ సీడ్, ఫ్రిట్జ్, 20వ సీడ్ టఫీల మధ్య జరగనుంది.

ఇటలీ జంటకు మిక్స్‌డ్ టైటిల్..



ఇటలీకి చెందిన సారా ఎర్రాని-ఆంద్రేవా వవ్వాస్సోరి జంటకు యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మిక్స్‌డ్ టైటిల్ సాధించారు. శుక్రవారం జరిగిన ఫైనల్లో వీరు 7-6(7-0), 7-5తో అమెరికాకు చెందిన టేలర్-డొనాల్డ్ జంటను చిత్తుచేశారు. ఇటలీ జంటకు ఇది 5వ డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్. పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆడిన ప్రతి టోర్నమెంట్‌లోనూ ఈ జంట విజేతగా నిలిచింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68